




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 21 శుక్రవారం | మార్చి2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 185
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## సంతోషం సగం బలం

- ప్రపంచంలోనే సంతోషకరమైన దేశాలపై ఆక్స్‌ఫర్డ్ వర్శిటీ సర్వే
- మరోసారి ఫిన్లాండ్ అత్యంత సంతోషకరమైన దేశంగా టాప్
- తర్వాతి స్థానాల్లో డెన్మార్క్, ఐస్‌లాండ్, స్వీడన్ దేశాలు
- ఈ జాబితాలో 118 వ స్థానంలో భారత్

2

న్యూయార్క్-నవభూమిబ్యూరో

ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ఉరుకులు పరుగుల జీవితం, మారుతున్న జీవనశైలి కారణంగా ఆందోళన, ఒత్తిడి, అసంతృప్తి నేటి సమాజాన్ని పట్టి పీడుతున్నాయి. కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ తో కలిసి హాయిగా నవ్వుకునే రోజులు అంతరించిపోయాయి. ఈ క్రమంలో ఓ దేశం మాత్రం వరుసగా ఎనిమిదోసారి ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా టాప్ ప్లేస్ లో కొనసాగుతోంది. ఆ దేశమే ఫిన్లాండ్. మరి.. భారత్ ఎన్నో స్థానంలో ఉందో తెలుసా.. ? ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాల జాబితా తాజాగా విడుదలైంది. ఈ రిపోర్టును ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని వెల్‌బీయింగ్ రీసెర్చ్ సెంటర్ రిలీజ్ చేసింది. ఈ లిస్టులో మరోసారి ఫిన్లాండ్ అత్యంత సంతోషకరమైన దేశంగా టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఇలా ఫిన్లాండ్

## ఊబకాయాన్ని తగ్గించే మెడిసిన్ వచ్చేసింది

- అధిక బరువును తగ్గించే మెడిసిన్ 'మౌంజారో' మార్కెట్లోకి
- ప్రముఖ ఫార్మా కంపెనీ ఎలీ లిల్లీ ఈ మెడిసిన్ తయారు
- అమెరికాకు చెందిన యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్
- అడ్మినిస్ట్రేషన్ ఈ డ్రగ్‌కు ఆమోదముద్ర

2




న్యూయార్క్-నవభూమిబ్యూరో

ప్రస్తుతం మారుతున్న జీవన శైలి కారణంగా ఊబకాయం సమస్య ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతోంది. గతంలో 40, 50 ఏళ్ల వయసు వారికి ఊబకాయం వచ్చేది. కానీ ఇప్పుడు పదేళ్లలోపు పిల్లల్లోనూ ఈ సమస్య తీవ్ర తరమైంది. దీనికి కారణం ఆహార నియంత్రణ లేకపోవడమేనని నిపుణులు అంటున్నారు. అయితే తాజాగా అధిక బరువును తగ్గించే మెడిసిన్ 'మౌంజారో' భారత్ మార్కెట్లోకి ప్రవేశించింది. ప్రముఖ ఫార్మా కంపెనీ ఎలీ లిల్లీ ఈ మెడిసిన్ ను తయారు చేసింది. ఇటీవల అమెరికాకు చెందిన యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఈ డ్రగ్ కు ఆమోదముద్ర వేసింది. బ్రాండ్ పేరుతో అమెరికాలో ఈ మెడిసిన్ ను విక్రయిస్తున్నారు. ఊబకాయం, టైప్-2 డయాబెటిస్ తో బాధపడుతున్న

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఆపరేషన్



### 22 మంది మావోయిస్టులు హతం

- బీజాపూర్-దంతెవాడ సరిహద్దుల్లో
- మావో శిబిరంపై భద్రతా బలగాలు దాడి
- భారీ ఆపరేషన్‌లో ఒక సైనికుడు మృతి
- భారీ ఎత్తున ఆయుధాలు,మందుసామాగ్రి స్వాధీనం
- ఈ ఎన్ కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ నష్టం

2

బీజాపూర్-నవభూమిబ్యూరో

ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మరోసారి కాల్పుల మోత మోగింది. బీజాపూర్-దంతెవాడ సరిహద్దుల్లో భద్రతా బలగాలు జరిపిన ఎన్ కౌంటర్ లో చాలా మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్-దంతెవాడు భద్రతా దళాలు మావోయిస్టులపై దాడి చేసి రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మందిని హతమార్చాయి. ఈ భారీ ఆపరేషన్ సమయంలో ఒక సైనికుడు కూడా వీరమరణం పొందాడు. ఎన్ కౌంటర్ స్థలం నుంచి భద్రతా దళాలు భారీ మొత్తంలో ఆయుధాలు, మందు గుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దులోని దట్టమైన అడవుల్లో నక్సల్స్ ఉన్నట్లు సమాచారం మేరకు జిల్లాల నుంచి సంయుక్త బలగాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. గురువారం ఉదయం బీజాపూర్, దంతెవాడ సరిహద్దులోని గంగలూరు పోలీస్ స్టేషన్ అటవీ ప్రాంతంలో భద్రతా దళాల బృందం నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్‌కు బయలుదేరిందని అధికారులు తెలిపారు. ఇరువర్గాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్ కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

## కేంద్రాన్ని కోర్టుకీడ్చిన ఎలాన్ మస్క్

- ఎక్స్‌కు అడ్డంకులు సృష్టిస్తున్న కేంద్రంపై
- కర్నాటక హైకోర్టులో పిటిషన్
- కేంద్రం మాత్రం ఎక్స్‌లో వివాదాస్పద ట్వీట్లను బ్లాక్
- ఆన్‌లైన్‌లో కంటెంట్‌ను బ్లాక్ చేయడానికి చట్ట విరుద్ధమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారన్న ఎక్స్

3




న్యూయార్క్-నవభూమిబ్యూరో

భారత్ లో ఓవైపు తన ఉత్పత్తుల్ని ఏదో విధంగా చొప్పించేందుకు ప్రయత్నిస్తున్న బిలియనీర్ ఎలాన్ మస్క్.. మరోవైపు కేంద్రానికి భారీ షాకిచ్చాడు. ఏకంగా కేంద్రాన్ని కోర్టు కీడ్చాడు.

## ఏపీలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ

- కమిషన్ రిపోర్ట్‌కు అసెంబ్లీ ఆమోదం..!
- ఎస్సీ వర్గీకరణ సమస్య ఎప్పటి నుంచో ఉందన్న సీఎం
- టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడే కేంద్రానికి ప్రతిపాదించాం
- గతంలో మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి దీనికి అనుకూలంగా నిర్ణయం: సీఎం చంద్రబాబు

2



అమరావతి-నవభూమిబ్యూరో

సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు తర్వాత ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. దీనిపై ఏపీ అసెంబ్లీలో ప్రభుత్వం చర్చించింది. ఇందులో దళిత వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణకు తమ మద్దతు ప్రకటించారు. అనంతరం సీఎం చంద్రబాబు ఈ చర్చకు సమాధానం ఇచ్చారు. ఇందులో ఆయన

## కార్యకర్తలే కీలకం!

- ఏపీలో అధికార కూటమిని నడుపుతున్న టీడీపీలో ఎమ్మెల్యేలకు
- ప్రజలు, కార్యకర్తలతో సంబంధాలు తెగిపోకుండా కీలక నిర్ణయం
- ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించేందుకు వీలుగా సమావేశాలు
- ప్రతీ కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలని పార్టీ నిర్ణయం

2




అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీలో అధికార కూటమిని నడుపుతున్న టీడీపీలో ఎమ్మెల్యేలకు ప్రజలు, కార్యకర్తలతో సంబంధాలు తెగిపోకుండా ఉండేందుకు అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెడుతూ.. ఇకపై వారితో సత్సంబంధాలు కొనసాగించేలా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించేందుకు

## నెలరోజుల్లో గ్రూప్ అభ్యర్థుల నియామకాలు

- పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం
- 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు
- ప్రజాపాలనలో కొలువుల పండగ కార్యక్రమంలో
- సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభం
- ఉద్యోగాలు ఇవ్వకపోవడం వల్లే బీఆర్‌ఎస్ ఓటమి

2



హైదరాబాద్- నవభూమిబ్యూరో

సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.
"కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం.
నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను

## ఏపీ ప్రభుత్వ సలహాదారులు వీళ్లే!

**ఊహకు అందని లిస్ట్- కేబినెట్ ర్యాంక్ హెూదా**

ఇస్రో మాజీ ఛైర్మన్, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ ప్రొఫెసర్ శ్రీధర ఫణిక్కర్ సోమ్‌నాథ్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్ర ఎల్లా, డీఆర్‌డీఓ మాజీ ఛీఫ్, రక్షణ మంత్రిత్వ శాఖ సలహాదారు జీ సతీష్ రెడ్డి, ఏపీ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ మాజీ డైరెక్టర్ కేపీసీ గాంధీ..

2





అమరావతి-నవభూమిబ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. సరికొత్త నిర్ణయాలను తీసుకుంటోంది. అటు సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఇటు అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. %ాణ% తన ఢిల్లీ పర్యటన సందర్భంగా చంద్రబాబు బిల్‌గేట్స్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. సుమారు 40 నిమిషాల పాటు ఈ భేటీ కొనసాగింది. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలను వివరించారు. అభివృద్ధి, సంక్షేమం కోసం గేట్స్ ఫౌండేషన్ సేవలను ఎలా వినియోగించుకోవాలనే విషయంపై మాట్లాడారు.ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాలలో ఈ ఫౌండేషన్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞాన సహకారంతో ఆయా రంగాల్లో పురోగమించడంపై బిల్ గేట్స్‌తో సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో- ఆయా రంగాలకు సంబంధించి ప్రభుత్వంలో నలుగురు సలహాదారులు



## వచ్చే ఏడాది పాదయాత్ర

**భారాసా కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**



హైదరాబాద్- నవభూమిబ్యూరో

వచ్చే ఏడాది తాను పాదయాత్ర చేయనున్నట్లు భారస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. భారాసను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాల పర్యటనలు ప్రారంభించానని, డిసెంబర్ వరకు పార్టీ బలోపేత కార్యక్రమాల్లో ఉంటానని చెప్పారు. భారాస కార్యక్రమాలకు అద్భుత స్పందన వస్తోందని, వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

**ఫ్రెండ్‌ను ఇంటికి పిలిచి.. లవర్‌తో అత్యాచారం చేయించి వీడియో తీసిన యువతి!** 2

## టీడీపీలో చేరుతున్నా..

- జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా
- పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి
- మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ
- జగన్ మాట విని పార్టీ విజయం పనిచేశాం
- జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు
- ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన మర్రి రాజశేఖర్

2




గుంటూరు-నవభూమిబ్యూరో

ఎలాంటి షరతులు లేకుండానే తెలుగుదేశం పార్టీలో చేరతానని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన మర్రి రాజశేఖర్ తెలిపారు. గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "వైకాపా అధినేత జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను.. 2011లో వైకాపాలో చేరా. దాదాపు 14 ఏళ్ళు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేశా. 2019 ఎన్నికల్లో విజయం ఖాయం అనుకుంటున్న వేళ మరో వ్యక్తిని తీసుకొచ్చి నిలబెట్టారు. పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారు. జగన్ మాట విని కార్యకర్తలు,

## అప్రూవర్‌గా మారిపోతా..

- వివేకా కేసులో ఏ2 సునీల్ యాదవ్ మరో సంచలనం!
- మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం
- హత్య ఎందుకు జరిగింది? ఈ హత్యకు కుట్ర పన్నింది ఎవరు?
- అన్ని విషయాలు తెలుసు..అవన్నీ కోర్టులో చెబుతానన్న సునీల్



కడప-నవభూమిబ్యూరో


మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ2గా ఉన్న సునీల్ యాదవ్ కూడా అప్రూవర్ గా మారిపోతాననే సంకేతాలిస్తున్నాడు. వివేకానందరెడ్డి హత్య ఎందుకు జరిగింది? ఈ హత్యకు కుట్ర పన్నింది ఎవరు? అన్న విషయాలు తనకు పూర్తిగా తెలుసునని, అవన్నీ కోర్టులో చెప్పేస్తానని గురువారం మీడియాకు వెల్లడించాడు సునీల్ యాదవ్. తనకు ప్రాణ హాని ఉందని చెబుతున్న సునీల్ యాదవ్ ఈ రోజు కడప ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. %ూశ్రీంశీ =ఝు% - రోజూ రూ.5,000 ఇస్తేనే కాపురం... స్టేషన్ కి చేరిన టెకీ ఫ్యామిలీ వ్యవహారం! మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిన్నాన్న, మాజీ మంత్రి వివేకానందరెడ్డి ఆరేళ్ల క్రితం హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటివరకు సీఐడీ చార్జిషీటు వేయకపోవగా, ఈ ఆరేళ్ల కాలంలో ఆరుగురు కీలక సాక్ష్యులు మరణించారు. ఇదే సమయంలో తనకు ప్రాణహాని ఉందంటూ నిందితులు, అప్రూవర్ గా మారిన సాక్షి దస్తగిరి చెబుతున్నాడు.ఇక ఏ2 సునీల్ యాదవ్ ను కూడా పులివెందులకు చెందిన కొందరు వైసీపీ నేతలు బెదిరిస్తున్నట్లు ఆరోపిస్తున్నాడు. చంచల్ గూడ జైలులో కూడా తనను హతమార్చేందుకు ప్లాన్ చేశారని, తనకు ప్రాణభయం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. తనకు రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకుంటున్నాడు. %ూశ్రీంశీ =ఝు% - నీటి గ్లాసులో చెయ్యి.. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి మేనల్లుడి హత్య వివేకా హత్య వెనుక చాలా కుట్ర ఉందని, దీనిపై తాను ఇన్నాళ్లు మౌనంగా ఉన్నానని, అనేక బాధలు పడ్డానని సునీల్ యాదవ్ చెబుతున్నాడు. అయితే ఇప్పుడు తననే బెదిరిస్తున్న పరిస్థితి ఎదురవుతోందని అన్నాడు. వివేకా దారుణ హత్య వెనుక కుట్ర చేసింది ఎవర్నది త్వరలోనే చెబుతానని సునీల్ యాదవ్ ప్రకటించాడు. దీంతో వైసీపీ శ్రేణులు ఉలిక్కిపడుతున్నాయి. కాగా, వివేకా హత్య కేసు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ కు స్వయంగా చిన్నాన్న అయినప్పటికీ గత ఐదేళ్లలో నిందితుల అరెస్టు, కేసు విచారణకు అనేక సమస్యలు ఎదురయ్యాయని విమర్శలు ఉన్నాయి. దీంతో అప్రూవర్‌గా మారిపోతా..
కూటమి ప్రభుత్వమైన తమకు న్యాయం చేయాలని వివేకా కుమార్తె సునీత కోరుతున్నారు. ఇక ఇదే కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి కూడా ప్రాణహాని అంటూ భయపడుతున్నాడు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్ | శుక్రవారం | 21 । మార్చి । 2025

# ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. కన్యాకుమారికి 26 స్పెషల్ రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే..!



ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సందర్భంగా 26 స్పెషల్ వీక్లీ ట్రైన్స్‌ను నడిపించనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని చర్లపల్లి–కన్యాకుమారి–చర్లపల్లి మధ్య వీక్లీ రైళ్లను నడిపించనున్నట్లు పేర్కొంది. చర్లపల్లి నుంచి కన్యాకుమారి (07230) రైలు ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం అందుబాటులో ఉంటుందని చెప్పింది. అదే రోజు రాత్రి 9.50 గంటలకు రైలు బయలుదేరి.. రెండోరోజు ఉదయం 2.30 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని.. కన్యాకుమారి–చర్లపల్లి (07229) రైలు ఏప్రిల్ 4 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం రాకపోకలు సాగిస్తుందని తెలిపింది.ఆయా రోజుల్లో రైలు ఉదయం 5.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 11.40గంటలకు గమ్యస్థానం చేరుతుందని చెప్పుకొచ్చింది. రైలు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చర్లపల్లి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, కాట్పాడి, తిరువన్నామలై, విల్లుపురం, తిరుప్పాడిరిపులియూర్, చిదంబరం, మైలాదుత్తురై, కుంభకోణం, తంజావూరు, తిరుచిరాపల్లి, దిండిగుల్, కొడైకెనాల్ రోడ్, మధురై, విరుదునగర్, సాతూర్, కోవిల్‌పట్టి, తిరునల్వేలి, వల్లియూర్, నాగర్‌కోయిల్ స్టేషన్లలో ఆగుతుందని వివరించింది. రైలులో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉన్నాయని వివరించింది.



## బీసీఏ పరీక్షా తేదీల ఖరారు.. ఎం ఫార్మసీ ఫలితాలు విడుదల

**హైదరాబాద్–నవభూమి:** : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల మూడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

**వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రీవాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఎం ఫార్మసీ (పీసీఐ) మొదటి, రెండు, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ %ఒఒఒ.శీంఏఱఅఱ.ఏఎ.ఱఅ% లో చూసుకోవాలని సూచించారు.పీజీ డిప్లొమా ఇన్ ఎర్లీ ఇంటర్వెన్షన్ ఫలితాల

**రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ డిప్లొమా ఇన్ ఎర్లీ ఇంటర్వెన్షన్ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 25వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.

## మీరు కొనే మటన్.. హొటళ్లలో తినే బిర్యానీ సేఫేనా..? జాగ్రత్తగా ఉండండి

**హైదరాబాద్–నవభూమి:**చాలా మందికి నాన్‌వెజ్ తినటమంటే ఇష్టం. కొందరికి ముక్కలేనిదే ముద్ద దిగదు. సండే వచ్చిందంటే చాలు మటన్, చికెన్, ఫిష్ మార్కెట్లకు వెళ్లి నాన్‌వెజ్ కొని తెచ్చుకుంటారు. ఇష్టంగా వండించుకొని కడుపునిండా ఆరగిస్తారు. ఇంకొందరు నచ్చిన రెస్టారెంట్‌కు వెళ్లి నాన్‌వెజ్ వంటకాలను ఆర్డర్ చేసుకొని లాగించేస్తుంటారు. అయితే మనం కొనే మటన్.. హొటళ్లలో తినే బిర్యానీలు ఎంత వరకు సేఫ్..? ఈ విషయం గురించి ఆలోచించాల్సిందే. ఎందుకంటే.. ఇటీవల వెలుగుచూసిన ఘటనలు నాన్‌వెజ్ తినాలంటేనే వణుకు పుట్టించే విధంగా ఉన్నాయి.వారాల కొద్దీ నిల్వ చేసిన మేకలు, గొర్రెల మాంసం, వాటి విడి భాగాలను బుధవారం (మార్చి 19) హైదరాబాద్ మంగళ్‌హాట్ పోలీసులు పట్టుకున్నారు. వాటిని శుభకార్యాలకు, హొటళ్లకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రూ.8 లక్షల విలువ చేసే 12 టన్నుల మాంసాన్ని, వాటి విడి భాగాలను స్వాధీనం చేసుకొని వ్యాపారిని సీజ్ చేశారు. కాశ్మీర్, చంగిచర్ల, జియాగూడ నుంచి మాంసం, వాటి విడి భాగాలను తక్కువ ధరకు తెప్పించి.. సదరు వ్యాపారి వాటిని నిల్వ ఉంచుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. మేకలు, గొర్రెలకు చెందిన కాళ్లు, తలకాయ, మెదడు, కిడ్నీ, లివర్, మాంసాన్ని రెండు వారాల వరకు నిల్వ చేసి శుభకార్యాలకు, హొటళ్ల సరఫరా చేస్తున్నట్లు తేలింది.గతేడాది చివర్లో బేగంపేట ప్రకాశ్ నగర్‌లోనూ భారీగా చికెన్ వ్యర్థాలు బయటపడ్డాయి. దాదాపు 7 క్వింటాళ్ల కుళ్లిపోయిన చికెన్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఆ చికెన్‌ను నగరంలో కల్లు దుకాణాలు, బార్ షాపులు, వైన్స్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చిన్న చిన్న హొటళ్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో బయట నాన్‌వెజ్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలని అధికారులు ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఉన్న ఫుడ్‌నే తీసుకోవాలని చెబుతున్నారు. ఎక్కడ పడితే ఒక్కడ మటన్ కొనుగోలు చేయవద్దని సూచిస్తున్నారు. బాగా తెలిసిన వారు, నమ్మకస్తులైన మటన్ వ్యాపారస్తుల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలంటున్నారు.మటన్ విక్రయించే వ్యాపారులు ఆరోగ్యకరంగా ఉన్న మేకలు, గొర్రెలను వధించాలని అందుకు అధికారుల నుంచి సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు. అటువంటి దుకాణాల్లో మాత్రమే మటన్ కొనుగోలు చేయాలని అంటున్నారు. హొటళ్లలో బిర్యానీలు తినే విషయంలోనూ జాగ్రత్త అవసరమని చెబుతున్నారు. కొన్ని హొటళ్లలో చాలా కాలం పాటు చికెన్, మటన్ నిల్వ ఉంచి ఆ తర్వాత వాటితోనే వంటకాలు చేస్తున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో బయట ఫుడ్ వీలైనంత వరకు దూరం పెట్టాలని.. ఇంట్లో చేసుకున్న వంటకాలను తినటం మేలని అంటున్నారు.

## రేషన్‌కార్డు ఉన్న వారికి గుడ్‌న్యూస్

**హైదరాబాద్–నవభూమి:**తెలంగాణలో రేషన్ కార్డులు ఉన్నవారికి గుడ్‌న్యూస్. పేదల డబ్బులు కూడా ఆదా కానున్నాయి. రాష్ట్రంలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్నబియ్యం ఇచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ ఉగాది నుంచి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. సూర్యాపేట జిల్లాలో సీఎం రేవంత్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇవ్వనున్నట్లు పౌరసరఫరాలశాఖ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం గోదాముల్లో సన్నబియ్యం సిద్ధంగా ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం నిల్వ ఉన్న బియ్యం రానున్న 4 నెలల కాలానికి నెలలకు సరిపోతాయని అంచనా వేస్తున్నారు.

ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి తెలంగాణ పౌర సరఫరాల శాఖ మొత్తం 53.95 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన వడ్లను మిల్లర్లకు కేటాయించారు. అక్కడ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) చేసి గోదాముల్లో నిల్వ చేశారు. గతంలో కంటే ఈసారి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సన్న వడ్లు అధిక పరిమాణంలో వచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సన్న, దొడ్డు వడ్లను వేర్వేరుగా నిల్వచేసిన పౌరసరఫరాల అధికారులు వాటిని మిల్లింగ్ చేయించారు. రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేసేందుకు రేవంత్ ప్రభుత్వం ఈ సన్న బియ్యాన్ని తీసుకుంటోంది. తెలంగాణలో మొత్తం 91,19,268 రేషన్ కార్డులు ఉండగా 2,82,77,859 మంది లబ్ధిదారులు ఉన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. వారికి కూడా సన్న బియ్యం ఇవ్వనున్నారు. మొత్తంగా కోటి 10 లక్షల మంది రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ప్రస్తుతం రేషన్ కార్డుపై రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ఇస్తున్నారు. చాలా మంది పేదలు వాటినే తింటున్నారు. పండగల సమయంలో లేదా బంధువులొస్తే.. దుకాణానికి వెళ్లి సన్నబియ్యం కొనుక్కొని తింటున్నారు. మార్కెట్‌లో ప్రస్తుతం సన్నబియ్యం కేజీ రూ. 50 నుంచి రూ.75 మధ్య పలుకుతోంది. ఇక నుంచి అంత డబ్బు పెట్టి బయట సన్నబియ్యం కొనకుండా రేషన్ కార్డులపై ఉచితంగానే సన్నబియ్యం ఇవ్వనున్నారు.

# తెలంగాణలో వడగళ్ల వానలు.. ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ కేంద్రం..!



**హైదరాబాద్–నవభూమి:**తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. మార్చిలోనే ఎండలు దంచికొడుతుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. రాగల నాలుగురోజుల్లో తెలంగాణవ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని.. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతాయని.. ఆ తర్వాత మళ్లీ పెరిగేందుకు అవకాశం ముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

శుక్రవారం ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, వడగళ్లతో కూడిన వర్షాలు పడుతాయని.. ఈ సమయంలో గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయగా.. నిర్మల్, నిజామాబాద్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్ల వానలు పడుతాయని పేర్కొంది. మరికొన్ని ఉరుములు, మెరుపులతో పాటు పెనుగాలులు వీస్తాయని హెచ్చరించింది.

# ఫ్రెండ్‌ను ఇంటికి పిలిచి.. లవర్‌తో అత్యాచారం చేయించి వీడియో తీసిన యువతి!



**హుజూర్‌బాద్–నవభూమి:**'ఆడదానికి ఆడదే శత్రువు' అని అంటారు. ఇది ఎంతవరకూ వాస్తవమో తెలియదు కానీ.. ఈ ఘటనను చూస్తే మాత్రం నిజమే అనిపిస్తుంది. ఫ్రెండ్‌ను ఇంటికి పిలిచిన ఓ అమ్మాయి.. తన లవర్‌తో అత్యాచారం చేయించింది. ఆ తర్వాత వీడియోతీసి బెదిరింపులకు పాల్పడింది. బాధితురాలు పోలీసులను ఆశ్రయించటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దారుణ ఘటన సూర్యాపేట జిల్లాలో చోటు చేసుకుంది.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఓ యువతిపై ఆమె స్నేహితురాలిని ఓ రోజు ఇంటికి పిలించింది. పార్టీ చేసుకుందామంటూ ఆమెతో బలవంతంగా మద్యం తాగించింది. బాధితురాలు మద్యం మత్తులో జారుకున్న తర్వాత.. తన ప్రియుడి ప్రమోద్‌తో ఆమెపై అత్యాచారం చేయించింది. అనంతరం ఆడతనాన్ని మరిచి పోయి.. ఆ దారుణాన్ని సెల్‌ఫోన్‌లో వీడియో కూడా తీసింది. ఆ దృశ్యాలను చూపించి బ్లాక్‌మెయిల్ చేయటం ప్రారంభించింది. తాను చెప్పినట్లు వినాలని లేదంటే వీడియో సోషల్ మీడియాలో పెడతానని బెదిరించింది.దీంతో భయపడిపోయిన బాధితురాలు ఆమె చెప్పిటన్లే చేసింది. మరో రోజు హుజూరాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సమీపానికి బాధితురాలిని తీసుకెళ్లింది. మళ్లీ మద్యం తాగించి.. ఈ సారి ప్రమోద్‌తో పాటు అతని స్నేహితుడు హరీష్‌తో అత్యాచారం చేయించింది. మత్తులో ఉన్న బాధితురాలిపై ఒకరి తర్వాత ఒకరుగా అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ సమయంలోనూ బాధితురాలి ప్రైవేటు వీడియోలు, ఫొటోలు తీశారు.అయినా కామవాంఛ తీరకుండా తాము ఫోన్ చేసి పిలిచినప్పుడల్లా రావాలని హుకుం జారీ చేశారు. అడిగినంత డబ్బు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడ్డారు. తాము చెప్పినప్పుడు రాకపోయినా.. డబ్బులు ఇవ్వకపోయినా.. ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెడతామంటూ ముగ్గురు భయపెట్టారు. వారి బెదిరింపులు తట్టుకోలేకపోయిన బాధితురాలు చివరకు పోలీసులను ఆశ్రయించింది. దీంతో విషయం విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమోద్, హరీష్‌లతో పాటు వారికి సహకరించిన యువతిని అరెస్టు చేశారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. స్నేహం ముసుగులో ఇంత నీచానికి దిగజారటంపై స్థానికులు మండిపడుతున్నారు. ముగ్గురు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఏపీ ప్రభుత్వ సలహాదారులు వీళ్లే!

**(1వపేజీ తరువాయి)**నియమితులు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇస్రో మాజీ ఛైర్మన్, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ ప్రొఫెసర్ శ్రీధర ఫణిక్కర్ సోమ్‌నాథ్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్ర ఎల్లా, డీఆర్‌డీఓ మాజీ ఛీఫ్, రక్షణ మంత్రిత్వ శాఖ సలహాదారు జీ సతీష్ రెడ్డి, ఏపీ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ మాజీ డైరెక్టర్ కేపీసీ గాంధీ.. ఈ జాబితాలో ఉన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ సలహాదారుగా కేపీసీ గాంధీ, ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్– జీ సతీష్ రెడ్డి, స్పేస్ టెక్నాలజీ– ఎస్ సోమనాథ్, చేనేత, హస్త కళల అభివృద్ధి శాఖ సలహాదారుగా సుచిత్ర ఎల్లా అపాయింట్ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. " వ్యవసాయం, విపత్తు నిర్వహణ, పట్టణ ప్రణాళిక, వాతావరణ మార్పు రంగాల్లో ఏపీ ప్రభుత్వం ఎస్ సోమ్‌నాథ్, డీప్ టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో జీ సతీష్ రెడ్డి, ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డీఎన్ఏ సీక్వెన్సింగ్.. వంటి రంగాల్లో ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంపై కేపీసీ గాంధీ నుంచి సలహాలను స్వీకరిస్తుంది. వారి సేవలను వినియోగించుకుంటుంది.

# వాళ్లను రేప్ చేయడమే ఆ టీచర్ పని..

**ప్రయాగ్ రాజ్–నవభూమి:**ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తెచ్చాడు ఆ కీచక టీచర్. పాఠాలు చెప్పాల్సిన గురువు కీచకుడిగా మారాడు. విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించాడు. విద్యార్థినులతో లైంగిక వాంఛ తీర్చుకుని ఆ దృశ్యాలను వీడియోల్లో బంధించాడు. వాటిని చూపిస్తూ బ్లాక్ మెయిల్ చేసి మళ్లీ తన కామ వాంఛను తీర్చుకున్నాడు. ఈ షాకింగ్ ఘటన ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరిగింది. 72 గంటలపాటు సెర్చ్ ఆపరేషన్ తర్వాత ఎట్టకేలకు నిందితుడ్ని పట్టుకున్నారు పోలీసులు. ఏం జరిగిందంటే..? పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడే పాడు పనులు చేసిన ఘటన ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో



చోటు చేసుకుంది. హత్రాస్ లోని సేత్ ఫుల్ చంద్ బాగ్లా కాలేజీ లో జాగ్రఫీ ప్రొఫెసర్ గా పనిచేస్తోన్న 50 ఏళ్ల రాజ్ నీష్ కుమార్.. కాలేజీలోని విద్యార్థినులపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. పరీక్షల్లో మార్కులు అధికంగా వేస్తానని మాయ మాటలు చెప్పి స్టూడెంట్స్ ను లోబర్చుకున్నాడు. అలా వాళ్లపై లైంగిక దాడి జరిపి ఆ దృశ్యాలను పెన్ కెమెరా ద్వారా రికార్డు చేశాడు. మళ్లీ ఆ వీడియోలు సదరు స్టూడెంట్స్ కు చూపించి వారిని లోబరచుకుని పదేపదే వారిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. విద్యార్థినులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు 72 గంటలపాటు సెర్చ్ ఆపరేషన్ జరిపి రాజ్ నీష్ కుమార్ ను అరెస్ట్ చేశారు. విచారణలో విస్తుపోయో నిజాలు వెలుగులోకి వచ్చాయి. అతడు 2008 నుంచే అదే కాలేజీలో అనేక మంది స్టూడెంట్స్ పై లైంగికంగా వేధింపులు జరిపాడు. వీడియోలతో బెదిరించి తన కామ వాంఛ తీర్చుకున్నాడు. అతడి మొబైల్ ఫోన్ నుంచి దాదాపు 65 వీడియోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుపై లోతుగా దర్యాప్తు చేపట్టారు.

# వాళ్లకు టీటీడీ ఉంటే.. మనకు వైటీడీ!

**హైదరాబాద్–నవభూమి:** తిరుమల శ్రీవారి దర్శనం కోసం తెలంగాణ ప్రజాప్రతినిధులు జారీ చేసే సిఫార్సు లేఖలకు ప్రాధాన్యత లభించకపోవడం గత కొంత కాలంగా వివాదంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో 'కొలువుల పండగ' కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.. పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ పోస్టులకు ఎంపికైన 922 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుమల దేవస్థానం దర్శనం గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల దేవస్థానం దర్శనం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టీడీపీ అధికారులను తెలంగాణ ప్రజాప్రతినిధులు ప్రతీసారి అడుక్కోవడం ఏంటని ప్రశ్నించారు



సీఎం రేవంత్ రెడ్డి. వాళ్ల(ఏపీకి)కు టీటీడీ ఉంటే మనకు వైటీడీ(యాదగిరిగుట్ట దేవస్థానం) లేదా? ప్రతీసారీ బతిమాలుకోవడం ఎందుకు? భద్రాచలంలో రాముడు లేడా? మనకు శివుడి ఆలయాలు ఏమైనా తక్కువ ఉన్నాయా? అంటూ రేవంత్ ప్రశ్నించారు. టీటీడీ వెళ్లి బతిమాలుకునే బదులు తెలంగాణలో ఉన్న ఈ ఆలయాలకు వెళ్లొచ్చిన రేవంత్ రెడ్డి సూచించారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమలలో సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని చాలా కాలంగా తెలంగాణ నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. తెలంగాణకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలు ఇచ్చినప్పటికీ టీటీడీ అధికారులు పట్టించుకో వడం లేదని విమర్శలున్నాయి. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో మాట్లాడాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి నేతల నుంచి విజ్ఞప్తులు అందాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## సంతోషం సగం బలం

**(1వపేజీ తరువాయి)**మొదటి స్థానంలో ఉండటం ఇది వరుసగా ఎనిమిదో సారి కావడం గమనార్హం. ఇక తర్వాతి స్థానాల్లో డెన్మార్క్, ఐస్‌లాండ్, స్వీడన్ దేశాలు ఉన్నాయి. భారత్ స్థానం ఎంత..? ఈ జాబితాలో భారత్ 118 వ స్థానంలో ఉంది. అంటే మొత్తం 147 దేశాలకు గానూ 118వ ర్యాంకు సాధించింది. గతేడాదితో పోలిస్తే ర్యాంకును మెరుగపరుచుకుంది. 2024లో సంతోషకరమైన దేశాల జాబితాలో భారత్ 126వ స్థానంలో ఉంది. ఈ ఏడాది 8 ర్యాంకులు తగ్గి 118 స్థానంలో నిలిచింది. అయితే భారత్ కంటే మెరుగైన స్థానంలో పాకిస్థాన్, ఇరాన్, ఉక్రెయిన్ దేశాలు ఉండటం గమనార్హం. భారతీయుల కంటే ఈ దేశాల్లోని ప్రజలే సంతోషంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. చివరి స్థానంలో అఫ్గానిస్తాన్.. అఫ్గానిస్థాన్ మరోసారి సంతోషకరమైన దేశాల జాబితాలో ఆఖరి స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో అఫ్గాన్ 147వ స్థానంలో ఉంది. పశ్చిమ ఆఫ్రికాలోని సియెర్రా లియోన్(146), లెబనాన్(145) స్థానాల్లో నిలిచాయి.

## ఊబకాయాన్ని తగ్గించే మెడిసిన్ వచ్చేసింది

**(1వపేజీ తరువాయి)**రోగులకు ఈ మందును సూచిస్తున్నారు. అమెరికా, యూరోప్ దేశాల్లో మౌంజారోకు భారీగా డిమాండ్ ఏర్పడింది. తాజాగా ఈ మౌంజారో మెడిసిన్ ను భారత్ మార్కెట్లలోకి తీసుకొచ్చింది ఎలీ లిల్లీ సంస్థ. సంబరాలు చేసుకుంటున్న మెగా ఫ్యాన్స్ భారత ప్రభుత్వం ఆమోదం ప్రముఖ ఫార్మా కంపెనీ ఎలీ లిల్లీ రూపొందించిన ఈ మెడిసిన్ ను భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. భారత్ కు చెందిన సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్స్ అండ్ కంట్రోల్ సంస్థ తాజాగా మౌంజారో మెడిసిన్ కు ఆమోదం తెలిపింది. ఈ మేరకు మెడిసిన్ ధరను కూడా ప్రకటించింది. 5ఎంజీ ధర రూ. 4,375/– గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2.5 ఎంజీ ధరను రూ. 3,500/–గా ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో డయాబెటిస్, ఊబకాయం సమస్యలతో లక్షలాది మంది బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఈ మౌంజారో మెడిసిన్ వారికి ఉపశమనం కలిగిస్తోందని ఆరోగ్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎలా వాడాలి..? మౌంజారో మెడిసిన్ 15 ఎంజీ తీసుకుంటే 72 వారాల్లో అత్యధికంగా 21.8 కేజీలు తగ్గొచ్చు. ఇక 5ఎంజీ తీసుకుంటే 72 వారాల్లో 15.4 కేజీలు తగ్గొచ్చని నిపుణులు తెలిపారు. మౌంజారో తో బరువు తగ్గాను.. ఈ మౌంజారో ఔషధం అధిక మోతాదులో తీసుకోవడంతో తాను వేగంగా బరువు తగ్గినట్టు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గతేడాది డిసెంబర్ లో చెప్పుకొచ్చారు. మౌంజారో అనేది తక్కువ దుష్ప్రభావాలను కలిగి ఉంది. చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని చెప్పారు. ప్రస్తుతం అనేక దేశాల్లో ఈ ఔషధానికి డిమాండ్ ఏర్పడింది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఆపరేషన్

**(1వపేజీ తరువాయి)**భద్రతా దళాలు బీజాపూర్‌లో 18 మంది నక్సలైట్లను, కాంకేర్‌లో నలుగురు నక్సల్స్‌ను హతమార్చింది. ఈ ఎన్‌కౌంటర్‌లో బీజాపూర్ డీఆర్‌జీకి చెందిన ఒక సైనికుడు అమరుడయ్యాడు. శోధన ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి 18 మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే, సంఘటనా స్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు,మందుగుండు సామగ్రిని కనుగొన్నారు, వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇంకా శోధన ఆపరేషన్ కొనసాగుతోంది.

## నెలరోజుల్లో గ్రూప్ అభ్యర్థుల నియామకాలు

**(1వపేజీ తరువాయి)**ఓడించ్నా. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి"అని సీఎం రేవంత్రెడ్డి అన్నారు.

## టీడీపీలో చేరుతున్నా..

**(1వపేజీ తరువాయి)**అభిమానులు పార్టీ విజయం కోసం పనిచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్కు పదవి అంటూ మోసం చేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదు.

చిలకలూరిపేట నుంచి గెలిచిన వ్యక్తి 2024లో గుంటూరుకు వెళ్లారు. అప్పుడు కూడా నియోజకవర్గంలో నన్ను సంప్రదించకుండా.. నన్ను కాదని వేరే వారిని నిలబెట్టారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు.

## కార్యకర్తలే కీలకం!

**(1వపేజీ తరువాయి)**వీలుగా సమావేశాలు ఏర్పాటు చేయబోతున్నారు. ఇకపై ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్ ఛార్జ్ లు తమ నియోజకవర్గాల్లో ప్రతీ కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని, దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉందని వారు తెలిపారు. ఇటీవల కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించి అతిపెద్ద కుటుంబంగా మారిన నేపథ్యంలో కార్యకర్తే అధినేత అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. %ూశ్రీంశీ =ఘుఒ% చర్లపల్లి– కన్యాకుమారి ప్రత్యేక రైళ్లు: ఏపీలో హాల్ట్ స్టేషన్లు: అరుణాచలం సహా అన్నీ కవర్ ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జ్ లు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారికి అండగా నిలవాలని, సమస్యలు పరిష్కరించాలని పార్టీ నాయకులు, శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారు. నారా లోకేష్ ఇప్పటికే తన నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలను కలుసుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు . క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ లతో పాటు బాబు ష్యూరిటీ–భవిష్యత్ కు గ్యారెంటీ ఫీల్డ్ వర్క్, శంఖారావం ఫీల్డ్ వర్క్, ఓటర్ వెరిఫికేషన్, పార్టీ యాప్స్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ వారిని అభినందిస్తున్నారు. అలాగే అన్ని నియోజకవర్గాల్లో ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యేలు ప్రతి బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరించాలని ఆదేశాలు వెళ్లాయి. మధ్యాహ్నం నుంచి నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, అన్ని విభాగాలు, కార్యక్రమాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించాలని దిశానిర్దేశం చేశారు. సమావేశం అనంతరం మినిట్స్ ను కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు.



## పంజాబ్ సరిహద్దుల్లో రైతు నిరసన శిబిరాల తొలగింపు.. రైతుల అరెస్టు



**శంభూ-నవభూమి:** పంజాబ్ సరిహద్దుల్లోని శంభూ, ఖానోరీ ప్రాంతాల్లో రైతుల నిరసన శిబిరాలను పోలీసులు తొలగించారు. కొందరు రైతులను కూడా అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఈ నిరసనల్లో పాల్గొనేందుకు వెళుతున్న ఓ రైతు బృందాన్ని మొహాలీ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పోలీసుల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుమునుపు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివ్‌రాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని బృందంతో రైతులు సమావేశమయ్యారు. అనంతరం,పంజాబ్ - హర్యానా సరిహద్దు వద్ద నిరసనల్లో పాల్గొనేందుకు వెళుతున్న సమయంలో పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. మరోవైపు, సరిహద్దు వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న నిరసన శిబిరాలను కూడా పోలీసులు తొలగించారు. ఈ క్రమంలో మరికొందరు రైతులను అదుపులోకి తీసుకున్నారు. తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ఢిల్లీకి బయలుదేరిన రైతులకు పోలీసులు అనుమతించకపోవడంతో వారు ఇరు రాష్ట్రాల సరిహద్దు వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే."రైతులు చాలా కాలం నుంచి అక్కడ నిరసనలు చేపడుతున్నారు. నేడు డ్యూటీ మెజిస్ట్రేట్‌ల సమక్షంలో పోలీసులు రైతులకు చట్టప్రకారం హెచ్చరికలు జారీ చేసి అనంతరం శిబిరాలను తొలగించారు" అని పాటియాలాకు చెందిన సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు.

## టీవీ వచ్చాక మొదటి యాడ్.. భలే తమాషాగా ఉంది..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇప్పుడంటే అందరూ మొబైల్ ఫోన్లలో బిజీ అయిపోయారు. టీవీలు చూడటం బాగా తగ్గించేశారు. కానీ, ఒకప్పుడు పరిస్థితి వేరేగా ఉండేది. వినోదం అంటే మొదటగా టీవీనే గుర్తుకు వచ్చేది. గంటలు, గంటలు టీవీల ముందు కూర్చుని కాలక్షేపం చేసేవారు. మధ్య మధ్యలో యాడ్లు వచ్చేవి. అవి వచ్చిన ప్రతీసారి తిట్టుకునే వారు. తెలుగు వారు యాడ్లకు సుత్తి అనే పేరు కూడా పెట్టుకున్నారు. మనం చిన్నపుడు చూసిన టీవీ యాడ్లలో మనకు ఇప్పటికీ, ఎప్పటికీ గుర్తుండిపోయేవి.. వాషింగ్ పౌడర్ నిర్మా, జండూబామ్, డాబర్ రెడ్ పౌడర్, బూమర్, గోల్డ్ స్పాట్... అసలు టీవీ యాడ్లు ఇండియాలో ఎప్పుడు మొదలయ్యాయో మీకు తెలుసా? ఇండియాలో దూరదర్శన్ మొదలైన తర్వాత మొదటి యాడ్ దేని మీద చేశారో తెలుసా?..

మొదటి టీవీ యాడ్ ఇదే..1959, సెప్టెంబర్ 15వ తేదీన దూరదర్శన్ ప్రారంభం అయింది. 1967, జనవరి 26వ తేదీన కృషీ దర్శన్ అనే ప్రోగ్రామ్ మొదలైంది. దూరదర్శన్‌లో ఇదే పొడవైన ప్రోగ్రామ్. ఈ ప్రోగ్రామ్ కారణంగా ఎంతో మంది రైతులు లాభపడ్డారు. సరిగ్గా పదేళ్ల తర్వాత మొదటి టీవీ యాడ్ ప్రసారం అయింది. 1976,జనవరి 1వ తేదీన దూరదర్శన్‌లో గ్వాలియర్ షూటింగ్ అండ్ ఫ్యాబ్రిక్స్ యాడ్ వచ్చింది. 1982లో ఇండియాలో కలర్ టీవీలు ప్రారంభం అయ్యాయి. కలర్ టీవీలు వచ్చిన తర్వాత బాంబే డైయింగ్ యాడ్ ప్రసారం అయింది. తర్వాతి నుంచి యాడ్లకు పాపులారిటీ పెరుగుతూ వచ్చింది. అయితే, ఇప్పుడు చాలా రకాల మాధ్యమాలు అందుబాటులో ఉండటంతో టీవీల ఆదాయం పడిపోయింది.

ఇప్పుడంతా సోషల్ మీడియా..ఇంటర్‌నెట్ వాడకం పెరిగిపోయిన తర్వాత సోషల్ మీడియా పరిధి కూడా బాగా పెరిగింది. తక్కువ ధరకే ఎక్కువ డేటా ఇవ్వటం కారణంగా జనం గంటలు, గంటలు సోషల్ మీడియలోనే గడుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే కొత్త కొత్త ఇన్‌ఫ్లుయెన్సర్లు వెలుగులోకి వస్తున్నారు. వారి క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని పెద్ద పెద్ద కంపెనీలు కూడా ప్రమోషన్ల కోసం వారినే ఆశ్రయిస్తున్నాయి. ఫాలోయింగ్‌ను బట్టి వేలు, లక్షలు, కోట్లు కూడా ఇచ్చి తమ ప్రాడెక్టును ప్రమోట్ చేయించుకుంటున్నాయి. ఆఖరికి సినిమా ప్రమోషన్లకు కూడా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఆశ్రయిస్తున్నారు.

## అమ్మాయిని అక్కడ తాకడం అత్యాచారం కాదు.. అలహాబాద్ హైకోర్ట్ సంచలన తీర్పు..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఓ మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి రామ్ మనోహర్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మైనర్ బాలిక వక్షోజాలను తాకడం, ఆమె పైజామా తాడును తెంపడాన్ని అత్యాచార నేరంగా పరిగణించలేమని వ్యాఖ్యానించారు. ఈ చర్యలు తీవ్రమైన లైంగిక దాడి కిందకు వస్తాయని, ఆ చర్యను అత్యాచారంగా పరిగణించలేమని అన్నారు. ఉత్తరప్రదేశ్ లోని కాస్‌గంజ్‌లో పవన్, ఆకాష్ అనే ఇద్దరు వ్యక్తులు ఓ పదకొండేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు 2021 సంవత్సరంలో పవన్, ఆకాష్ అనే ఇద్దరు వ్యక్తులు బైక్ మీద వెళ్తూ 11 ఏళ్ల బాలికకు లిఫ్ట్ ఇచ్చారు. మార్గమధ్యంలో ఆమెపై దాడికి పాల్పడారు. బాధితురాలి వక్షోజాలను పట్టుకుని, ఆమె పైజామా తాడును తెంపేశారు. తర్వాత ఆమెను కల్వర్టు కిందకు లాగడానికి ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో అటుగా వెళ్లేవారు జోక్యం చేసుకోవడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాస్‌గంజ్ ట్రయల్ కోర్టు ఆదేశాలతో పవన్, ఆకాష్‌పై పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కింద సమన్లు జారీ చేశారు.ట్రయల్ కోర్టు ఆదేశాలను నిందితులు అలహాబాద్ హైకోర్టులో సవాలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు న్యాయమూర్తి రామ్ మనోహర్ మిశ్రా సమన్లలోని సెక్షన్లను సవరిస్తూ సంచలన తీర్పు వెలువరించారు. మైనర్ బాలిక వక్షోజాలను తాకడం, ఆమె పైజామా తాడును తెంపడం, కల్వర్టు కిందకు తీసుకెళ్లడాన్ని అత్యాచారంగా, అత్యాచార యత్నంగా పరిగణించలేమని అన్నారు. నిందితులు చేసిన నేరాలు పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కిందకు రావని స్పష్టం చేశారు. నిందితులపై పోక్సో చట్టంలోని సెక్షన్ 9/10 (తీవ్రమైన లైంగిక వేధింపులు), సెక్షన్ 354-బి (మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి) కింద కేసులు నమోదు చేసి విచారించాలని ఆదేశించారు.

## డీసీఎం ఆశలపై నీళ్లు.. రామనగర పేరు మార్పునకు కేంద్రం ససేమిరా..

**బెంగళూరు-నవభూమి:** రామనగర జిల్లాను బెంగళూరు దక్షిణగా మార్పు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి కేంద్రం షాక్ ఇచ్చింది. జిల్లా పేరు మార్చే ప్రస్తావనను తిరస్కరించింది. డీసీఎం డీకే శివకుమార్ పెట్టుకున్న ఆశలకు చుక్కెదురైంది. రామనగరను బెంగళూరు దక్షిణ జిల్లాగా మార్పు చేయాలని డీసీఎం భావించారు. కేబినెట్‌లో తీర్మానించి కేంద్రప్రభుత్వానికి ప్రస్తావనలు పంపారు. రామనగరను పేరు మార్చడాన్ని కేంద్రమంత్రి కుమారస్వామి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.కేంద్ర హెూం మంత్రిత్వశాఖకు రెండు నెలలక్రితం రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఏ ప్రాతిపదకన తిరస్కరించారనేది కేంద్రం స్పష్టం చేయలేదు. కానీ జిల్లా పేరు మార్పును స్థానికులు వ్యతిరేకిస్తున్నారని ఓ కారణం చూపింది. గత ఏడాది రామనగర జిల్లా చన్నపట్టణ నియోజకవర్గానికి ఉప ఎన్నికలను డీసీఎం డీకే శివకుమార్( ప్రతిష్టాత్మకంగా భావించారు.ఇదే జిల్లా కనకపుర ఆయన సొంత నియోజకవర్గం కావడంతో తరచూ పర్యటనలో భూములు అమ్ముకోరాదని, భవిష్యత్తు ఉందని పలుమార్లు సూచించారు. చన్నపట్టణ ఎన్నికల వేళ జిల్లా పేరు మార్పు జరుగుతుందని, బెంగళూరుకు అనుబంధం కానుందని ప్రచారం చేశారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడ్డానని చెప్పుకొచ్చారు. అయితే కేంద్రప్రభుత్వం జిల్లా పేరు మార్పునకు ససేమిరా అనడంతో ఆయన ఆశలు ఫలించలేదు.

## వేలంలో రూ.118 కోట్లు పలికిన ఎంఎఫ్ హుస్సేన్ పెయింటింగ్.. అంత ప్రత్యేకత ఏముందో చూశారా?



**న్యూఢిల్లీ-నవభూమి:** 1950ల నాటి ప్రముఖ భారతీయ చిత్రకారుడు ఎంఎఫ్ హుస్సేన్ గీసిన ఓ పెయింటింగ్ అరుదైన రికార్డును సృష్టించింది. ముఖ్యంగా ఎంఎఫ్ హుస్సనే పెయింటింగ్‌లలో అత్యంత గణనీయమైన, ముఖ్యమైన పెయింటింగ్‌గా పేరొందిన అన్ టైటిల్డ్ (గ్రామ్ యాత్ర) ఏకంగా 118 కోట్ల రూపాయలకు అమ్ముడు పోయింది. ప్రముఖ వేలం సంస్థ క్రిస్టీ న్యూయార్క్‌లో నిర్వహించిన వేలంలో.. ఈ పెయింటింగ్‌ను 13.8 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.ప్రముఖ ఆర్టిస్ట్ అమృతా షెర్గిల్ 1937లో వేసిన "ది స్టోరీ టెల్లర్" పెయింటింగ్‌ను 2023లో ముంబయిలో వేలం వేయగా ఎవరూ ఊహించని ధరకు అమ్ముడుపోయింది. ముఖ్యంగా 7.4 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీ ప్రకారం రూ.61.8 కోట్లు) పెట్టి ఒకరు దాన్ని కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు ఇదే అత్యంత ఖరీదైన భారతీయ కళాకృతిగా రికార్డులో ఉంది. అయితే తాజాగా దీన్ని వెనక్కి నెడుతూ.. ఎంఎఫ్ హుస్సేన్ పెయింటింగ్ రికార్డు సృష్టించింది. గతంలో రికార్డులో ఉన్న ధర కంటే రెండు రెట్లు ఎక్కువకు అమ్ముడు పోయింది. ఎంఎఫ్ హుస్సేన్ కుంచె నుంచి జాలువారిన ఈ గ్రామ్ యాత్రను దాదాపు 14 అడుగుల విస్తీర్ణంలో వేశారు. ఒకే కాన్వాస్‌లో మొత్తంగా 13 ప్రత్యేకమైన చిత్రాలతో రూపొందించారు. అయితే దీన్ని తాజాగా ప్రముఖ వేలం సంస్థ క్రిస్టీ న్యూయార్క్‌లో వేలం వేసింది. ఈక్రమంలోనే దీన్ని 13.8 మిలియన్ల డాలర్లు పెట్టి కొనుగోలు చేశారు. దీంతో సదరు సంస్థ హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ అద్భుత కళాఖండం కొత్త రికార్డు సృష్టిండంలో భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషంగా ఉందని క్రిస్టీస్ సౌత్ ఏషియన్ మోడ్రన్ అండ్ కాంటెంపరరీ ఆర్ట్ అధిపతి నిషాద్ అవారి తెలిపారు.1954వ సంవత్సరంలో భారత దేశాన్ని వదిలి వెళ్లింది ఈ పెయింటింగ్. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో జన్మించిన నార్వేకు చెందిన వైద్యుడు లియోన్ ఎలియాస్ వోలోడార్స్కీ దీన్ని కొనుగోలు చేశారు. ఇక అప్పటి నుంచి ఎక్కడా పెద్దగా ఈ పెయింటింగ్ కనిపించలేదు. అయితే ఆయన ప్రపంచ ఆరోగ్య సంస్థ కోసం థొరాసిక్ సర్జరీ శిక్షణా కేంద్రాన్ని స్థాపించేందుకు ఢిల్లీకి వచ్చారు. ఈక్రమంలోనే 1964లో వోలోడార్స్కీ ఈ పెయింటింగ్‌ను ఓస్లో యూనివర్సిటీ ఆసుపత్రికి అందజేశారు. అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం సంస్థలో భవిష్యత్ తరాల వైద్యుల శిక్షణకు తోడ్పడుతుందని కూడా వెల్లడించారు.అయితే గతేడాది లండన్‌లో నిర్వహించిన వేళంలో 3.1 మిలియన్ డాలర్లకు (భారత కరెన్సీ ప్రకారం రూ.25.7 కోట్లకు) ఈ పెయింటింగ్ అమ్ముడు పోయింది. ఒక్క సంవత్సరంలోనే తిరగి దీన్ని వేలంలో పెట్టగా రికార్డు ధర పలికింది.

## కేంద్ర ప్రభుత్వంపై ఎలాన్ మస్క్ 'ఎక్స్' దావా



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారత ప్రభుత్వానికి గట్టి షాక్ ఇచ్చారు. ముఖ్యంగా ఆయన నేతృత్వంలోని సోషల్ మీడియా 'ఎక్స్'.. కేంద్ర ప్రభుత్వంపై దావా వేసింది. చట్ట విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం కంటెంట్‌ను నియంత్రిస్తోందని.. ఏకపక్షంగా సెన్సార్‌షిప్‌నకు పాల్పడుతుందని ఆరోపించింది. అలాగే కర్ణాటక హైకోర్టులో దీనిపై పిటిషన్ దాఖలు చేసింది. అందులోనే ఐటీ చట్టం ప్రకరాం భారత్ బ్లాక్ చేసిన కంటెంట్ ను తొలగించకపోతే ఎక్స్ తన చట్టబద్ధమైన రక్షణ కోల్పోయే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్.. భారత కేంద్ర ప్రభుత్వంపై కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కావాలనే కేంద్రం చట్టవిరుద్ధంగా కంటెంట్‌ను నియంత్రిస్తోం దని.. ఏకపక్షంగా సెన్సార్‌షిప్‌నకు పాల్పడుతుందని ఆరోపణలు చేసింది. ఐటీ చట్టం, సహ్యోగ్ పోర్టల్ నిబంధనలు తమకున్న చట్టబద్ధమైన రక్షణలను ఉల్లం ఘించేలా ఉన్నాయని చెప్పింది. అలాగే ఇది తమపై అనధికారి కంగా సెన్సార్ చేయడం కిందకే వస్తుందని ఎక్స్ తన పిటిషన్‌లో వెల్లడించింది.ప్రభుత్వం ఐటీ చట్టంలోని సెక్షన్ 79(3)(బీ)ని దుర్వినియోగం చేస్తుందంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేసింది. అంతేకాకుండా ఐటీ చట్టం ప్రకారం.. బ్లాక్ చేసి కంటెంట్‌ను తొలగించకపోతే.. ఎక్స్ తన చట్టబద్ధమైన రక్షణ కోల్పోయే అవకాశం ఉంటుందని చెప్పింది. అయితే ఈ సెక్షన్ కింద కంటెంట్ బ్లాక్ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వలేదని ఎక్స్ వివరిస్తోంది. సెక్షన్ 69ఏని పక్కదారి పట్టించడానికి అధికారులు ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తున్నారని స్పష్టం చేసింది.అలాగే దేశంలో అల్లర్లు, ఘర్షణలకు కారమం అయ్యే పోస్టులు, పూర్తి వివరాలు లేకుండా సృష్టించిన ఖాతాలను తొలగించడానికి, బ్లాక్ చేయడానికి సెక్షన్ 69-ఏ ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంటుందని చెప్పింది. కానీ సెక్షన్ 79(3)(బీ) స్పష్టమైన నియమాలు, తినిఖీలు లేకుండా అధికారులు సమాచారాన్ని బ్లాక్ చేయడానికి అధికారులు అనుమతి ఇస్తున్నారని ఎక్స్ ఆరోపించింది. ఇది విస్తృతమైన సెన్సార్‌షిప్‌నకు దారి తీస్తోందని విమర్శలు చేయగా.. దీనిపై భారత సర్కారు స్పందించింది. ప్రభుత్వం చట్టాన్ని అనుసరించి ముందుకు వెళ్తుందని.. సోషల్ మీడియా సంస్థలు నిబంధనలు పాటించాల్సిందేనని వివరించింది.

## పట్టపగలే.. భర్త మృతదేహంతో లవర్ బైక్ పై చక్కర్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** పెళ్లికి ముందు ప్రేమ ఒకప్పటి మాట. మరి ఇప్పుడో అంటే.. ప్రేమకు వయసుతో సంబంధం లేదు. ఎవరు.. ఎప్పుడైనా ప్రేమలో పడొచ్చు. ఒంటరి గాళ్లు ప్రేమలో పడి జంటగా మారితే పర్లేదు.. కానీ నేటి కాలంలో అందుకు విరుద్ధమైన ప్రేమలు తెరమీదకి వస్తున్నాయి. పెళ్లై పిల్లలున్న వారు కూడా ప్రేమలో పడుతున్నారు. ఇలా చేయడమే తప్పంటే.. తమ ప్రేమకు అడ్డు వస్తే.. కట్టుకున్న వాళ్లని, కన్న వాళ్లని, ఆఖరికి కడుపున పుట్టిన వారిని కూడా అంతమొందించడానికి వెనకాడటం లేదు. గత కొన్నాళ్లుగా మన సమాజంలో ఈ తరహా దారుణాలు పెరిగిపోతున్నాయి. తాజాగా ఈ కోవకు చెందిన మరో దారుణం ఒకటి వెలుగులోకి వచ్చింది. లవర్ తో కలిసి భర్తను దారుణంగా హత్య చేయడమే కాక పట్టపగలు.. భర్త మృతదేహాన్ని బైక్ పై తీసుకెళ్లి.. తగలబెట్టిన ఘటన తాజాగా వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ నెట్టింట వైరల్ గా మారింది. ఆ వివరాలు..ఈ దారుణం జైపూర్ లో వెలుగు చూసింది. ధన్నలాల్ సైని అనే వ్యక్తికి కొన్నాళ్ల క్రితం గోపాలి దేవితో వివాహం జరిగింది. ధన్నలాల్ స్థానికంగా కూరగాయలు అమ్ముతూ.. కుటుంబాన్ని పోషించేవాడు. అలా కొన్నాళ్ల పాటు వీరి కాపురం సజావుగానే సాగింది. ఐదేళ్ల క్రితం వీరి జీవితంలోకి దీన్దయాల్ కుశ్వాహ అనే వ్యక్తి ప్రవేశించాడు. అప్పటి నుంచి వీరి జీవితం మారిపోయింది. గోపాలి దేవి, దీన్దయాల్ మధ్య పరిచయం పెరిగి.. అది కాస్త వివాహేతర బంధంగా మారింది.దీనదయాల్ స్థానికంగా ఉన్న బట్టల షాప్ లో పని చేసేవాడు. ఇక గోపాలి దేవి తాను ఓ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాని భర్తకు అబద్ధం చెప్పి ఇంటి నుంచి వెళ్లి దీన్దయాల్ ను కలుసుకునేది. కొన్నాళ్లకు గోపాలి దేవి తీరుపై ఆమె భర్తకు అనుమానం వచ్చింది. దాంతో ఆమెకు తెలియకుండా వెంబడించడంతో వీరి వ్యవహారం బయటపడింది. ఫ్యాక్టరీ లో పని అని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన గోపాలి దేవి.. దీన్దయాల్ పని చేస్తున్న బట్టల షాప్ కు వెళ్లింది.

భార్యను వెంబడిస్తున్న వెళ్లిన ధన్నలాల్.. బట్టల షాష్ లో అభ్యంతరకర రీతిలో ఉన్న గోపాలి దేవి, దీన్దయాల్ ను పట్టుకున్నాడు. దీని గురించి వారిని నిలదీశాడు. ఈ క్రమంలో వారు మాట్లాడుకుందామని నమ్మించి ధన్నలాల్ ను పై అంతస్తులో ఉన్న మరో షాప్ కు తీసుకెళ్లారు. అనంతరం గోపాలి దేవి, ఆమె ప్రియుడు ఇద్దరు కలిసి ధన్నలాల్ మీద దాడి చేశారు. ఐరన్ రాడ్ తో అతడి తలపై కొట్టి.. తాడుతో మెడకు ఉరి బిగించారు. ఈ క్రమంలో ధన్నలాల్ అక్కడికక్కడే చనిపోయాడు. అనంతరం గోపాలి దేవి, దీన్దయాల్ ఇద్దరు కలిసి ధన్నలాల్ శరీరాన్ని ఓ సంచిలో ప్యాక్ చేసి.. మోటర్ సైకిల్ మీద తీసుకెళ్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో దహనం చేశారు. వీరు ఓ మార్కెట్ గుండా వెళుండగా.. అక్కడే ఉన్న సీసీటీవీలో గోపాలి దేవి, దీన్దయాల్ ఇరువురు ధన్నలాల్ డెడ్ బాడీని తీసుకెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి.రింగ్ రోడ్డు దగ్గరకు వెళ్లిన తర్వాత ధన్నలాల్ డెడ్ బాడీని కిందకు దించి.. నిప్పంటించారు. అలా అయితే పోలీసుల నుంచి తప్పించుకోవచ్చని గోపాలి దేవి, ఆమె ప్రియుడు భావించారు. అయితే డెడ్ బాడీ సగం కాలేసరికి.. ఆ ప్రాంతంలోకి ఓ కారు వచ్చింది. దాంతో నిందితులిద్దరూ అక్కడ నుంచి పరారయ్యారు. స్థానికులు అందించిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. రెండు రోజుల తర్వాత సగం కాలిన డెడ్ బాడీని ధన్నలాల్ దిగా గుర్తించారు. దర్యాప్తులో భాగంగా గోపాలి దేవి, దీన్దయాల్ చేసిన దారుణం వెలుగులోకి వచ్చింది. దాంతో పోలీసులు గోపాలి దేవిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న దీన్దయాల్ కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశారు.

## భారత్‌పై ప్రేమను చాటుకున్న మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంపై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా. భారత్‌కు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. భారత్‌లో తనకు చాలా గొప్పగా స్వాగతం పలికారని, తన హృదయంలో ఈ దేశానికి చాలా ప్రాధాన్యత ఉందని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ ఏర్పాట్లపై నిర్వహించిన మీడియా సమావేశంలో క్రిస్టినా మాట్లాడారు. భారత సంస్కృతి, కళలు చాలా గొప్పగా ఉన్నాయని ఆమె తెలిపారు. ఇక్కడ స్ఫూర్తి లభిస్తోందని, విలువలు బోధిస్తారన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఎంతో గొప్ప భావన అని క్రిస్టినా పేర్కొన్నారు. ఎన్నో భాషలు ఉన్నా.. అంతా ఒక్కటిగా ఉండటానికి భారత్ స్ఫూర్తి అని అన్నారు. %బాశ్రీంశీ =ఖుం% వక్షోజాలను పట్టుకోవడం నేరం కాదు - హైకోర్టు సంచలనం మిస్ వరల్డ్ కూడా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని క్రిస్టినా ప్రిస్కోవా పేర్కొన్నారు. కాగా, 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ వేదిక కానుంది. మే నెలలో హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఇప్పట్నుంచే కసరత్తులు మొదలయ్యాయి. మరోవైపు, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ మాట్లాడుతూ.. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందన్నారు. ఈ ప్రాంతానికి 2500 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని తెలిపారు. రామప్ప, వేయి స్తంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని స్మితా సభర్వాల్ వివరించారు. మేలో మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఇక, సినిమా, ఆహార రంగాలకు పెట్టింది పేరని స్మితా సభర్వాల్ పేర్కొన్నారు.

## 22న కర్ణాటక బంద్..


### బెంగళూరులో నిలిచిపోనున్న అన్ని సేవలూ



**న్యూఢిల్లీ-నవభూమి:** కర్ణాటక- మహారాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా బెలగావీపై వివాదం కొనసాగుతోంది. ఒకప్పుడు బొంబాయి రాష్ట్రంలో ఉండే బెలగావీ.. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమయంలో మైసూరు రాష్ట్రంలో విలీనం చేసింది. దీంతో అప్పటి నుంచి ఇరు రాష్ట్రాలకు చెందిన రాజకీ య నేతలూ తమ ప్రయోజనాల కోసం బెలగావీ ప్రాంతానికి సంబంధించిన ప్రజల మనోభావాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తూ అగ్నికి ఆజ్యం పోసినట్టు వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల కేఎస్‌ఆర్టీసీ బస్సు కండక్టర్‌పై దాడిచేయడం మరింత అగ్గి రాజేసింది.

గత నెల బెలగావీలో ఆర్టీసీ బస్సు కండక్టర్‌పై మరాఠీ అనుకూలవాదుల దాడికి నిరసనగా కన్నడ సంఘాలు ఈ నెల 22న రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. శనివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని కన్నడ ఒకూట (కన్నడ సంఘాల కూటమి) ప్రకటించింది. రాజధాని బెంగ ళూరు సహా రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు అందరూ సహకరిం చాలని కోరింది. మరాఠాలో మాట్లాడలేదనే కారణంతో కేఎస్‌ఆర్టీసీ బస్సు కండక్టర్‌పై కొందరు దాడిచేసిన విషయం తెలిసిందే. ఈ సంఘటనతో మరోసారి మరాఠా, కన్నడ మధ్య వివాదానికి ఆజ్యం పోసి.. తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది.కన్నడ సంఘాల బంద్ పిలుపు నేపథ్యంలో ప్రజా రవాణా సహా పలు సేవలపై తీవ్ర ప్రభావం పడనుంది. విద్యా సంస్థలు కూడా మూసివేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సు సేవలను నిలిచిపోనున్నాయి. కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. పరీక్షల నేపథ్యంలో స్కూల్స్, కాలేజీలు మూతపడతాయా లేదా అనే దానిపై స్పష్టత లేదు. దీంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. బంద్‌కు ఓలా, ఉబర్, ఆటో రిక్షా యూనియన్ల సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో బెంగళూరులో ఈ సేవలపై తీవ్ర ప్రభావం చూపనుంది.అటు, హెూటల్స్, సినీ పరిశ్రమ ప్రతినిధులు సైతం సంఘీభావం తెలిపారు. కానీ, థియేటర్లు, హెూటళ్లు, రెస్టారెంట్లు మూసివేస్తారా? అనేది తెలియాల్సి ఉంది. రాష్ట్రంలో మహారాష్ట్ర ఏకీకరణ సమితి (ఎంఈఎస్) వంటి మరాఠీ గ్రూపులను నిషేధించాలని, బెళగావి వంటి సరిహద్దు ప్రాంతాల్లో కన్నడ మాట్లాడే ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు, బెంగళూరును బహుళ పరిపాలనా జోన్లుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తున్నారు. కన్నడ సంస్కృతిపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని మండిపడుతున్నారు.కర్ణాటకలో మరాఠీ భాషా ఉద్రిక్తతలు మహారాష్ట్రతో ముఖ్యంగా ఉత్తర బెళగావి ప్రాంతంలో దీర్ఘకాలిక సరిహద్దు వివాదం కొనసాగుతోంది ఈ ప్రాంతంలో మరాఠీ మాట్లాడే జనాభా పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఒకవైపు మరాఠా పౌరుషం.. మరోవైపు కన్నడ ఆత్మగౌరవం.. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న బెళగావి సహా నాలుగు జిల్లాల్లోని 865 పట్టణాలు / గ్రామాలు తమవంటే తమవని వాదించుకుంటున్నాయి. తమ రాష్ట్రంలో విలీనం చేయాలని మహారాష్ట్ర అంటే.. తమ భూభాగాన్ని వదులుకోబోమని కర్ణాటక ఖరాఖండీగా చెబుతోంది. బెలగావీతో పాటు ఒకప్పుడు బొంబాయి రాష్ట్రంలో భాగమైన బీజాపుర్, ధార్వాడ్, ఉత్తర కెనరా జిల్లాలను.. 1956లో భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన మైసూరులో కలపడమే ఈ వివాదానికి మూలం.

## ఇక.. ఇంటి వద్దకే రేషన్ సరుకులు..



**చెన్నై-నవభూమి:** రేషన్ సరకులు ఇళ్లకే వెళ్లి అందించే కార్యక్రమం త్వరలో అమలులోకి రానుందని ఆహార శాఖ మంత్రి చక్రపాణి తెలిపారు. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో అన్నాడీఎంకే ఎమ్మెల్యే సెంగోట్టయ్యన్... కర్ణాటక రాష్ట్రంలో రేషన్ కార్డుదారుల ఇళ్లకే సరుకులు అందించే పథకం అమలులో ఉందని, రాష్ట్రంలో కూడా ఈ పథకం ప్రవేపెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అంటూ ప్రశ్నించారు. దానికి మంత్రి చక్రపాణి సమాధానిమిస్తూ... కర్ణాటక(రాష్ట్రంలోనే కాకుండా ఆంధ్రాలో కూడా సరుకులు ఇళ్లకే వెళ్లి ఇస్తున్నారన్నారు.ఈ నెల 20వ తేది తమ శాఖ అధికారులు ఆంధ్ర, తెలంగాణా, కర్ణాటక తదితర రాష్ట్రాలకు వెళ్లి ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ సరకులు సరఫరా వి?ధానాలు పరిశీలించనున్నారని తెలిపారు. అధికారుల నివేదిక ఆధారంగా ఈ పథకంపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. కాగా, పుదుచ్చేరిలో రేషన్ కార్డుదారుల ఇళ్లకే వెళ్లి రేషన్ సరుకులు అందజేయనున్నట్లు ఆ రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి రంగస్వామి బు ధవారం ప్రకటించ డం గమనార్హం.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
శుక్రవారం
21 । మార్చి । 2025



## మద్యం ప్రియులకు రెండు బాటిళ్లు ఉచితంగా ఇవ్వండి



**బెంగళూరు-నవభూమి:** మద్యంప్రియులకు వారానికి రెండు బాటిళ్లు ఉచితంగా ఇవ్వాలని శాసనసభలో తురువేకెరె నియోజకవర్గ జేడీఎస్ ఎమ్మెల్యే ఎంటీ కృష్ణప్ప(%జీణూ మీూ మీ ఖతీఅంప్త్రఋజూజూఝ%) డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా సభ్యుడు మాట్లాడుతూ సీఎం సిద్దరామయ్య ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అబ్కారీ ఆదాయం రూ.40వేల కోట్లకు పెంచుకున్నారన్నారు. త్వరలోనే మద్యం ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. గత ఏడాది ప్రభుత్వం ఏకంగా మూడుసార్లు మద్యం ధరలు పెంచిందన్నారు. ఈ వార్తను కూడా చదవండి: %ఖ్తుఱతీ ు్తాఖ్తుఎవంప్త్ర%: భర్తను చంపి, ముక్కలు చేసి.. సిమెంట్ డ్రమ్ములో వేసి..ఇది పేదలపై తీవ్ర ప్రభావం చూపదా అని ప్రశ్నించారు. కార్మికవర్గాల సంపాదనలో ఎక్కువమొత్తం మద్యానికే ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. వారిని మద్యం నుంచి దూరం చేయలేమన్నారు. ఇలా ఏటా టార్గెట్‌లు పెంచుకుంటూ ధరలు పెంచితే సామాన్యుల పరిస్థితి ఏం కావాలన్నారు. గ్యారెంటీల పేరిట మహిళలకు శక్తి గ్యారెంటీ, ఉచిత విద్యుత్, గృహలక్ష్మి వంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కనీసం మద్యం బాబులకు వారానికి రెండు బాటిళ్లను ఉచితంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వం మద్యం విక్రయాలను సొసైటీల ద్వారా అమలు చేయాలని సలహా ఇచ్చారు. అయితే పలువురు సభ్యులు మద్యనిషేధం తీసుకురావాలని డిమాండ్ చేశారు.



## 'ఆపరేషన్ కగార్'!

కశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను రద్దు చేసినా, మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలకు ఆజ్యం పోసినా, మావోయిస్టుల ఏరివేత కోసం ఇప్పుడు కేంద్రం 'ఆపరేషన్ కగార్' అంటూ పిలుపునిచ్చినా దీనంతటికీ ఒక్కటే కారణం%-% అక్కడి ప్రజలకు జీవనాధారమైన ఆవరణల నుంచి వారిని తరిమేయడం, అక్కడ నిక్షిప్తమైన సకల సంపదల్ని కార్పొరేట్లకు దోచిపెట్టడం. 2000వ దశకం నుంచి మధ్య భారతంలోని వివిధ రాష్ట్రాల్లో అడవులపై అక్కడ నిక్షిప్తమైన వివిధ రకాల్కైన సంపదలపై కార్పొరేట్ శక్తుల కన్ను పడింది. అప్పటికే దేశంలో పాలకులు ప్రవేశపెట్టిన ప్రైవేటీకరణ విధానాల రూపంలో వారికి ఆ సంపదల్ని సులభంగా కొల్లగొట్టుకుపోయే అవకాశాలు ఏర్పడ్డాయి. ఇదే అదనుగా ఆదివాసీలకు రక్షణగా నిలుస్తున్న అనేక చట్టాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వచ్చింది. ఇది చాలదన్నట్టు ఇప్పుడు మోదీ ప్రభుత్వం తలపెట్టిన 'ఆపరేషన్ కగార్' దండకారణ్యంలో నెత్తుటేర్లు పారిస్తోంది.మావోయిస్టుల ఏరివేత అంటూ ప్రారంభించిన ఈ ఆపరేషన్ కగార్ వెనుక అటవీ సంపదల్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే ప్రధాన లక్ష్యంగా ఉన్నది. కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లోకి చేరిన కేంద్ర ప్రభుత్వాలు వారి అడుగులకు మడుగులొత్తే క్రమంలో 2005లోనే సల్వాజుడం, 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్ చేపట్టాయి. దానికి కొనసాగింపుగానే ఇప్పుడు ఆపరేషన్ కగార్ మొదలైంది. ఈ పేరుతో దండకారణ్యంలో బహుళ జాతి కార్పొరేట్ కంపెనీల రాజ్యం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, మధ్యప్రదేశ్, ఒరిస్సాల్లో విస్తరించిన దండకారణ్యంలో వజ్రాలు, ఇనుము, సున్నపురాయి, బాక్సైట్, డోలమైట్ సహా 28 రకాల విలువైన ఖనిజాలున్నాయి. ఇండియన్ మినరల్స్ ఇయర్ బుక్%-%2021 అందించిన వివరాల మేరకు దేశంలోని మొత్తం తగరం నిల్వల్లో సుమారు 36 శాతం ఇక్కడే ఉన్నది. 20 శాతం ఇనుము, 20 శాతం బాక్సైట్, 18 శాతం బొగ్గు, 11 శాతం డోలమైట్, 4 శాతం వజ్రాలు, 4 శాతం సున్నపు రాయి ఉన్నట్టు తేలింది. దండకారణ్యంలోని ఈ ఖనిజ సంపదల్ని మొత్తం తవ్వుకునేందుకు కార్పొరేట్ శక్తులు చాలా కాలం నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. కార్పొరేట్ శక్తుల అండదండల కోసం పరితపిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ సంపదల తరలింపునకు అక్కడి ప్రజలు అడ్డం తగులుతున్నారనే బాధతో మావోయిస్టులను అంతం చేస్తామన్న పేరుతో ఆపరేషన్ కగార్ ప్రారంభించారనే వాదన బలం పుంజుకున్నది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దండకారణ్యంలో చేస్తున్న అభివృద్ధి పని ఏదయినా ఉన్నదంటే అది రోడ్లు వేయడం తప్ప మరొకటి కనిపించదు. పాఠశాలల నిర్మాణం, ఆరోగ్య కేంద్రాలు, అడవి బిడ్డలకు నివాసాలు... ఇతర కనీస వసతుల ఏర్పాటు వంటివి అస్సలు ప్రభుత్వాల దృష్టిలోనే లేవు. ఆదివాసీల ఆర్థిక, సామాజిక వెనుకబాటును రూపుమాపే ఏ చర్యలూ తీసుకోవడం లేదు. ఆకలి తీర్చడం, కనీస అక్షరాస్యత, పోషకాహార లోపానికి సంబంధించిన అనేక తీవ్రమైన సమస్యలు ఉన్నా అవేవీ పాలకులకు పట్టడం లేదు. కానీ జన సంచారం పెద్దగా లేని మారుమూల ప్రాంతాలకు కూడా ఆరు ల్కేన్ల రహదారులు వేస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఇంత పెద్ద ఎత్తున రోడ్లు వేయడం, దీన్ని అభివృద్ధి కార్యక్రమం కింద చూపడం వెనుక పర్యావరణ విధ్వంసంతో పాటు అటవీ సందలను సులభంగా వేగంగా తరలించుకుపోవడమనే ఎజెండా ఉన్నదని సులభంగానే అర్థమవుతున్నది.

ఇదే తరుణంలో దండకారణ్యంలో వందలకొద్దీ పోలీసు క్యాంపులు ఏర్పాటవడంతో ఆదివాసుల్లో భయోత్పాతం ఏర్పడింది. పారామిలటరీ దళాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సిఆర్‌పిఎఫ్), జిల్లా రిజర్వ్ గార్డులు (డిఆర్‌జి), సిఆర్‌పిఎఫ్‌కి చెందిన కోబ్రా (సిఒబిఆర్ఎ) వంటి వివిధ దళాలు అడవిలో తిష్టవేసి ఆదివాసీలకు భారత రాజ్యాంగం కల్పించిన రక్షణను దూరం చేస్తున్నాయి. దండకారణ్యాన్ని మావోయిస్టుల బారి నుండి విముక్తి చేయడం, అక్కడి ప్రజల్లో విశ్వాసాన్ని నింపడం, ఆ ప్రాంతాలకు భద్రత కల్పించడం కోసమే పోలీసు క్యాంపుల ఏర్పాటు అని ప్రభుత్వ పెద్దలు అంటున్నా అందులోని నిజం నేతి బీరకాయలోని నెయ్యి తీరునే ఉంది. భద్రత కల్పిస్తామంటూ ఏర్పాటైన క్యాంపులలోని సాయుధ బలగాలు ఆదివాసులను మావోయిస్టుల పేరుతో, వారి సానుభూతిపరులన్న పేరుతో నిత్యం వేధిస్తున్నారు. ఇన్ఫార్మర్ల పేరిట సామాన్యులను ఎన్‌కౌంటర్ చేస్తున్న, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దండకారణ్యంలో ప్రతి తొమ్మిది మంది ఆదివాసులకు ఒక సైనికుడి నిష్పత్తిలో మోహరింపు ఉన్నట్టు తెలుస్తోంది. కార్పొరేట్ వర్గాల దోపిడీకి రెడ్ కార్పెట్ వేయడం ఆపరేషన్ ముసుగులో జరుగుతున్న ఈ తతంగాన్ని మొత్తం పౌర సమాజంలో చర్చనీయాంశంగా మార్చి ఆదివాసీల హక్కులను పరిరక్షించే ఉద్యమాలకు ప్రజల నుంచి మద్దతును కూడగట్టవలసిన బాధ్యత

# నేర - ధన రాజకీయాలను నిలువరించాలి



అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడుప్రజాస్వామ్యం నేర చరితుల మరియు ధన రాజకీయుల చేతుల్లో బంధీగా కునారిల్లుతూ ప్రమాద ప్రజాస్వామ్య సంకేతాలతో కొట్టుమిట్టా డుతుంది. నేడు దేశంలో భూతద్దం పెట్టి వెతికినా స్వచ్ఛమైన రాజకీయాలు మచ్చుకైనా కనుచూపుమేరలో కూడా కనిపించనిపరిస్థితులు చాలా సృష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రకంగా నేడు దేశంలో నీతివంతమైనరాజకీయాలకు ఏమాత్రం చోటు లేకుండా పోవడం నిజంగా విచారకరం. ప్రజల చేత, ప్రజలకొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అని అమెరికామాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ చాలా సృష్టంగా నిర్వచించారు. కాని నేటి ప్రజాస్వామ్యభారతం అంతా మాఫియా మరియు మనీ విషపు కోరల్లో బంధీగా మారిఅప్రజాస్వామికంగా రూపుదాల్చుకోవడం విచారకరం. నేడు దేశంలో ప్రజాస్వామికరాజకీయాలు కనుమరుగుతూ క్రమంగా నేర రాజకీయాలు మరియు ధనరాజకీయాలుగా చలామణి కావడం తద్వారా ప్రజాస్వామ్య మనుగడకు అంతులేని నష్టాన్నికలిగిస్తూనే ఉన్నాయి.ఎన్నికలు - ప్రజాస్వామిక సంస్కరణలలో భాగంగా కృషిచేస్తున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) అనే సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనం ప్రకారం28 రాష్ట్రాలు మరియు మూడు కేంద్ర పాలిత అసెంబ్లీలలోని 4,123 మంది శాసన సభ్యులలో4,092 మంది శాసన సభ్యుల అఫిడవిట్లను పరిశీలించి అనేక విషయాలను వెలుగులోకితీసుకువచ్చింది. ఈ రిపోర్ట్ ప్రకారం మొత్తం శాసన సభ్యులలో 45 శాతం అంటే 1,861 మందిశాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయినట్లుగా వెల్లడి కావడం నేరరాజకీయాల పరాకాష్టను చాలా సృష్టంగా ఎత్తి చూపుతుంది. ఏకంగా 45 శాతం మంది నేరచరిత్రని కలిగి ఉండడం విస్మయానికి గురిచేయడమే కాకుండా ఆంతిమంగా 'ప్రజాస్వామ్యపరాభావాన్ని చాలా సృష్టంగా ఎత్తి చూపింది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.ఈ విధంగా 45 శాతం మంది సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు



అయిననూ వారు నిస్సిగ్గుగా ప్రజాప్రతినిధులుగా కొనసాగడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగామిగిలిపోతుంది అని ఖచ్చితంగా చెప్పవచ్చు.అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) తన నివేదికని రాష్ట్రాలపరిశీలిస్తే సాధారణ కేసుల్లోనూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు 70 శాతం నేరారోపణలుఎదుర్కొం టున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 174 మంది శాసన సభ్యులలో మొత్తం 138మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు అని చాలా స్పష్టంగా అవగతమవుతుంది.కేరళలో 69 శాతం, తెలంగాణలో 69 శాతం, బీహార్ లో 66 శాతం, మహారాష్ట్రలో 65 శాతం,తమిళనాడులో 59 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉండడాన్ని చాలా సృష్టంగా గమనించవచ్చు.తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ( 56శాతం ) అగ్రస్థానంలో ఉండగా ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ (50 శాతం), బీహార్ (49శాతం), ఒడిషా (45 శాతం), జార?ండ్ (45 శాతం) మరియు మహారాష్ట్ర (41 శాతం) తదితరరాష్ట్రాలు ఉండడాన్ని గమనించవచ్చు.ఆయా రాజకీయ పార్టీల వారీగా పరిశీలిస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీలో అత్యధికంగా ఉండడాన్ని గమనించవచ్చు. ఆ పార్టీకి చెందిన134 మంది శాసన సభ్యులలో 115 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదుకావడం తద్వారా క్రిమినల్ కేసులలో దేశంలోనే తెలుగుదేశం పార్టీ 86 శాతంతో టాప్‌లోఉండడమే కాకుండా 61 శాతం (82 మంది) శాసన సభ్యులు తీవ్రమైన ఆరోపణలుఎదుర్కొం టుంద డాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు.ఇక మిగతా ఆయా రాజకీయ పార్టీల వారీగా పరిశీలిస్తే ద్రవిడ మున్నేట్ర కజగంశాసన సభ్యులలో 74 శాతం మంది శాసన సభ్యులు, సమాజ్ వాదీ పార్టీ శాసన సభ్యులలో62 శాతం మంది శాసన సభ్యులు, ఆప్ శాసన సభ్యులలో 56 శాతం మంది శాసనసభ్యులు, కాంగ్రెస్ శాసన సభ్యులలో 52 శాతం మంది శాసన సభ్యులు, తృణమూల్ కాంగ్రెస్‌శాసన సభ్యులలో 41 శాతం మంది శాసన సభ్యులు మరియు బి.జె.పి.కి చెందిన శాసనసభ్యులలో 39 శాతం మంది శాసన సభ్యులు ఆయా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.అలాగే ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీకి చెందిన శాసన సభ్యులలో 31 శాతం మందిశాసన సభ్యులు, సమాజ్ వాదీ పార్టీకి చెందిన 44 శాతం మంది శాసన సభ్యులు, ఆప్‌కిచెందిన శాసన సభ్యులలో 28 శాతం మంది శాసన సభ్యులు, కాంగ్రెస్‌కు చెందిన 30 శాతంశాసన సభ్యులు, పశ్చిమ బెంగాల్‌ను పాలిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ శాసన సభ్యులలో 34శాతం మంది శాసన సభ్యులు మరియు బి.జె.పి.కి చెందిన శాసన సభ్యులలో 26 శాతంమంది శాసన సభ్యులు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ రకంగా ఆయాజాతీయ మరియు ప్రాంతీయ పార్టీలకు చెందిన శాసన సభ్యులు క్రిమినల్ కేసులు మరియుతీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు.అదేవిధంగా దేశవ్యాప్తంగా 54 మంది శాసన సభ్యులు హత్యానేరాలను ఎదుర్కొంటుం డగా 226 మంది శాసన సభ్యులు హత్యాయత్నానికి పాల్పడ్డ నేరాలనుఎదుర్కొంటున్నారు. అలాగే 127 మంది శాసన సభ్యులపై మహిళలపై నేరాలకుసంబంధించిన కేసులు ఉండగా వారిలో 13 మంది శాసన సభ్యులపై అత్యాచారంఅభియోగాలు మోపబడి ఉండడం గమనార్హం. మహిళలపై నేరాలకు పాల్పడిన అత్యాచారనిందితులు శాసనసభ సభ్యులుగా కొనసాగుతూ ఉండడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చయగా నిలుస్తుంది. ఈ రకంగా ప్రజాప్రతినిధులు ఆయా క్రిమినల్ కేసులుమరియు తీవ్రమైన నేరారోపణలతో పాటు హత్యా నేరాలలోనూ ఆరితేరడం సిగ్గుచేటు.అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో సగటున శాసన సభ్యుల ఆస్తుల విలువ రూ.17.92 కోట్లు కాగా కేవలం నేరారోపణలు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల సగటు ఆస్తులు రూ.20.97కోట్లుగా ఉండడాన్ని కూడా ఈ ఎ.డి.ఆర్ నివేదిక చాలా సృష్టంగా వెలుగులోకితీసుకురావడాన్ని సైతం గమనించవచ్చు. మొత్తంగా ఈ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్‌రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) నివేదిక అనేక నేరమయ నీచ రాజకీయాలను బహిర్గతపరిచింది.నేడు దేశ రాజకీయాలలో ప్రజాప్రతినిధుల నేరాలు రోజురోజుకు పెరుగుతుండడం కడువిచారకరం. అందువల్ల ప్రజాస్వామ్యంలో నేరమయ రాజకీయాలకు ఏమాత్రం స్థానంకల్పించరాదు. నేరాలను నిలువరించే దిశలో ప్రభుత్వాలు తగిన విధంగా వ్యవహరించడం లేదు విమర్శలు తరచుగా వినిపిస్తూనే ఉన్నాయి.

నేడు భారతదేశ రాజకీయాలు ఓట్లు, నోట్లు, సీట్లు అనే విధంగా మారడంఅసలు సిసలైన ప్రజాస్వామ్యాన్ని పాతాళంలోకి తొక్కి వేశాయి. చెమట చుక్కలుచిందించకుండా ప్రజల సొమ్ముని దోచుకుని రాత్రికిరాత్రే కోటీశ్వరులుగా ఎదిగే అవకాశాలు భార తదేశ రాజకీయాలు కల్పించడం కడు విచారకరం. ఈ నివేదికను చాలా సునిశితంగాపరిశీలిస్తే ఆయా పార్టీలు అన్ని కూడా నేర మరియు ధన రాజకీయాలలోపాలుపంచుకుంటూ ప్రజాస్వామ్య పునాదులను సైతం పెకిలిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయి అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈరోజుల్లో కనీసం గ్రామ పంచాయితీ సర్పంచ్ గాను గెలవడానికి కూడా కోటిరూపాయల దాకా కూడా ఖర్చు చేస్తున్న హెచ్చు ఘటనలు చాలా సృష్టం గాకనిపిస్తున్నాయి. తీరా ఎన్నికల్లో గెలిచాకా దోచు కోవడం మరియు దాచుకోవడం తప్పితేవారు ప్రజలకు ఒరగబెట్టేది ఏమి ఉండదు. డబ్బులు ఉన్నవారే నేడు రాజకీయాలలోరాణిస్తున్నారు తప్ప సామాన్యులకు రాజకీయాలలో రాణించే అవకాశాలు కనుచూపు మేరలో కూడా కనబడడం లేదు. ఎన్నికలను సజావుగా అవినీతి మరియుఅన్యాయాలకు తావు ఎన్నికలను నిర్వ హించడంలో ఎన్నికల కమీషన్లు సైతం విఫలంకావడం కూడా నేర మరియు ధన రాజకీయాలు మరింతగా పెట్రేగిపోవడానికి దోహదంచేస్తుంది అని నిస్సం దేహంగా చెప్పవచ్చు. అందువల్ల ఎన్నికల కమీషన్ నిద్రావస్థ నుండిమేల్కొని నేర ధన రాజకీయాలను పూర్తిగా నిలువరించే దిశగా ప్రక్షాళన గావించేవిధంగా తగిన చర్యలు తీసుకొని ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

**-జె.జె.సి.పి. బాబూరావు**
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690.

# జలమే జీవం జలమే జీవనం



సురక్షితమైన తాగునీరు లేకుండా గౌరవప్రదమైన, స్థిరత్వమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం దాదాపు అసాధ్యం. నీటిని పొందడం మానవ హక్కు. అయినప్పటికీ నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 220 కోట్ల మంది సురక్షితమైన తాగునీరు అందుబాటులో లేకుండా జీవనం సాగిస్తున్నారు. ఇది వారి జీవితాలకు, విస్తృత సమాజానికి వినాశకరమైన ప్రభావాలను కలుగజేస్తుంది. ముఖ్యంగా ఆకలి, లింగ సమానత్వం, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, స్థిరత్వం, పర్యావరణ వ్యవస్థలకు సంబంధించి 2030 సుస్థిర అభివృద్ధి ఎజెండా జలచక్రం ఆవశ్యకతను నొక్కిచెప్పింది. అంతేకాక "అందరికీ నీరు పారిశుధ్యం అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. సురక్షితమైన నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత, ఆరోగ్యం, శ్రేయస్సు కోసం అత్యంత ప్రాథమిక మానవ అవసరం. ఈ పురోగతి నాలుగు రెట్లు పెరగకపోతే 2030 నాటికి కోట్ల మంది మంది ప్రజలు ఈ ప్రాథమిక సేవలను కోల్పోతారు " అని ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం తెలుపుతుంది.అందరికీ అవసరం:నీటి లభ్యత వ్యవసాయానికి, సమాజ స్థిరత్వానికి, శాంతి నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది. వలసలను ఆపుతుంది. విపత్తు ప్రమాద తగ్గింపుకు దోహదం చేస్తుంది. నీరు కొరతగానూ, కలుషితమైనప్పుడు, సరిగా అందుబాటులో లేనప్పుడు ప్రజలు జీవనోపాధిని కోల్పోతారు. ఆహార భద్రత దెబ్బతింటుంది. ఇవి సంఘర్షణలకు దోహదం చేస్తుంది. వాతావరణ మార్పులకు అనుగుణంగా సమాజం మారడానికి నీరు కూడా ఒక ప్రధాన కారణం. ఇది వాతావరణ వ్యవస్థ, మానవ సమాజం, పర్యావరణం మధ్య కీలకమైన బంధంగా పనిచేస్తుంది. ప్రజలకు నీటిని స్థిరంగా, సమానంగా అందించినప్పుడు శాంతి, శ్రేయస్సులు బలీయంగా ఉంటాయి. సరైన నీటి యాజమాన్యం లేకుండా వివిధ రంగాల మధ్య నీటి కోసం పోటీ పెరిగి వివిధ రకాల నీటి సంక్షోభాలు పెరిగే అవకాశం ఉంది. ఇది నీటిపై ఆధారపడిన అనేక రంగాలలో అత్యవసర పరిస్థితులకు దారితీస్తుంది.

ప్రపంచ జల దినోత్సవం:1993 నుండి ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ జల దినోత్సవం. "ఇది మంచినీటి ప్రాముఖ్యతపై దృష్టి సారించే వార్షిక ఐక్యరాజ్యసమితి ఆచారం." " హిమానీనదాలను సంరక్షించుకోవాలి " అనేది ఈ ఏడాది ఇతివృత్తంగా ఉంది.

**మొదటి ప్రపంచ హిమానీనదాల దినోత్సవం:**

క్రయోస్పియర్, వాతావరణ మార్పు, జలచక్రం, ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, సమాజం మధ్య కీలకమైన సంబంధాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడానికి 2025 ను అంతర్జాతీయ హిమానీనదాల సంరక్షణ సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది, మార్చి 21న మొదటి ప్రపంచ హిమానీనదాల దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. మంచు లేదా మంచు చలి. భూమి మీద మంచు, మంచు స్థితిని క్రయోస్పియర్ అంటారు. ఇది ప్రతి జీవిని ప్రభావితం చేస్తుంది. వాతావరణం, జల చక్రాన్ని అర్థం చేసుకోవడానికి క్రయోస్పియర్ శాస్త్రీయ పరిశోధనను ముందుకు తీసుకెళ్లడానికి ఐక్యరాజ్యసమితి 2025%-%2034 వరకు క్రియోస్పిరిక్ సైన్సెస్ కోసం దశాబ్ద చర్యను ప్రకటించింది.హిమానీనదాల ప్రాముఖ్యత:భూమిపై ఉన్న మంచినీటిలో దాదాపు 70 శాతం మంచు లేదా మంచు రూపంలో ఉన్నాయి. దాదాపు 200 కోట్ల మంది ప్రజలు తాగునీరు, వ్యవసాయం కోసం హిమానీనదాలు, కరగుతున్న మంచు, పర్వతాల నుండి వచ్చే నీటిపైనే ఆధారపడతారు.

హిమానీనదాలు మానవ జీవితానికి చాలా కీలకం. త్రాగునీరు, వ్యవసాయం, పరిశ్రమలకు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలకు చాలా అవసరం. హిమానీనదాలు ప్రకృతి ఖజానాలు. అవి విలువైన వనరును కలిగి ఉన్నాయి. కానీ మండుతున్న ఉష్ణోగ్రతలు హిమాలయాల నుండి ఆండీస్ వరకు, ఆల్ప్స్ నుండి ఆర్కిటిక్ వరకు రికార్డు వేగంతో కరిగిపోతున్నాయి. భూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ ఘనీభవించిన నీటి శాతం తగ్గిపోతునే ఉంది. కోట్ల మందిపై ప్రభావం:హిమానీనదాల క్షీణత కారణంగా జలచక్రంలో అనూహ్యంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నదులలో నీటి ప్రవాహాలు మారుతున్నాయి. నగరాలు గ్రామీణ ప్రాంతాలలో ప్రాణాంతక వరదలు విరుచుకుపడి కోట్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. దిగువ ప్రాంత దేశాలు అస్తిత్వ ముప్పులను ఎదుర్కొంటున్నాయి. కరువులు సంభవిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నాయి. నీరు, భూమి కోసం పోటీ ఉద్రిక్తతలను తీవ్రతరం చేస్తోంది. పెరిగిన హిమానీనద ద్రవీభవనత ప్రపంచ సముద్ర మట్టం పెరుగుదలకు గణనీయంగా దోహదపడింది. నేటి సముద్ర మట్టం 1900సం.కంటే దాదాపు 20 సెం.మీ. ఎక్కువగా ఉంది. దీనివలన ప్రజలు, పర్యావరణ వ్యవస్థలు వినాశనానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదు.

హిమానీనదాలు క్షీణిస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా హిమానీనదాలు తగ్గిపోతున్నాయి. ప్రపంచ వాతావరణ సంస్థ ( డబ్ల్యూఎంఒ) ప్రకారం 2023 సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా హిమానీనదాలు 600 గిగాటన్ల కంటే ఎక్కువ నీటిని కోల్పోయాయి. ఒక గిగా టన్ను అంటే వంద కోట్ల టన్నులకు సమానం. గత 50 ఏళ్లలో ఇదే గరిష్ఠం కావడం గమనార్హం. ఆఫ్రికాలో, ఐకానిక్ మౌంట్ కిలిమంజారో దాని మంచు క్షేత్రాన్ని కోల్పోతోంది. ప్రపంచవ్యాప్తంగా పెద్ద ధ్రువ మంచు పలకలను మినహాయించి, హిమానీనదాలు, మంచు కప్పులు వాతావరణ మార్పులను తగ్గించకపోతే వాటి ద్రవ్యరాశిలో దాదాపు 60 శాతం కోల్పోతాయని అంచనా. మధ్య యూరప్, ఉత్తర, దక్షిణ అమెరికా, మధ్య ఆసియా, న్యూజిలాండ్‌లలో హిమానీనదాలు తగ్గుతున్నాయి. నీటి కోసం వాటిపై ఆధారపడిన ప్రజలకు ఇది వినాశకరమైన పరిణామాలను కలిగిస్తుంది. ప్రపంచ జల చక్రంలో హిమానీనదాలు కీలక పాత్ర పోషిస్తాయి. కాలానుగుణంగా నీటి లభ్యతను నియంత్రిస్తాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉంటే, వాటి జలసంబంధమైన సహకారం తగ్గుతుంది. ఇది నీటి సరఫరాలో గణనీయమైన అంతరాయాలకు దారితీస్తుంది. శతాబ్దం చివరి నాటికి, హిమానీనదాల ప్రవాహం గణనీయంగా తగ్గుతుందని అంచనా వేయబడింది. వేగవంతమైన ప్రణాళిక లేని పట్టణీకరణ, అలాగే వాతావరణ మార్పు పర్యావరణ వ్యవస్థలను బెదిరిస్తుంది. నీటి లభ్యత, నాణ్యత, భద్రతను ప్రభావితం చేస్తుంది. హిమానీనదాలు అదృశ్యమైతే, మనం మరిన్ని కరువులను ఎదుర్కొంటాము. సమాజాలకు నీటిని అందించడానికి కష్టతరం అవుతుంది. ఇది పర్యావరణ వ్యవస్థలు, ఆర్థిక వ్యవస్థలు, మన సమిష్టి భవిష్యత్తును బెదిరిస్తుంది.హిమానీనదాల సంరక్షణ: హిమానీనదాల సంరక్షణ అనేది మానవ మనుగడకు ఒక వ్యూహం. హిమనదీయ తిరోగమనాన్ని నెమ్మదింపజేయడానికి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించాలి. తగ్గిపోతున్న హిమానీనదాలకు అనుగుణంగా స్థానిక వ్యూహాలు చాలా అవసరం. గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్కి పరిమితం చేయడానికి కృషిచేయాలి. కరిగే నీటిని మరింత స్థిరంగా నిర్వహించాలి. ఈ ప్రపంచ జల దినోత్సవం నాడు వాతావరణ మార్పులను, ప్రపంచ నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి మన ప్రణాళికలలో హిమానీనదాల సంరక్షణను కేంద్రంగా ఉంచడానికి మనం కలిసి పనిచేయాలి. ఈ సంవత్సరం ప్రపంచ జల దినోత్సవం ప్రపంచ వాతావరణ సంస్థ, యునెస్కో సమన్వయంతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ హిమానీనదాల సంరక్షణ సంవత్సరం 2025తో సమానంగా గమనించబడుతుంది. ఈ చొరవ హిమానీనదాల కీలక పాత్రపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం, నిర్దిష్ట చర్యను ప్రోత్సహించడం, శాస్త్రీయ పరిశోధనలను మెరుగుపరచడం, హిమానీనదాల సంరక్షణకు విధాన చట్రాలు, ఆర్థిక సహాయాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. హిమానీనదాలను సంరక్షించడానికి వాతావరణాన్ని స్థిరీకరించడం అవసరం. ఇది కేవలం పర్యావరణ సమస్య కాదు ఇది మనుగడ వ్యూహం. స్థిరమైన పట్టణ ప్రణాళిక, భూవినియోగాన్ని ముందుకు తీసుకెళ్లడం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాలు, ప్రకృతి ఆధారిత పరిష్కారాలలో పెట్టుబడి పెట్టడం, నీటి వినియోగాలను బలోపేతం చేయడం, సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా హిమానీనద సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం అన్ని దేశాల ఉమ్మడి బాధ్యత.

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**

## భూమి పుత్రుడు రైతు



అన్నదాత అందరికీ
అన్నం పెట్టే రైతు
ఎండనకా వాననకా
శ్రమించే రైతన్న
తను శ్రమించి అందరికీ
అన్నం పెట్టే రైతు
తను చేసే పనిని దైవంగా నమ్మె
రైతు!!

బంగారు లాంటి పంటలు పండించే
రైతన్న
వ్యవసాయ క్షేత్రమే తన ప్రపంచం
వానలో నానుతూ చలిలో
వణుకుతూ నేలను దున్నే రైతు
హలం పట్టి అందరి కోసం శ్రమించే
రైతు!!

రైతు త్యాగానికి ప్రతీకగా నిలుస్తాడు
రైతు నడుము వంచి కష్టించి
పాడిపంటలు పండించే రైతు
రైతు కష్ట ఫలితమే దేశ సౌభాగ్యం!!

సమాజానికి రైతే వెన్నెముక
జై జవాన్ జై కిసాన్
అన్నదాతలకు అండగా నిలుద్దాం
రైతన్నలను గౌరవిద్దాం రైతులకు
విలువనిద్దాం!!

ప్రపంచ కవితా దినోత్సవం మార్చి 21 సందర్భంగా...

**దేవులపల్లి రమేశ్,**
**నంగునూర్, సిద్దిపేట జిల్లా**
చరవాణి : 9963701294.



## భక్తి చైతన్యమూర్తి



మానవులు మంచి దారిలో పయనించాలి. ధర్మబద్ధంగా జీవించాలి. అందుకు మార్గదర్శకులుగా నిలిచిన మహానుభావుల్లో ప్రముఖుడు శ్రీ చైతన్య మహాప్రభువు. సుమారు 500 ఏళ్ళ క్రితం పశ్చిమ బెంగాల్‌లోని నవద్వీపంలో జన్మించిన ఆయన భగవన్నామ సంకీర్తనమనే మార్గాన్ని ముక్తి మార్గంగా బోధించారు. కలియుగంలో సాక్షాత్తూ శ్రీకృష్ణుడి అవతారంగా ఆయనను భావిస్తారు. ప్రామాణికమైన శాస్త్రాధారాలు లేనిదే ఎవరినీ భగవంతుడి అవతారంగా అంగీకరించకూడదు. ప్రస్తుత కలియుగంలో భగవంతుడు అవతరించడం అనేది చాలా విశిష్టమైన విషయమే. అయితే ఈ అవతార స్వరూపం గురించిన పరిజ్ఞానం లోకంలో చాలా అరుదు. అటువంటి అవతారమూర్తి అయిన శ్రీ చైతన్య మహా ప్రభువు గురించి అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆయనను 'గౌర హరి', 'గౌరంగ', 'గౌర సుందర' అని కూడా సంబోధిస్తారు.శ్రీ చైతన్యుల అవతార ప్రస్తావన 'శ్రీమద్భాగవతం', 'మహా భారతం', 'వాయుపురాణం', 'నృసింహ పురాణం', 'చైతన్యోపనిషత్తు' (అధర్వవేదం) తదితర గ్రంథాలలో ఉంది. "కలియుగంలో ఆవిర్భవించి, సదా కృష్ణ నామ గానాన్ని చేసే భగవదవతార మూర్తిని మేధో సంపత్తి ఉన్న మనుజులు సామూహిక సంకీర్తనలతో ఆరాధిస్తారు. ఆయనది నలుపు రంగు కాకపోయినా సాక్షాత్తూ శ్రీకృష్ణుడే. ఆయన సంకీర్తనోద్యమాన్ని స్థాపించడానికి తన అనుచరులతో కలిసి భువిపై అవతరిస్తారు" అని 'శ్రీమద్భాగవతం'లో ఉంది. అలాగే 'శ్రీ విష్ణు సహస్రనామం'లోని 'సువర్ణ వర్ణో హేమాంగో...' అనే శ్లోకం "మేలిమి బంగారు వర్ణఛాయతో అవతరించి, ముందుగా గృహస్తుడిగా పలు లీలలు చేస్తారు. అత్యంత సుందరమైన శరీర అవయవాలపై చందన లేపనంతో... సువర్ణ శోభతో ప్రకాశిస్తారు. ఆ తరువాత సన్యాసాశ్రమాన్ని స్వీకరించి, నిష్టాపరుడై, శాంత స్వభావంతో మెలగుతారు. భక్తి, సామరస్యాలకు తానే ఒక దివ్య సన్నిధానం అవుతారు" అని చెబుతోంది.



## ఫ్యాన్ శబ్దం చేస్తోందా?




ఎండాకాలం వచ్చేసింది. ఇళ్లలో రోజంతా సీలింగ్ ఫ్యాన్ తిరుగుతూనే ఉంటోంది. ఫ్యాన్ తిరుగుతున్నప్పుడు ఒక్కోసారి శబ్దాలు వస్తుంటాయి. చిన్న చిట్కాలతో ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు.సీలింగ్ ఫ్యాన్ రెక్కలపై విపరీతంగా దుమ్ము చేరుతూ ఉంటుంది. దీనివల్ల ఫ్యాన్ తిరిగేటప్పుడు శబ్దం రావచ్చు. వారానికి ఒకసారి ఫ్యాన్‌ని, రెక్కలను పొడి గుడ్డతో తుడుస్తూ ఉంటే సమస్య తీరుతుంది.రోజుల తరబడి ఫ్యాన్ తిరుగుతూ ఉండడం వల్ల రెక్కలకు ఉండే స్క్రూలు లూజవుతాయి. దీనివల్ల కూడా ఫ్యాన్ నుంచి శబ్దాలు రావచ్చు. ఒకసారి వాటిని పరిశీలించి బిగిస్తే శబ్దాలు ఆగిపోతాయి.రెక్కలు కొద్దిగా వంగినా కూడా ఫ్యాన్ నుంచి పెద్ద పెద్ద శబ్దాలు రావచ్చు. ఫ్యాన్ రెక్కలను వంకర లేకుండా సరిచేస్తే సమస్య తీరుతుంది.ఫ్యాన్ తిరగడానికి ఉపకరించే భాగాలు పొడిగా మారినప్పుడు కూడా ఇదే సమస్య ఎదురుకావచ్చు. వాటిలో కొద్దిగా కొబ్బరి నూనె వేస్తే ఫలితం కనిపిస్తుంది.ఫ్యాన్‌ని నేరుగా సీలింగ్‌కు బిగించినా కూడా శబ్దాలు రావచ్చు. ఫ్యాన్‌కు, సీలింగ్‌కూ మధ్య రబ్బర్ కుషన్ అమరిస్తే సమస్య తీరుతుంది.

## అంతరిక్షంలో సునీత భారతీయత

**సునీతా విలియమ్స్... ప్రస్తుతం ప్రపంచమంతా మారుమోగుతున్న పేరు. భారతీయ మూలాలున్న సునీత... తొమ్మిది నెలలు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో పరిశోధనలు చేసి బుధవారం ఉదయం భూమిపైకి...**











సునీతా విలియమ్స్... ప్రస్తుతం ప్రపంచమంతా మారుమోగుతున్న పేరు. భారతీయ మూలాలున్న సునీత... తొమ్మిది నెలలు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో పరిశోధనలు చేసి బుధవారం ఉదయం భూమిపైకి వచ్చారు. అంతరిక్షంలో అతి ఎక్కువ రోజులు ఉన్న వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన సునీతకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు అంటే చాలా ఇష్టం. తనకున్న ఈ ఇష్టాన్ని అంతరిక్షం కేంద్రంలో ఉన్నప్పుడు కూడా ప్రదర్శిస్తూనే వచ్చారు. ఆ సందర్భాలేమిటో చూద్దాం..

**సమోసా**

అంతరిక్షంలో నివసించే వ్యోమగాములు తమకు నచ్చిన ఆహారాన్ని అంతరిక్షంలోకి పట్టుకువెళ్లవచ్చు. సునీత భారతదేశ ఆహార సంస్కృతికి గుర్తుగా సమోసాను అంతరిక్షంలోకి తీసుకువెళ్లారు. సునీతకు చిన్నప్పటి నుంచి భారతీయ ఆహారమంటే చాలా ఇష్టం. ఈ విషయాన్ని ఆమె అనేకసార్లు ఇంటర్వ్యూలలో కూడా పేర్కొన్నారు. సమోసా కేవలం ఆమెకు ఒక చిరుతిండి మాత్రమే కాదు.. భారత దేశాన్ని ప్రతిరోజూ తలుచుకోవటానికి ఒక అవకాశం కూడా!

**దీపావళి**

సునీత తండ్రి భారత దేశం నుంచి అమెరికాకు వలస వెళ్లారు. అమెరికాలో కూడా భారతీయ పండుగలు జరుపుకుంటూ ఉండేవారు. అంతరిక్షంలో వ్యోమగాములు తమకు నచ్చిన పండుగ జరుపుకొనే అవకాశముంటుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని సునీత అంతరిక్షంలో దీపావళి జరుపుకున్నారు. "దీపావళి జరుపుకుంటుంటే నాన్నగారు గుర్తుకువస్తున్నారు" అన్న ఆమె మాటలు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అయ్యాయి.

**భగవద్గీత**

అంతరిక్షానికి సునీత తనతో పాటుగా భగవద్గీత, ఉపనిషత్‌లను తీసుకువెళ్లారు. "నాకు మార్గదర్శకత్వం కావాల్సి వచ్చినప్పుడు.. ఆత్మస్థైర్యం కావాల్సినప్పుడు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయి. అందుకే వీటిని అంతరిక్షంలోకి తీసుకు వెళ్తున్నాను" అని ఆమె పేర్కొన్నారు. ఈ పుస్తకాలను తనతో తీసుకువెళ్లటం- భారతీయ సంస్కృతి మూలాలపై ఆమెకు ఉన్న అభిమానాన్ని తెలియజేస్తోంది.

**గణేశుడు కూడా...**

సునీత తనతో పాటుగా గణేశ విగ్రహాన్ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లారు. గతంలో ఇచ్చిన కొన్ని ఇంటర్వ్యూలలో ఆమె తన ఆధ్యాత్మిక జీవితంలో గణేశుడు ఒక ప్రముఖమైన పాత్ర పోషిస్తాడని పేర్కొన్నారు. అంతరిక్షంలోకి ఒక హిందూ దేవుడి విగ్రహాన్ని తీసుకువెళ్లిన వ్యోమగామి సునీతే కావటం విశేషం.

**యువతకు స్ఫూర్తిగా...**

సునీత చాలాకాలంగా భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. కృషి, పట్టుదల ఉంటే ఎంతటి ఎత్తుకైన ఎదగవచ్చునటానికి ఆమె ఒక ఉదాహరణ. ఈ విషయాన్నే ఆమె 2013లో భారత దేశానికి చెందిన కొద్దిమంది పిల్లలతో పంచుకున్నారు. "ఈ ప్రపంచం మీకు ఆహ్వానం పలుకుతోంది. నేనూ మీలాంటిదానినే" అని సునీత

## తీపి రుగ్మతను.. తిప్పి కొడదాం




డయాబెటిస్‌దాదాపు ప్రతి ఇంట్లో వినిపించే జీవనశైలి ప్రధానమైన జబ్బు. ఇది ఒక్కసారి వస్తే జీవితాంతం వదలదు. బతికినంత కాలం మందులు వాడాల్సిందే. అయితే, ఇది నిన్నటి మాట. వచ్చిన రోగాన్ని తిరిగి వెనక్కి పంపించవచ్చనేది నేటి భరోసా! అవును ఇది అక్షరాల నిజమే. డయాబెటిస్‌ను నియంత్రించడమే కాకుండా వ్యాధిని వెనక్కి తిప్పి కొట్టవచ్చంటున్నారు వైద్యరంగ నిపుణులు. దీనికి కొన్ని నియమ నిబంధనలు, వయసు పరిమితి, వ్యాధి వచ్చిన కాలపరిమితి లాంటివి కీలకం అని చెబుతున్నారు. ఒక్కసారి షుగర్ వ్యాధి వచ్చిన తర్వాత రివర్సల్ డయాబెటిస్ ఎలా సాధ్యం, అందుకు పాటించాల్సిన ఆరోగ్య నియమాలు, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

డయాబెటిస్ అంటే రక్తంలో చక్కెర (బ్లడ్ గ్లూకోజ్) స్థాయులు పెరగడం. 80వ దశకానికి ముందు డయాబెటిస్ అనే సమస్య ఒకటి ఉందనే విషయం చాలామందికి తెలియదు. కాలక్రమేణా ఈ సమస్య 60 ఏండ్లు పైబడిన వారికి, బాగా డబ్బున్నవాళ్లలో మాత్రమే ఎక్కువగా కనిపించేది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఉరుకులు పరుగుల ఉద్యోగాలు తదితర కారణాలతో ప్రస్తుతం ఈ వ్యాధి వయసు, ఆర్థిక స్థాయి, లింగ భేదంతో సంబంధం లేకుండా అందరిలోనూ వస్తున్నది. పిల్లల్లో జువైనల్ డయాబెటిస్‌గా లేదా టైప్-1 డయాబెటిస్‌గాను, పెద్దల్లో ఎక్కువ శాతం టైప్-2 డయాబెటిస్ రూపంలో దాడి చేస్తుంది.

శాస్త్రీయంగా చూస్తే డయాబెటిస్ రావడానికి ప్రధాన కారణం క్లోమగ్రంథిలోని బీటా కణాలు అవసరమైనంత మోతాదులో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోవడం. లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సరిగా పనిచేయకపోవడం. వ్యాధి నిరోధక వ్యవస్థకు సంబంధించిన కారణం వల్ల చిన్నారుల్లో కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. బీటా కణాలు పనిచేయకపోవడం పిల్లల్లో అసలు ఇన్సులిన్ తయారు కాదు. అందువల్ల వీళ్లకు తప్పనిసరిగా ఇన్సులిన్ ఇంజెక్షన్లు అవసరం అవుతాయి. పెద్దవారిలో సర్వసాధారణంగా కనిపించేది రెండో రకం డయాబెటిస్. 90 శాతం మంది మధుమేహులు టైప్-2 ఉన్నవారే. జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల దీన్ని నియంత్రించవచ్చు. స్థూలకాయం ఉన్న కొందరు మహిళల్లో గర్భిణిగా ఉన్నప్పుడు కనిపించేది జెస్టేషనల్ డయాబెటిస్. ఇది తాత్కాలికమే అయినప్పటికీ దీర్ఘకాలంలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువ.

**ఎలా వెనక్కి పంపవచ్చు?**

టైప్-2 డయాబెటిస్ ఉన్న రోగుల్లో మాత్రమే రివర్సల్ డయాబెటిస్ సాధ్యపడుతుంది. అంటే వ్యాధిని వెనక్కి పంపవచ్చు. టైప్-1 వారిలో రివర్సల్ డయాబెటిస్ సాధ్యపడదు.

**ఎప్పుడు సాధ్యం?**

షుగర్ వ్యాధి వచ్చిన రెండు సంవత్సరాల్లోపు, లేదా ప్రీ డయాబెటిస్ దశలో రివర్సల్ డయాబెటిస్ సాధ్యమవుతుంది. అంటే వచ్చిన రోగాన్ని వెనక్కి పంపవచ్చు. ఈ రివర్సల్ డయాబెటిస్ అనేది గతంలో కూడా ఉన్నది. కాకపోతే అప్పుడు అందుబాటులో ఉన్న మందులతో అది పెద్దగా సాధ్యపడలేదు. ప్రాచుర్యంలోకి కూడా రాలేదు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ రివర్సల్ డయాబెటిస్‌పై దృష్టి పెట్టారు.





వైద్యరంగంలో వస్తున్న మార్పుల్లో భాగంగా ప్రస్తుతం ఊబకాయం కోసం కొత్త కొత్త మందులు అందుబాటులోకి వస్తున్నాయి. వీటి సాయంతో రివర్సల్ డయాబెటిస్ మంచి ఫలితాలు ఇస్తున్నది. జీవనశైలిలో మార్పులతోపాటు కొన్ని రకాల మందులతో రివర్సల్ డయాబెటిస్ సాధ్యపడుతుంది.

**సాధారణ చక్కెర స్థాయులు**

పరగడుపున (అల్పహారానికి ముందు) ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయులు 100 ఎంజీ/డీఎల్ కంటే తక్కువగా ఉండాలి.

భోజనం చేసిన రెండు గంటల్లోపు పోస్ట్ ప్రాండియల్ బ్లడ్ గ్లూకోజ్ స్థాయులు 140ఎంజీ/డీఎల్‌గా ఉండాలి.

**చికిత్సా పద్ధతి**


షుగర్ వ్యాధి వచ్చి, మందులు వాడుతున్న వారికి లేదా ప్రీ-డయాబెటిస్ రోగులకు రివర్సల్ డయాబెటిస్ చికిత్స అందించవచ్చు. అయితే ఇది అందరికీ సాధ్యపడదు. వ్యాధి వచ్చిన రెండేండ్ల లోపు వారిలో మాత్రమే మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఇక చికిత్స విధానంలోకి వెళ్తే షుగర్ వ్యాధిగ్రస్తులు డయాబెటిస్ మందులు వాడుతూనే వైద్యుల సూచన మేరకు ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు కూడా చేసుకోవాలి. అంతేకాకుండా వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. దీనివల్ల నెమ్మదిగా షుగర్ అదుపులోకి వస్తుంది. మొదటి నెలలోనే ఫలితాలు కనిపించడం మొదలవుతుంది. వీరికి మొదటి మూడు నెలల వరకు ప్రతినెలా షుగర్ పరీక్షలు చేస్తూ పర్యవేక్షించాలి. ఆ తర్వాత ప్రతి 3 నెలలకు ఒకసారి షుగర్ టెస్టు చేయాల్సి ఉంటుంది. అయితే వ్యాధి నియంత్రణలోకి వచ్చిన తర్వాత క్రమంగా మందుల మోతాదును తగ్గిస్తూ పోతారు. ఫాస్టింగ్ (పరగడుపున) బ్లడ్ గ్లూకోజ్ స్థాయులు 100ఎంజీ/డీఎల్ కంటే తక్కువగా, పోస్ట్ ప్రాండియల్ (తిన్న రెండు గంటల తర్వాత) బ్లడ్ గ్లూకోజ్ స్థాయులు 140ఎంజీ/డీఎల్, హెచ్‌బీఏ-1సి శాతం 5.7కంటే తక్కువగా వచ్చిన తర్వాత డయాబెటిస్ మందులను పూర్తిగా నిలిపివేస్తారు.

**మూడు నెలల తర్వాత..**

డయాబెటిస్ మందులు మానేసిన 3 నెలల తర్వాత కూడా ఫాసింగ్ బ్లడ్ షుగర్ స్థాయులు 100ఎంజీ/డీఎల్ కంటే తక్కువగా, పోస్ట్ ప్రాండియల్ బ్లడ్ గ్లూకోజ్ 140ఎంజీ/డీఎల్‌గాను, హెచ్‌బీఏ 1సి 5.7 శాతం కంటే తక్కువగా ఉంటే అప్పుడు రోగిని రివర్సల్ డయాబెటిస్ కింద పరిగణిస్తారు. అంటే షుగర్ వ్యాధి తగ్గినట్టుగా భావించవచ్చు. ప్రస్తుతం 10 మంది డయాబెటిస్ రోగులకు రివర్సల్ చికిత్స అందిస్తే అందులో ఆరుగురిలో వ్యాధి నియంత్రణలోకి రాగా ఇద్దరిలో రివర్సల్ డయాబెటిస్ ఫలితాలు వస్తున్నాయి. డైట్, బరువు, ఆహారపు అలవాట్లు మార్చుకుని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే రివర్సల్ డయాబెటిస్ సాధ్యమే! అంటే తాత్కాలికంగా షుగర్ తగ్గవచ్చు. ఈ సమయంలో షుగర్‌ను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. అయితే, మందులు వాడాల్సిన అవసరం లేదు. పాంక్రియా (క్లోమగ్రంథి) సామర్థ్యం అధికంగా ఉండటం వల్ల షుగర్ స్థాయులు తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**రీ-రివర్స్ డయాబెటిస్**

ఒక్కసారి వచ్చి, తగ్గిపోయిన తర్వాత మళ్లీ వచ్చే డయాబెటిస్‌ను రీ-రివర్స్ డయాబెటిస్ అంటారు. జీవనశైలి, ఆహారపు అలవాట్లు సరిగ్గా పాటించకపోతే అప్పుడు మళ్లీ డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంటుంది. అయితే రివర్సల్ డయాబెటిస్ ఫలించిన కొందరు రోగుల్లో ఆరు నెలలకే మళ్లీ రీ-రివర్స్ డయాబెటిస్ రావచ్చు. ఆరోగ్య నియమాలు తు.చ. తప్పకుండా పాటించే వారిలో కొన్ని సంవత్సరాల వరకు కూడా మళ్లీ డయాబెటిస్ రాకపోవచ్చు.




పాటించాల్సిన ఆహార నియమాలు

బాగా మరపట్టిన బియ్యంతో చేసిన అన్నం తినకూడదు.

బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ వంటి తెల్లటి పిండి పదార్థాలతో తయారుచేసిన వంటకాలకు దూరంగా ఉండాలి.

ఆలు, బీట్‌రూట్, క్యారెట్లు కూడా తీసుకోకూడదు.

బేకరీ పదార్థాలను అసలే తినకూడదు.

కాఫీ, టీలో చక్కెరను పూర్తిగా తగ్గించాలి.

జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి.

**కుటుంబ నేపథ్యం ఉన్నవారు..**

కుటుంబ నేపథ్యంలో డయాబెటిస్ బాధితులు ఉన్నవారు పై నియమాలు కచ్చితంగా పాటించాలి. ప్రతిరోజూ కనీసం 20 నిమిషాలు లేదా వారంలో 150 నిమిషాలు వాకింగ్ లేదా రన్నింగ్ వంటివి చేయాలి. తల్లిదండ్రులకు షుగర్ ఉంటే వారి పిల్లలు తమ బరువును అదుపులో ఉంచుకోవాలి. ముఖ్యంగా డైట్‌ను కంట్రోల్ చేస్తే షుగర్ వ్యాధి రాకుండా

## వెల్లుల్లి ఎక్కువైతే..



వెల్లుల్లితో దక్కే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో అని తెలుసు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. అయితే, మితం తప్పితే అమృతమైనా విషమే అన్నట్టు వెల్లుల్లిని కూడా మితంగానే వాడుకోవాలి. లేకుంటే ఆరోగ్యంపై దుష్ప్రభావాలు పడతాయి.


**జీర్ణ సమస్యలు**

వెల్లుల్లిలో ఫ్రక్టాన్స్ అనే మూలకాలు ఉంటాయి. ఇవి కొంతమందికి అరగవు. దీంతో వెల్లుల్లిని ఎక్కువగా తీసుకుంటే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి లాంటి సమస్యలు తలెత్తుతాయి. పొట్ట సమస్యలు ఉన్నవాళ్లను ఇవి మరింత ఇబ్బందిపెడతాయి. అంతేకాకుండా పొట్టలో

**ఆమ్లం పైకి**

రావడం (యాసిడ్ రిఫ్లక్స్) వల్ల గుండెలో మంటగా అనిపిస్తుంది.

పరిష్కారం: వెల్లుల్లిని అవసరమైనంత మేరకే తినాలి. పచ్చిగా తినేకంటే ఉడికించి తీసుకోవడం మంచిది.



**రక్తం పలుచన**

రక్తాన్ని పలుచన చేసే లక్షణాల గని వెల్లుల్లి. అలా ఇది గుండె కవాటాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మోతాదు మించితే మాత్రం.. రక్తస్రావానికి కారణమవుతుంది. వార్‌ఫారిన్, యాస్పిరిన్ లాంటి రక్తం పలుచన చేసే మందులు తీసుకునేవారికి ఇది మరింత చేటు చేస్తుంది. అలానే ఏదైనా సర్జరీకి సిద్ధమవుతున్న వారికి కూడా మంచిది కాదు.

పరిష్కారం: రక్తం పలుచన చేసే మందులు వాడుతున్నా, సర్జరీకి వెళ్తున్నా వైద్యుల సలహా మేరకే వెల్లుల్లిని తినాలి.

**దుర్వాసన (హెలిటోసిస్)**

వెల్లుల్లి వాడకంతో వచ్చే సాధారణమైన సమస్య నోటి దుర్వాసన. ఇది తిన్న తర్వాత కూడా చాలాసేపు ఉంటుంది. వెల్లుల్లిలో సల్ఫర్ మూలకాలు ఉంటాయి. జీర్ణం కాగానే ఇవి విడుదల అవుతాయి. అలా గాఢమైన వాసనకు దారితీస్తుంది. ఇది కొన్నిసార్లు ఇతరులకు అసౌకర్యంగా పరిణమిస్తుంది.

పరిష్కారం: వెల్లుల్లి తిన్న తర్వాత చక్కెర లేని చూయింగ్ గమ్ తినడం, నీళ్లు తాగడం, పార్స్లీ నమలడం చేయాలి. ఇవి నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. బ్రష్ చేసుకోవడం, మౌత్‌వాష్ వాడటం కూడా ఫలితాన్ని ఇస్తాయి.

**అలర్జీలు**

అతికొద్ది మంది మాత్రం వెల్లుల్లి అలర్జీ కలిగి ఉంటారు. చర్మంపై ఓ మోస్తరు దద్దుర్లు, శ్వాస తీసుకోవడం కష్టం కావడం, గొంతు వాపు లాంటివి ఈ అలర్జీల్లో ప్రధానంగా ఉంటాయి. ఉల్లిపాయలతో అలర్జీ ఉంటే గనుక వెల్లుల్లితో కూడా ఉన్నట్టే అని గుర్తుంచుకోవాలి.

పరిష్కారం: వెల్లుల్లి తిన్న వెంటనే ఏదైనా అలర్జీని గమనిస్తే తినడం ఆపేయాలి. వైద్య సహాయం తీసుకోవాలి.

**చర్మం మంట, బొబ్బలు**

చర్మానికి పచ్చి వెల్లుల్లిని నేరుగా అప్లయి చేస్తే మంటగా అనిపిస్తుంది. బొబ్బలెక్కుతుంది. గాఢమైన సల్ఫర్ మూలకాల వల్ల ఇలా జరుగుతుంది. ఫంగల్ ఇన్ఫెక్షన్ల చికిత్సలో వెల్లుల్లిని వాడతారు. కాకపోతే మోతాదు మించి మాత్రం వాడకూడదు. ఇలా చేస్తే బొబ్బలు, ఎర్రబడటం, మంట లాంటివి తలెత్తుతాయి.

పరిష్కారం: చర్మానికి వెల్లుల్లిని అప్లయి చేయాలనుకుంటే, దాన్ని ఏదైనా తైలంతో కలిపి

## రోజుకో ఆపిల్ తింటే..



'యాన్ ఆపిల్ ఎ డే కీప్స్ డాక్టర్ ఎవే' అన్నది ఆంగ్ల సామెత. రోజూ ఒక ఆపిల్ తింటే డాక్టర్ దగ్గరికి వెళ్లాల్సిన అవసరమే ఉండదు అని దీని అర్థం. ఇది ఎంత వరకూ నిజం అన్నది పోషకాహార నిపుణులే తేల్చి చెప్పాల్సిన విషయం. మరి వాళ్లేమంటున్నారో ఆ సంగతేంటో మనమూ చూద్దామా!

విటమిన్ సి మన రోగనిరోధక వ్యవస్థకు, కొలాజెన్ ఉత్పత్తికి ప్రధానమైన పోషకం. అది ఆపిల్ పండ్లలో పుష్కలంగా దొరుకుతుంది. రక్త ప్రసరణను నియంత్రించి, హృదయ ఆరోగ్యానికి సహకరించే పొటాషియం ఇందులో దండిగా ఉంటుంది. పండులోని పీచులు జీర్ణవ్యవస్థకు మేలు చేస్తాయి. ఆపిల్ తింటే కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. ఇది బరువు నియంత్రణకు సహకరిస్తుంది. ఈ పండులో ఉండే క్వెర్సెటిన్ లాంటి యాంటి ఆక్సిడెంట్లు గుండె జబ్బుల్ని, మధుమేహాన్ని, కొన్ని రకాల క్యాన్సర్లను నివారించేందుకు తోడ్పడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇవి ఇన్‌ఫ్లమేషన్‌ను నివారించి ఆస్థమా, సైనసైటిస్‌లాంటి శ్వాస కోశ సంబంధ వ్యాధుల నియంత్రణకూ పనికొస్తాయి.

శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి మెదడును కాపాడుకునేందుకూ ఆపిల్ పండు ఎంతగానో సాయపడుతుంది. పెక్టిన్ అనే ఒక రకం ఫైబర్ మలబద్ధకాన్ని నివారించేందుకు, ఎల్‌డీఎల్‌గా పిలిచే రక్తంలోని చెడు కొవ్వులను తగ్గించేందుకు ఉపయోగపడుతుంది. ఇందులోని ఇనుము, విటమిన్-సి ఒంట్లో సరిపడినంత రక్తం ఉండేలా చేస్తాయి. మనం సేపు పండుగా పిలిచే ఈ ఆపిల్ ఇన్ని రకాలుగా శరీరానికి మేలు చేస్తుందన్నమాట. కాబట్టి తాజాగా ఉండేలా చూసుకుని ఈ పండ్లను తింటూ, కాస్త ఆరోగ్యాన్ని కాపాడుకుంటే డాక్టర్‌తో అవసరమే రాదని అర్థమన్నమాట!

## మట్టి పాత్రలు మన్నికగా..!






వంట చేయడానికి మట్టి పాత్రలు ఉపయోగించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. మట్టితో తయారు చేసిన పాత్రలు, కుండల మీద సన్నని రంధ్రాలు ఉంటాయి. వీటివల్ల ఆహారం నెమ్మదిగా ఉడుకుతుంది. దీంతో ఆహారంలోని పోషకాలు ఆవిరి కాకుండా ఉంటాయి. అంతేకాదు మట్టి పాత్రల్లో వండేటప్పుడు నూనె ఎక్కువగా అవసరం ఉండదు. ఇలా ఎన్నో ప్రయోజనాలను అందించే మట్టి పాత్రలు చాలాకాలం మన్నికగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వాటి గురించి తెలుసుకుందాం. ముందుగా మట్టి పాత్రను రాత్రంతా నీళ్లలో నానబెట్టాలి. దీనివల్ల పాత్ర మీద ఉండే సన్నని రంధ్రాలు తేమను నింపుకుంటాయి. దీంతో మట్టి పాత్రను వేడి చేసినప్పుడు దానిమీద పగుళ్లు రావు.

మట్టి పాత్రలో నీటిని నింపి స్టవ్ మీద పెట్టి చిన్న మంట మీద కొద్దిగా వేడి చేయాలి. తరవాత ఈ నీటిని పారబోసి పాత్రను వంటకు వాడుకుంటే చాలాకాలం మన్నికగా ఉంటుంది.మట్టి పాత్రలను పెద్ద మంట మీద పెట్టకూడదు. అలా పెడితే అవి ఎక్కువగా వేడెక్కి పగిలిపోతాయి. మంట ఎప్పుడూ మధ్య స్థాయి లేదా చిన్నగా ఉండాలి.

# స్టాక్ మార్కెట్‌లో లాభాల జోష్.. 899 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్






**న్యూఢిల్లీ-నవభూమి:** భారత స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. వరుసగా నాలుగో రోజు లాభాలను నమోదు చేశాయి. బ్యాంకింగ్, ఆటో, ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు కనిపించాయి. ట్రంప్ సుంకాల ఆందోళనలు ఓ వైపు ఉన్నా.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఈ ఏడాది వడ్డీ రేట్లలో కోత విధించే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో మార్కెట్లలో ర్యాలీ కొనసాగింది. గురువారం ఉదయం లాభాల్లో మొదలైన మార్కెట్లు ఏ దశలోనూ వెనక్కి తగ్గలేదు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్75,917.11 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 460 పాయింట్లకుపైగా పెరిగింది. ఇంట్రాడేలో 75,684.58 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,456.25 పాయింట్లకు చేరి.. చాలారోజుల తర్వాత మరోసారి 76వేల మార్క్‌ను దాటింది. చివరకు 899.02 పాయింట్ల లాభంతో 76,348.06 వద్ద ముగిసింది. నిఫ్టీ 283.05 పాయింట్ల లాభంతో 23,190.65 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 2,296 షేర్లు లాభపడగా.. మరో 1,554 షేర్లు పతనమయ్యాయి. మెటల్, మీడియా, ఐటీ, ఎఫ్‌ఎంసిజి, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ, టెలికాం వంటి అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం పెరిగాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఆటో, బీపీసీఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్ నష్టపోయాయి.

# వాహన ధరలకు మళ్లీ రెక్కలు..

### ఆ జాబితాలో హ్యుందా య్, హెూండా




**న్యూఢిల్లీ-నవభూమి:** వాహన ధరలకు మళ్లీ రెక్కలువచ్చాయి. మరో రెండు సంస్థలు తమ వాహన ధరలను పెంచబోతున్నట్లు తాజాగా ప్రకటించాయి. ఇప్పటికే పలు ఆటోమొబైల్ సంస్థలు వాహన ధరలు పెంచుతున్నట్లు ప్రకటించగా..తాజాగా ఈ జాబితాలోకి హ్యుందా య్, హెూండాలు కూడా చేరాయి. ఏప్రిల్ నుంచి ఈ కొత్త ధరలు అమలులోకి రానున్నట్లు పేర్కొన్నాయి.

ఉత్పత్తి వ్యయం అధికం కావడంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వస్తున్నదని ఇరు సంస్థలు ప్రకటించాయి. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్ ఇండియా తన వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు మరింత ప్రియంకానున్నాయి. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు కమోడిటీ ధరలు, నిర్వహణ ఖర్చులు అధికం కావడంతో సంస్థపై పడుతున్న భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. జనవరి నెలలో వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సంస్థ రూ.5.98 లక్షల నుంచి రూ.46.3 లక్షల లోపు ధర కలిగిన పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది. మరోవైపు, హెూండా కార్స్ ఇండియా కూడా ధరలను సవరిస్తున్నట్లు తెలిపింది.

# ఏప్రిల్ 1 నుంచి రానున్న మార్పులివే...



**న్యూఢిల్లీ-నవభూమి:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో మధ్య తరగతి వారికి ఆదాయపు పన్నులో భారీ ఉపశమనంతో పాటు అనేక నియమాలలో కీలక మార్పులు చేశారు. ఇవి ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి.. అంటే 2025, ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. ఈ మార్పులో పన్ను మినహాయింపు తోపాటు మూలం పన్ను వసూలు కోసం కొత్త నియమాలు సైతం ఉన్నాయి.

**వృద్ధులు,ఇంటి యజమానులకు పెద్ద ఉపశమనం**

సీనియర్ సిటిజన్లకు టీడీఎస్ తగ్గింపును రెట్టింపు చేసింది. గతంలో ఇది రూ. 50 వేలుగా ఉండేది. ప్రస్తుతం అది రూ. లక్షకు చేరింది. ప్రస్తుతం ఇది గొప్ప ఉపశమనంగా మారింది. అదే సమయంలో..ఇంటి యజమానులకు సైతం పెద్ద ఉపశమనం లభించింది. అదేమంటే..అద్దె ఆదాయంపై TDS మినహాయింపు పరిమితిని ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 2.4 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంచారు.

విదేశాల నుంచి లావాదేవీలు చేసే వారికి RBI సరళీకృత రెమిటెన్స్ పథకానికి తగ్గింపు పరిమితిని కూడా పెంచారు. గతంలో విదేశాల నుంచి జరిగే లావాదేవీలపై టీసీఎస్‌ను రూ.7 లక్షలకు తగ్గించే వారు, అయితే ప్రస్తుతం దానిని రూ.10 లక్షలకు పెంచారు.నిర్దిష్ట ఆర్థిక సంస్థల నుంచి విద్యా రుణంపై మినహాయింపు తొలగించారు. గతంలో రూ.7లక్షల కంటే ఎక్కువ విద్యా రుణాలపై 0.5 TCS తగ్గించబడేది, అయితే రూ.7 లక్షల కంటే ఎక్కువ విద్యా లావాదేవీలపై 5CS% తగ్గించబడింది.

**డివిడెండ్, మ్యూచువల్ ఫండ్ ఆదాయాలపై పరిమితి**

డివిడెండ్ ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.5,000 నుంచి రూ.10,000కి పెంచారు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల నుంచి వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని కూడా ఆర్థిక సంవత్సరానికి రూ.5,000 నుంచి రూ.10,000కి పెంచారు. ఇది కాకుండా..బహుమతికి TDSను రూ.10,000కు పెంచారు.

గ్యాస్ ధర..చమురు కంపెనీలు ప్రతి నెల మొదటి తేదీన LPG ధరలను సమీక్షిస్తాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1వ తేదీ తెల్లవారుజామున సిలిండర్ ధరలలో మార్పులు సంభవించే అవకాశముంది.

# ఉలిక్కి పడేలా చేస్తున్న బంగారం, వెండి ధరలు.. రోజు రోజుకూ..

**న్యూఢిల్లీ-నవభూమి:** బుధవారం జీవిత కాల గరిష్ఠానికి చేరిన బంగారం ధర గురువారం (20-03-2025) రోజు స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో నిన్న 10 గ్రాముల గోల్డ్ ధర ఏకంగా రూ.90 వేలకు పెరిగి కొనుగోలు దారులకు భారీ షాక్ ఇచ్చింది. అయితే ఇవాళ ఉదయం 06:30 గంటల సమయానికి దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.88,660 ఉండగా.. 22 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.81,272గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.88,820 కాగా.. 22 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.81,418గా ఉంది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.88,960 చేరుకోగా.. 22 క్యారెట్ల తులం పసిడి రేటు రూ.81,547గా ఉంది.

బంగారం ధరలు ఇవాళ స్వల్పంగా తగ్గినప్పటికీ గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది. అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత పసిడి ధర ఉట్టెక్కింది. ఆయన తీసుకుంటున్న వరస సంచలన నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు బెంబేలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మదుపరులంతా గోల్డ్‌ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. తాజాగా ట్రంప్ తీసుకున్న మరో నిర్ణయం బంగారానికి డిమాండ్ భారీగా పెంచింది. దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచారు. దీంతో పెట్టుబడుదారులంతా ఒక్కసారిగా పసిడి వైపు మొగ్గు చూపడంతో రేటు అమాంతం పెరిగిపోయింది.దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా- రూ.81,308, రూ.88,700
చెన్నై- రూ.81,648, రూ.89,070
బెంగళూరు- రూ.81,483, రూ.88,890
పుణె- రూ.81,418, రూ.88,820
అహ్మదాబాద్- రూ.81,519, రూ.88,930
భోపాల్- రూ.81,501, రూ.88,910
కోయంబత్తూర్- రూ.81,648, రూ.89,070
పట్నా- రూ.81,373, రూ.88,770
సూరత్- రూ.81,519, రూ.88,930



# ఇది భాగస్వాముల ఎంగేజ్‌మెంట్ కోసం ప్రధాన కార్యక్రమంగా, హైదరాబాద్‌కు 'సంవాద్'ను తీసుకువచ్చిన పీబీ పార్ట్‌నర్స్.



**న్యూఢిల్లీ-నవభూమి:** పాలసీబజార్ పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్‌విభాగానికి చెందిన పీబీ పార్ట్‌నర్స్ ఇటీవల హైదరాబాద్‌లో సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇది ముక్త చర్చలు, సహకార నిబద్ధతకు ఏజెంట్ భాగస్వాములు మరియు ఉద్యోగుల మధ్య అర్థవంతమైన సంబంధాలను పెంపొందించేందుకు రూపొందించిన కార్యక్రమం. దీని ద్వారా సంబంధాలను మెరుగుపరచడం, సేవా నైపుణ్యాన్ని బలోపేతం, సమిష్టి విజయాన్ని సాధించడంలో పీబీ పార్ట్‌నర్స్ అంకితభావంతో కూడిన నిబద్ధతను చాటి చెబుతుంది. హైదరాబాద్‌లో అన్ని వ్యాపార విభాగాల నుంచి సుమారు 60 మంది టాప్ ఏజెంట్ భాగస్వాములు, ఉద్యోగుల అద్భుతమైన సమావేశాన్ని సంవాద్ సాధ్యం చేసింది. ఈ కార్యక్రమంలో పీబీ పార్ట్‌నర్స్ సహ వ్యవస్థాపకుడు ధ్రువ్ సరిన్, ఆరోగ్య బీమా జాతీయ అమ్మకాల అధిపతి నీరజ్ అధాన, మోటార్ బీమా జాతీయ అమ్మకాల అధిపతి అమిత్ భడోరియా, కమర్షియల్ లైన్స్ ఇన్సూరెన్స్ జాతీయ అమ్మకాల అధిపతి రోహితాశ్వ మిశ్రా మరియు పీబీ పార్ట్‌నర్స్ జీవిత బీమా సేల్స్ అసోసియేట్ డైరెక్టర్ రాహుల్ మహేష్ మిశ్రా వంటి వ్యాపార నాయకులు సదస్సులో పాల్గొన్నారు.సంవాద్ కార్యక్రమంలో భారతదేశం వ్యాప్తంగా కీలకమైన వ్యాపార ప్రదేశాలను ధృవ్ సరిన్ కవర్ చేశారు. వాటాదారులతో నేరుగా కలిసి, సంస్థ వారి విలువైన అభిప్రాయాలను చేర్చడం ద్వారా అభివృద్ధి చెందుతూనే ఉండేలా చూసుకున్నారు. హైదరాబాద్ సదస్సులో ఏజెంట్ భాగస్వాములు విలువైన అభిప్రాయాన్ని పంచుకోవడం, వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ఆచరణాత్మక పరిష్కారాలను అన్వేషించడం, ఉమ్మడి లక్ష్యాల గురించి మెరుగైన చర్చలను చేశారు. "హైదరాబాద్‌లో నిర్వహించిన సంవాద్ కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించింది. ప్రతి ఏజెంట్ భాగస్వామి తన స్వరాన్ని వినిపించేందుకు, ముఖ్యమైన సహకారాన్ని అందిస్తున్న మా నిబద్ధతను ప్రతిబింబించే చొరవ ఇది. ఈ చొరవ మా ఆవిష్కరణను, శ్రేష్ఠత ప్రయాణంలో ఒక ముందడుగు. దేశవ్యాప్తంగా ఉన్న మా ఏజెంట్ భాగస్వాములు, ఉద్యోగులతో అనుసంధానం కావడం ద్వారా, పరస్పర వృద్ధిని, విజయాన్ని కొనసాగిస్తూనే, వారి అవసరాలకు అనుగుణంగా పరిష్కారాలను రూపొందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని పీబీ పార్ట్‌నర్స్ సహ వ్యవస్థాపకుడు ధ్రువ్ సరిన్ పేర్కొన్నారు.బ్రాండ్ నాయకత్వ బృందం ఇటీవలి చొరవలపై అప్‌డేట్లను అందించేందుకు, వినూత్న ఉత్పత్తులు మరియు క్రాస్-సెల్ సేవల పరిచయంతో సహా భవిష్యత్తు కోసం ప్రణాళికలను ఆవిష్కరిం చేందుకు కూడా ఈ సదస్సును సంస్థ వినియోగిం చుకుంది. ఈ అప్‌డేట్‌లు ఏజెంట్ భాగస్వాములను శక్తివంతం చేయడం, స్థిరమైన వృద్ధిని నడిపించడంలో పీబీ పార్ట్‌నర్స్ నిబద్ధతను మరింత బలోపేతం చేస్తా యి.పీబీ పార్ట్‌నర్స్ తన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసుకో వడం వాటాదారుల ఎంగేజ్‌మెంట్‌ను మరిం తగా పెంచుకోవడం కొనసాగిస్తుండటంతో, ఏజెంట్ భాగస్వాములను శక్తివంతం చేసేందుకు మరియు పరిశ్రమలో మార్పు ను ముందుకు తోడ్కొని వెళ్లేందుకు సంవాద్ వంటి కార్యక్రమాలను రూపొందించడానికి కంపెనీ కట్టుబడి ఉంది.

# మ్యూచువల్ ఫండ్ ఎంపికకోసం అధునాతన టూల్: CRISPను ఆవిష్కరించిన ఫోన్‌పే వెల్త్




**న్యూఢిల్లీ-నవభూమి::** మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్‌లో తెలివైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడే ప్రత్యేక టూల్ అయిన %CRISP%ను లాంచ్ చేశామని ఫోన్‌పే వెల్త్ నేడు ప్రకటించింది. మ్యూచువల్ ఫండ్‌ను ఇన్వెస్టర్ ఎంపిక చేసేటప్పుడు, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించి, సరైన నిర్ణయం తీసుకోవడంలో ఈ టూల్ ఉపయోగపడుతుందని ఫోన్‌పే వెల్త్ తెలిపింది. భారతదేశంలో డిసెంబర్ 31, 2019 నాటికి 2 కోట్ల మంది మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లు ఉండగా, డిసెంబర్ 31, 2024 నాటికి వారి సంఖ్య 5.3 కోట్లకు (సోర్స్: %ాంవీఖీ×%) చేరింది, అయితే సరైన ఫండ్‌లను ఎంచుకోవడమనేది ఇప్పటికీ చాలా మంది ఇన్వెస్టర్లకు ఒక ముఖ్యమైన సవాలుగా నిలుస్తోంది. ఈ తరుణంలో వచ్చిన ఈ స్పెషల్ టూల్ ఇన్వెస్టర్ల సమస్యకు పరిష్కారం చూపనుంది. %CRISP% (కన్సిస్టెన్సీ (స్థిరత్వం), రిస్క్ (ఆర్థిక నష్టం), ఇన్వెస్ట్‌మెంట్ స్టైల్ (ఇన్వెస్ట్ చేసే విధానం) ఆఫ్ ది పోర్ట్‌ఫోలియో) టూల్ అనేది, ఏదైనా ఫండ్‌ను ఎంపిక చేసేటప్పుడు, ఆ ఫండ్ గతంలో ఇచ్చిన రాబడిపై మాత్రమే ఇన్వెస్టర్లు ఆధారపడకుండా, అంతకుమించిన పూర్తి సమాచారాన్ని ఇస్తూ, క్లిష్టమైన సమస్యకు సమగ్రమైన పరిష్కారాన్ని అందించి వారికి సహాయపడుతుంది. రిటైల్ ఇన్వెస్టర్లు, ముఖ్యంగా వెల్త్‌టెక్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఇన్వెస్ట్ చేసే వారు, తాము ఇన్వెస్ట్ చేయాలనుకున్న ఫండ్‌ను ఎంచుకునేటప్పుడు, అది నిర్దిష్ట కాలవ్యవధిలో ఎంత బాగా పెర్ఫామ్ చేసిందన్న దానిపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఇది ఇన్వెస్టర్లు తరచుగా ఇన్వెస్ట్‌మెంట్ ఎంపికలో తప్పులు చేసేందుకు కారణమవుతోంది. అయితే, CRISP అనేది మ్యూచువల్ ఫండ్ల పనితీరు, రిస్క్, అలాగే పోర్ట్‌ఫోలియో డేటాను యాక్షనబుల్ ఇన్‌సైట్‌లుగా (భవిష్యత్తులో పనితీరు, ఫలితాలను ప్రభావం చేసే కారకాలు) మార్చి చూపడం ద్వారా ఇన్వెస్ట్‌మెంట్ నిర్ణయాలను సులభతరం చేస్తుంది."మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడంపై ఆ ఇండస్ట్రీ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలతో పాటు వెల్త్‌టెక్ ప్లాట్‌ఫామ్‌ల రూపంలో మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ ప్రజలందరికీ సమానంగా అందుబాటులోకి రావడం వల్ల మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. ఫోన్‌పే వెల్త్‌లో CRISP వంటి వినూత్న టూల్స్‌ను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, మా ప్లాట్‌ఫామ్‌లో ఇన్వెస్ట్ చేస్తున్న వాళ్లకు సహకారం అందించడంపై మేము దృష్టి పెడుతున్నాము. ఇన్వెస్టర్లు ప్రధాన పెట్టుబడి సూత్రాలను తెలుసుకుని, పాటించడానికి, అలాగే వారి సంపద సృష్టి ప్రయాణాన్ని సరైన ఆలోచనతో ముందుకు కొనసాగించడానికి సహాయపడే పరిశోధన, టెక్నాలజీ ఆధారిత సొల్యూషన్లను డెవలప్ చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని షేర్.మార్కెట్ (ఫోన్‌పే వెల్త్) ఇన్వెస్ట్‌మెంట్ ప్రొడక్ట్‌ల అధిపతి నీలేష్ డి నాయక్ అన్నారు. CRISP ఫ్రేమ్‌వర్క్ కింది పారామీటర్ల ఆధారంగా ఫండ్‌లను అంచనా వేస్తుంది:పనితీరులో స్థిరత్వం: ఏదైనా ఫండ్‌ను, దానికి సమాన స్థాయిలో ఉన్న గ్రూపులోని ఫండ్‌లతో పోల్చి చూసినప్పుడు, గత ఐదు సంవత్సరాల కాలంలో ఆ ఫండ్ సాధించిన వృద్ధి ఆధారంగా దాని పనితీరులో స్థిరత్వాన్ని CRISP అంచనా వేస్తుంది, దీని ప్రకారం "అధిక," "మధ్యస్థ," లేదా "తక్కువ" స్కోర్‌ను కేటాయిస్తుంది. ఈ విధానం వల్ల అప్పుడప్పుడు పెర్ఫామ్ చేసే లేదా అనూహ్యమైన పనితీరును ప్రదర్శించే ఫండ్‌లకు బదులుగా, స్థిరంగా, మెరుగైన పనితీరు కనబరిచిన ఫండ్‌లను సులభంగా గుర్తించడానికి వీలవుతుంది.

# మీ కలల సాకారం కోసం ప్లాన్ చేసుకోవడానికి చోటి సిప్‌ని ప్రారంభించిన కోటక్ మ్యూచువల్ ఫండ్

**ముంబై-నవభూమి:** కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ ("కె.ఎం.ఎ. ఎం.సి." "కోటక్ మ్యూచువల్ ఫండ్") ఈరోజు "చోటీ సిప్" సౌకర్యాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్ యొక్క అన్ని అర్హత కలిగిన పథకాలకు చోటీ సిప్ అందుబాటులో ఉంటుందిలి. సెబీ మరియు ఎ.ఎం.ఎఫ్.ఐ. ఇటీవల చోటీ సిప్ (స్మాల్ టికెట్ సిప్) ను ప్రవేశపెట్టాయి, ఇది మరింత మంది భారతీయులను సంపద సృష్టి ప్రయాణంలోకి తీసుకురావడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. కె.ఎం.ఎ.ఎం.సి. మేనేజింగ్ డైరెక్టర్ నీలేష్ షా మాట్లాడుతూ, "భారతదేశ జనాభాలో దాదాపు 5.4 కోట్ల మంది ప్రత్యేక పెట్టుబడిదారులు మాత్రమే మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు - ఇది చొచ్చుకుపోవడానికి భారీ, ఉపయోగించబడని అవకాశాన్ని వదిలివేస్తుంది మరియు భారతీయ పొదుపుదారులను ఆర్థిక స్వేచ్ఛకు దగ్గరగా తీసుకువస్తుంది. కొత్త పెట్టుబడిదారులను తీసుకురావడానికి మరియు వారి మ్యూచువల్ ఫండ్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలు (సిప్ లు) ఒక అద్భుతమైన మార్గం. చోటి సిప్ ప్రారంభంతో, ఒక కొత్త పెట్టుబడిదారుడు కనీసం రూ. 250తో వారి సంపద సృష్టి ప్రయాణాన్ని ప్రారంభించవచ్చు. దీనిని మనం 'చోటి రకం - బడా కదం' (స్వల్ప పెట్టుబడి -పెద్ద అడుగు) అని పిలవవచ్చు" అని అన్నారు. ఈ చొరవ కొత్త పెట్టుబడిదారులు సిప్ ద్వారా కనిష్ఠంగా రూ. 250 తో పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. "చోటీ సిప్" (చిన్న సిస్ట మాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటంటే, ప్రవేశ అడ్డంకిని తగ్గిం చడం ద్వారా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడు లను అనేక మంది వినియోగ దారులకు, ముఖ్యంగా మొదటిసారి పెట్టుబడ దారులకు మరింత అందుబాటులోకి తీసుకురావడం. పెట్టుబడి దారుడు ఇదివరకు, పరిశ్రమ స్థాయిలో ఏవైనా మ్యూచువల్ ఫండ్లల్లో (సిప్ లేదా లంప్సమ్) పెట్టుబడి పెట్టి ఉండకూడదు. పెట్టుబడిదారుడు గ్రోత్ ఆప్షన్‌లో పెట్టుబడి పెట్టాలి మరియు నెలవారీగా కనీసం 60 వాయిదాలకు కట్టుబడి ఉండాలి. వాయిదాల చెల్లింపు ఎన్.ఎ.సి. హెచ్. లేదా యు.పి.ఐ. ఆటో-పే ద్వారా మాత్రమే చేయాలి.ఈ ప్లాన్ తమకు అనుకూ లంగా ఉందో లేదో అనే సందేహం ఉంటే పెట్టుబడిదారులు తమ ఆర్థిక నిపుణులను పన్ను సలహాదారులను సంప్రదించాలి. కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (కె.ఎం.ఎ. ఎం.సి.) ఎటువంటి రాబడి/భవిష్యత్ రాబడికి హామీ ఇవ్వదు లేదా వాగ్దానం చేయదు.

# జీసీసీ ఉద్యోగులకు జీతాల జోష్



**ముంబై:-నవభూమి:** వచ్చే ఏడాది కాలంలో దేశంలోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో (జీసీసీ) వేతనాలు 9.8 శాతం మేర పెరగవచ్చని డిజిటల్ నైపుణ్య పరిష్కారాల సంస్థ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ తాజా నివేదిక అంచనా వేసింది. ఉద్యోగుల వేతనాలు, వృద్ధిలో జీసీసీలు సంప్రదాయ ఐటీ కంపెనీలను మించిపోయాయని పేర్కొంది. 2030 వరకు జీసీసీల రంగం వేతనాల్లో 9-12 శాతం సంచిత వృద్ధిని నమోదు చేయనుందని అంచనా వేసింది. "ప్రపంచవ్యాప్త జీసీసీల్లో 55 శాతానికి పైగా భారత్‌లోనే ఉన్నాయి. 2030 నాటికి జీసీసీల మార్కెట్ సైజు 11,000 కోట్ల డాలర్లకు చేరవచ్చని అంచనా. క్రియాశీలత, వ్యయ దక్షత, భారీ సంఖ్యలో నిపుణులను కోరుకునే సంస్థలకిప్పుడు జీసీసీలు కీలక కేంద్రాలుగా మారాయి. జీసీసీలు వేగంగా వృద్ధి చెందుతుండటంతో వాటిల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన వారు ఇదివరకంటే అధిక వేతన పెంపు డిమాండ్ చేయగలుగుతున్నారు" అని ఎన్ఎల్‌బీ సర్వీసెస్ సీఈఓ సచిన్ అలుగ్ అన్నారు. దేశంలోని 6 నగరాల్లోని 10 రంగాలకు చెందిన 207 జీసీసీల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను రూపొందించినట్లు తెలిపింది.హైదరాబాద్, ముంబైలోని జీసీసీలు అధిక జీతాలు చెల్లిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ సాఫ్ట్‌వేర్ అండ్ కన్సల్టింగ్, బ్యాంకింగ్/ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల జీసీసీలు భారీ జీతాలు ఆఫర్ చేస్తున్నాయి. ఢిల్లీ/ఎన్‌సీఆర్, బెంగళూరులో బలమైన పోటీతత్వం కనబరిచాయి. కాగా, టెలికాం, ఇంటర్నెట్ సేవల విభాగాల్లో సమానత్వం కనిపించింది. కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్), క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ నైపుణ్య రంగాల్లో డిమాండ్ కారణంగా జూనియర్, మధ్య స్థాయి సిబ్బంది వేతనాలు అధికంగా వృద్ధి చెందనున్నాయి. కంపెనీలు నాయకత్వ పదవుల్లో వ్యయ దక్షతకు ప్రాధాన్యం ఇస్తున్న కారణంగా సీనియర్ స్థాయి ఉద్యోగుల వేతనాలు మాత్రం స్వల్పంగా వృద్ధి చెందనున్నాయి.జీసీసీలు ప్రత్యేక నైపుణ్యాలకు ప్రాధాన్యమిస్తున్నా యి. అది వేతన చెల్లింపుల్లోనూ ప్రతిబింబిస్తుంది. ఏఐ, ఎంఎల్, డేటా సైన్స్ నిపుణులు సంప్రదాయ ఐటీ నిపుణుల కంటే 30-50 శాతం అధికంగా వేతనం అందుకుంటున్నారు. జనరేటివ్ ఏఐ, హైబ్రిడ్ క్లౌడ్ వినియోగం పెరగడంతో క్లౌడ్ ఆర్కిటెక్ట్‌లు, ప్రొడక్ట్ డిజైనర్లకు భారీ జీతాలు లభిస్తున్నాయి.నాలుగో తరం పారిశ్రామిక రంగాల్లో ఫౌండేషనల్ డిజిటల్ అండ్ ఆటోమేషన్ ఇంజనీర్లకు మిగతా వారికంటే 20-50 శాతం అధిక వేతనం లభిస్తోంది. కాగా, కంపెనీల్లో డేటా భద్రత కీలకంగా మారుతున్న తరుణంలో సైబర్ సెక్యూరిటీ నిపుణుల జీతం రెండంకెల్లో వృద్ధి చెందనుంది.జీసీసీలు కేవలం ఐటీ సేవల రంగానికే పరిమితం కావడం లేదు. ప్రస్తుతం ఆర్థిక సేవల రంగానికి చెందిన జీసీసీలు ముందంజలో ఉన్నాయి. వీటిల్లో ఎంట్రీ లెవెల్ ఉద్యోగుల వార్షిక వేతనం రూ.6-12 లక్షల స్థాయిలో ఉంటోంది. మధ్య స్థాయి ఉద్యోగులు రూ.18-35 లక్షలు, సీనియర్ అధికారులు రూ.45-90 లక్షల వార్షిక జీతం అందుకుంటున్నారు. ప్రతిభ కలిగిన వారిని కాపాడుకోవడంతోపాటు నాయకుల అభివృద్ధిపై జీసీసీలు గట్టిగా దృష్టిసారించాయనడానికి ఇది నిదర్శనం.


# ఉక్కు దిగుమతులపై 12% సుంకం!



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు విదేశాల నుంచి దిగుమతయ్యే కొన్ని స్టీల్ ఉత్పత్తులపై 200 రోజులపాటు 12 శాతం తాత్కాలిక రక్షణ సుంకం విధించాలని కేంద్ర వాణిజ్య శాఖకు చెందిన దర్యాప్తు విభాగం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస (డీజీటీఆర్) సిఫారసు చేసింది. పలు పరిశ్రమల్లో ఉపయోగించే నాన్ అల్లాయ్, అల్లాయ్ స్టీల్ ఫ్లాట్ ఉత్పత్తుల దిగుమతులు ఒక్కసారిగా పెరగడంతో ఇండియన్ స్టీల్ అసోసియేషన్ చేసిన ఫిర్యాదు మేరకు గత ఏడాది డిసెంబరులో డీజీటీఆర్ దర్యా ప్తు ప్రారంభించింది. ఈ ఉత్పత్తుల దిగుమతు లు ఆకస్మికంగా, వేగం గా పెరిగాయని, ఇది దేశీయ స్టీల్ తయారీదారులకు నష్టం చేకూర్చే ప్రమాదం ఉందని డీజీటీఆర్ ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

దేశీయ సంస్థల ప్రయోజనాలను కాపాడేందుకు విదేశాల నుంచి దిగుమతి అవుతున్న స్టీల్ ఉత్పత్తులపై 12 శాతం సుంకం విధించాలని ఈనెల 18న జారీ చేసిన నోటిఫికేషన్‌లో డీజీటీఆర్ సిఫారసు చేసింది. ఈ ప్రతిపాదనపై కేంద్ర ఆర్థిక శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది.స్టీల్ స్టాక్స్ జూమ్: ఈ ప్రతిపాదనతో బుధవారం స్టీల్ రంగ కంపెనీల షేర్లు భారీగా పుంజుకున్నాయి. ఎన్ఎండీసీ షేరు ఏకంగా 6.88 శాతం ఎగబాకింది. సెయిల్ 3.99 శాతం, టాటా స్టీల్ 2.52 శాతం, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ 1.33 శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 1.15 శాతం, జిందాల్ స్టీల్ అండ్ పవర్ 0.25 శాతం పెరిగాయి.

# జీఆర్‌టీ జువెలర్స్ 'స్వర్ణ ఉగాది'




**హైదరాబాద్:నవభూమి:** స్వరాభరణాల రిటైలింగ్ దిగ్గజం జీఆర్‌టీ జువెలర్స్ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని "స్వర్ణ ఉగాది" ప్రచారం చేపట్టింది. ఇందులో భాగంగా కంపెనీ తమ కస్టమర్లకు పలు ఆఫర్లు ప్రకటించింది. బంగారు ఆభరణాల కొనుగోలుపై గ్రాముకు రూ.50 తగ్గింపు ఇవ్వడంతో పాటు పాత బంగారం మార్పిడిపై గ్రాముకు రూ.75 అదనపు ప్రయోజనం కల్పిస్తోంది. అలాగే వజ్రాల కొనుగోలుపై (సాలిటైర్స్ మినహా) 10 శాతం తగ్గింపు, వెండి వస్తువుల మేకింగ్ చార్జీలపై 25 శాతం తగ్గింపు, వెండి ఆభరణాల ఎంఆర్‌పీపై 10 శాతం తగ్గింపు ప్రకటించింది.

# యూపీఐ లావాదేవీల ప్రోత్సాహానికి ప్రత్యేక పథకం




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో యూపీఐ లావాదేవీల ప్రోత్సాహానికి రూ.1500 కోట్ల విలువ గల ఒక పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దీని కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు దారుడు వ్యాపారికి చెల్లించే రూ.2,000 లోపు మొత్తంపై మర్చంట్ డిస్కౌంట్ రేట్‌ను (ఎండీఆర్) కేంద్రమే భరిస్తుంది. వ్యక్తిగత కొనుగోలుదారులు, వ్యాపారుల మధ్య (పీ2ఎం) తక్కువ విలువ గల భీమ్-యూపీఐ లావాదేవీలను ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యమని కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. 2014 ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు జరిగే రూ.2,000 లోపు విలువ గల పీ2ఎం యూపీఐ లావాదేవీలకు మాత్రమే ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు.

# అమెరికాలో వడ్డీరేట్లు యథాతథం




**వాషింగ్టన్:నవభూమి:** కీలక వడ్డీరేట్లను 4.25-4.5న వద్దే యథాతథంగా కొనసాగించాలని అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడ్ రిజర్వు నిర్ణయించింది. బ్యాంకు చైర్మన్ జెరోం పోవెల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆర్థిక పరిస్థితులు విషమిస్తే ఈ సంవత్సరం రెండు విడతలుగా వడ్డీరేట్ల కోత ఉండే అవకాశం ఉందని స్పష్టమైన సంకేతాలిచ్చింది. ట్రంప్ వాణిజ్య సుంకాల నేపథ్యంలో తలెత్తే పరిస్థితులపై స్పష్టత ఏర్పడే వరకు వడ్డీరేట్ల తగ్గింప జోలికి పోకపోవడమే మంచిదని ఫెడ్ రిజర్వు నిర్ణయించినట్టు భావిస్తున్నారు.





## ఇలా అయితే.. పదేళ్లలో ప్రపంచం అంతం: నితీశ్ కుమార్

**పాట్నా-నవభూమి:** బీహార్ సీఎం నితీశ్ కుమార్ మరోసారి తన సహనాన్ని కోల్పోయారు. ఆర్జేడీ ఎమ్మెల్యే అసెంబ్లీలో మొబైల్ ఫోన్ వాడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే పదేళ్లలో ప్రపంచం అంతం అవుతుందని అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. గురువారం అసెంబ్లీలో ఆర్జేడీ ఎమ్మెల్యే కుమార్ కృష్ణ మోహన్ మొబైల్ ఫోన్ వినియోగించడాన్ని సీఎం నితీశ్ కుమార్ గమనించారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

కాగా, అసెంబ్లీలో మొబైల్ ఫోన్లను నిషేధించిన విషయాన్ని నితీశ్ కుమార్ గుర్తు చేశారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని స్పీకర్‌ను ఆయన కోరారు. 'ఇంతకుముందు మనం చాలా చూసేవాళ్ళం. ఇబ్బంది వస్తుందని తెలుసు కాబట్టి 2019లో నిషేధించాం. ఇలాగే (మొబైల్ ఫోన్ల వాడకం) కొనసాగితే వచ్చే పదేళ్లలో ప్రపంచం అంతం అవుతుంది' అని అన్నారు.మరోవైపు కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు. నితీశ్ కుమార్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇప్పుడు నేను ఏమి విన్నాను? మొబైల్ ఫోన్ల వల్ల పదేళ్లలో ప్రపంచం అంతం అవుతుందని అసెంబ్లీలో ఒక ముఖ్యమంత్రి పేర్కొన్నారా? పిచ్చితనం. అర్థంలేని మాటలు మాట్లాడటానికి ఒక పరిమితి ఉంది!' అని విమర్శించారు.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
శుక్రవారం
21 । మార్చి । 2025



## నా కుమార్తె దారుణ హత్యాచారానికి గురైంది.. ఆదిత్య ఠాక్రేను అరెస్ట్ చేయండి..: కోర్టుకెళ్లిన దిశా సాలియన్ తండ్రి



**న్యూఢిల్లీ-నవభూమి:**దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్యకు వారం రోజుల ముందే.. ఆయన మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇన్ని రోజుల తర్వాత దిశా సాలియన్ తండ్రి సతీష్ సాలియన్ కోర్టుకు వెళ్లారు. తన కుమార్తెపై సామూహిక అత్యాచారం, హత్య జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఈ కేసులో శివసేన నేత ఆదిత్య ఠాక్రేపై కేసు నమోదు చేసి.. కస్టోడియన్ విచారణ చేయాలని కోరారు. సతీష్ సాలియన్ వేసిన ఈ పిటిషన్‌తో మహారాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారం రేగుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.2020 జూన్ 14వ తేదీన బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆయన చనిపోవడానికి వారం రోజుల ముందే ఆయన మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా జూన్ 8వ తేదీన ముంబయిలోని తన భవనంపై నుంచి దూకి మరీ బలవన్మరణానికి పాల్పడ్డారు. దిశా చనిపోయిన 6 రోజులకే సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ తన నివాసంలో శవమై కనిపించారు. వీరిద్దరి మృతితో మహారాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేగింది.

ఆ సమయంలో మహారాష్ట్రలో అధికారంలో ఉన్న ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం ఈ కేసును కప్పిపుచ్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని కూడా ఆరోపణలు వచ్చాయి. హత్య, అత్యాచారంతో పాటు సుశాంత్ మృతితోనూ ముడి పెడుతూ అనేక వార్తలు వచ్చాయి. కానీ అందులో ఏది నిజం, ఏది అబద్ధం అనేది ఇప్పటి వరకు ఎవరికీ తెలియదు. ముఖ్యంగా అప్పుడు దిశా సాలియన్ తండ్రి సతీష్ సాలియన్ సైతం.. తన కుమార్తె మృతికి సంబంధించి ఎవరిపైనా అనుమానాలు లేవని చెప్పారు. దీంతో ఈ రెండు మరణాలపై ఎలాంటి కేసులు నమోదు కాలేదు.అయితే తాజాగా దిశా సాలియన్ తండ్రి సతీష్ సాలియన్.. బాంబే హైకోర్టుకు వెళ్లారు. తన కుమార్తె దారుణ సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని వెల్లడించారు. దిశా సాలియన్ చనిపోయిన రోజు తన ఇంట్లో ఓ పార్టీ ఏర్పాటు చేసిందని.. దానికి ఆదిత్య ఠాక్రేతో పాటు అతడి బాడీ గార్డులు కూడా వచ్చారని చెప్పారు. వీరు మాత్రమే కాకుండా నటులు సూరజ్ పంచోలి, డినో మోరియా, మరికొందరు హాజరు అయ్యారని వివరించారు. ఆ సమయంలోనే తన కుమార్తెపై సామూహిక అత్యాచారం జరిగిందని.. ఈ కేసుపై విచారణ జరిపించాలంటూ కోర్టును కోరారు.అయితే దీనిపై స్పందించిన ఆదిత్య ఠాక్రే మాత్రం.. తనపై వచ్చిన ఆరోపణలను కొట్టి పారేశారు. కావాలనే కొందరు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని.. తన పరువుకు భంగం కల్గించేందుకు 5 సంవత్సరాలు కుట్ర చేస్తున్నారని వివరించారు. ఈ అంశం కోర్టు పరిధిలో ఉంటే.. తాను కూడా న్యాయస్థానంలోనే స్పందిస్తానని వెల్లడించారు.

## బెంగుళూరు ఎయిర్‌పోర్టులో 3 కేజీల కొకైన్ పట్టివేత



బెంగుళూరు: బెంగుళూరులోని కెంపగౌడ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో డీఆర్ఐ అధికారులు 3 కేజీల కొకైన్ సీజ్ చేశారు. ఘనా దేశానికి చెందిన వ్యక్తి నుంచి ఆ మాదక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఘనా దేశస్థుడిని అరెస్టు చేసినట్లు డీఆర్ఐ తన వెబ్‌సైట్‌లో తెలిపింది. మార్చి 18వ తేదీన అరెస్టు అయిన ఘనా దేశానికి చెందిన మహిళ వివరాలను అధికారులు వెల్లడించలేదు. సీజ్ చేసిన కొకైన విలువ ఎంత ఉంటుందో ఇంకా ప్రకటించలేదు.

3.186 కేజీల కొకైన్ విలువ మార్కెట్‌లో సుమారు 38 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. నిందితురాల్ని జెన్నిఫర్ అబ్బేగా గుర్తించారు. దోహ నుంచి ఆమె వచ్చింది. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఆ మహిళను డీఆర్ఐ అధికారులు క్షుణ్ణంగా చెక్ చేశారు. బెంగుళూరు ఎయిర్‌పోర్టులో డీఆర్ఐ అధికారులు నటి రన్యా రావు నుంచి సుమారు 14 కేజీల బంగారాన్ని సీజ్ చేసిన విషయం తెలిసిందే.

## కోర్టుకు హాజరైన చాహల్ దంపతులు.. మీడియాపై ధనశ్రీ అసహనం



**:న్యూఢిల్లీ-నవభూమి:** టీమ్ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ విడాకులు తీసుకోబోతున్న విషయం తెలిసిందే. ఈ అంశంలో ఫ్యామిలీ కోర్టు ఇవాళ తుది తీర్పు వెలువరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇవాళ చాహల్, ధనశ్రీ వర్మ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ధనశ్రీని చూసిన మీడియా సిబ్బంది ఆమెను చుట్టుముట్టారు. ఆమెపై ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ బిహేవియర్..? అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.చాహల్, ధనశ్రీ వర్మ దంపతులు విడిపోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరి విడాకుల అంశానికి సంబంధించి కీలక విషయం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ అంశంలో నేడు తుది తీర్పు వెలువడనున్నట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. 2025 ఫిబ్రవరి 5న ముంబైలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం ఇద్దరూ దరఖాస్తు చేసుకున్నారు. ఇక 2022 నుంచే ఈ ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారట. పరస్పర అంగీకారంతో ఈ జంట విడాకులు తీసుకోవాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఆరు నెలల కూలింగ్ పీరియడ్‌ను మినహాయించాలని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా అందుకు న్యాయస్థానం ఒప్పుకోలేదు. దీనిని సవాల్ చేస్తూ చాహల్ తరఫు న్యాయవాది హైకోర్టును ఆశ్రయించగా అందుకు న్యాయస్థానం పిటీషన్‌దారుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. 2022 నుంచే విడివిడిగా ఉంటున్నందున మళ్లీ ఆరు నెలల కూలింగ్ పీరియడ్ అవసరం లేదని స్పష్టం చేసింది. అంతేకాదు మార్చి 20 లోపు విడాకుల అంశంపై తుది తీర్పు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది.

# రోజుకు రూ.5 వేలు ఇస్తేనే కాపురం.. భార్యా బాధితుడు ఆవేదన



**:న్యూఢిల్లీ-నవభూమి:**రోజుకు రూ.5 వేలు ఇస్తేనే కాపురం.. భార్య బాధితుడు ఆవేదననాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాల్సిన భార్యభర్తల సమస్యలు నడిబజారుకెక్కుతున్నాయి. ఇటీవల కాలంలో భార్యబాధితుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. తాజాగా, మరో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. తనను భార్య వేధింపులకు గురిచేస్తోందని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించాడు. అంతేకాదు తనతో కాపురం చేయాలంటే రోజుకు రూ.5000 ఇవ్వాలంటోందని వాపోయాడు. అలాగే, విడాకులు అడిగితే రూ.45 లక్షలు కావాలని డిమాండ్ చేస్తోందని అతడు ఆవేదన వ్యక్తం చేశాడు. శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తూ.. నరకం చూపిస్తోందని పోలీసులకు మొరపెట్టుకున్నాడు.

బెంగళూరు నగర పరిధిలోని వయ్యాలికావల్ పోలీస్ స్టేషన్‌లో శ్రీకాంత్ అనే ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తన భార్యపై బుధవారం ఫిర్యాదు చేశాడు. తమకు ఆగస్టు 2022లో వివాహం జరిగిందని, వర్క్‌ఫ్రమ్ హోమ్ చేస్తోన్న తనను భార్య నిత్యం వేధిస్తోందని ఆరోపించాడు. జూమ్‌లో ఆఫీసు మీటింగులకు హాజరయ్యే సమయంలో మధ్యలోకి వచ్చి డ్యాన్స్‌లు చేస్తూ... అకారణంగా దూషించడం వంటి చేస్తోందని తెలిపాడు. ఆమె కారణంగా ఉద్యోగం పోయిందని, కాపురం చేయాలంటే షరతులు పెడుతోందని కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఆమె అడిగినంత డబ్బులు ఇవ్వకున్నా, చెప్పింది చేయకున్నా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపులకు దిగుతోందని చెప్పాడు. తన భౌతిక దాడులకు దిగడమే కాదు..ప్రయివేట్ భాగాలపై దాడిచేసి చంపడానికి ప్రయత్నిస్తోందని ఆరోపణలు చేశాడు.పోనీ విడాకులు ఇవ్వమంటే రూ.45 లక్షలు ఇస్తే సంతకం చేస్తోనంటోందని వాపోయాడు. భరణం కింద తానుఇచ్చే డబ్బులతో ఇల్లు కొనుక్కుంటానని అంటోందని అతడు వెల్లడించాడు. అంతేకాదు, అందం పాడవుతుందని పిల్లల్ని వద్దంటోందని, ఎవరినైనా దత్తత తీసుకుందామని అంటోందని పేర్కొన్నాడు. ఆమె నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరాడు. టెకీ శ్రీకాంత్ ఫిర్యాదుపై కేసు నమోదుచేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. అయితే, ఈ ఆరోపణలను అతడి భార్య కొట్టిపారేసింది. భర్తతో పాటు అత్తమామలు తనను ఇబ్బందులకు గురిచేసేవారని, కాపురానికి ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని తెలిపింది. పెళ్లి సమయంలో మానాన్న రూ.40 లక్షలు కట్నంగా ఇచ్చారని, కనీసం సరైన తిండి కూడా పెట్టడం లేదని ఆమె ప్రత్యారోపణలు చేయడం గమనార్హం.


ఇంకో పెళ్లి చేసుకోడానికే తప్పుడు ఫిర్యాదు చేశాడని, ఆడియోలు, వీడియోలను ఎడిట్ చేసి తనపై నిందలు వేస్తున్నాడని ఆమె మండిపడింది. డబ్బులు ఖర్చంటే వారికి భయమని, ఇంటిల్లిపాదీ రోజుకు అర లీటరు పాలతోనే సరిపెట్టుకుంటారని, అన్నం విషయంలోనూ రాద్ధాంతం చేస్తుంటారని వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఫోటోను ఆమె ఒకటి బయటపెట్టింది. ఎవరు చెప్పేది నిజమో? అబద్ధమో? తెలియక పోలీసులు తలలు పట్టుకుంటున్నారు.

## అలాంటి టీషర్టులు వేసుకుని లోక్‌సభకు రావొద్దు..: స్పీకర్ ఓం బిర్లా



**:న్యూఢిల్లీ-నవభూమి:** ప్రతిపక్ష పార్టీ ఎంపీలు అలాంటి టీషర్టులు ధరించి పార్లమెంటుకు రాకూడదని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చెప్పారు. కావాలనే కొందరు ఎంపీలు నినాదాలు రాసి ఉన్న టీషర్టులు వేసుకుని వస్తున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇలా చేయడం పార్లమెంటరీ నియమాలకు విరుద్ధం అని తెలిపారు. ఇది సరైన పద్ధతి కాదంటూనే.. ఇకపై ఇలా చేయడానికి అస్సలే వీల్లేదని వివరించారు. ముఖ్యంగా ఈరోజు జరిగిన సమావేశాల్లో సభకు అలాంటి నినాదాలు రాసి ఉన్న టీషర్టులు వేసుకుని కొందరు ఎంపీలు రాగా.. సభను వాయిదా వేసి మరీ బట్టలు మార్చుకుని రావాలని సూచించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.నియోజక వర్గాల పునర్విభజనపై కేంద్రంలో ఉన్న బీజేపీ.. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకేల మధ్య గత కొంత కాలంగా వివాదం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. వీలు దొరికినప్పుడల్లా డీఎంకే నేతలు తమ స్వరాన్ని వినిపిస్తూ.. నియోజక వర్గాల పునర్విభజనను జనాభా ప్రాతిపదికన చేయకూడదని అంటున్నారు. అయితే ఈరోజు లోక్‌సభలో సమావేశాలు ఉండగా.. డీఎంకే సభ్యులు నినాదాలు రాసి ఉన్న టీషర్టులు వేసుకుని పార్లమెంటుకు వచ్చారు.ముఖ్యంగా పునర్విభజన న్యాయబద్ధంగా జరగాలని.. తమిళనాడు పోరాడుతోంది, తమిళనాడు గెలుస్తోంది అనే నినాదాలు రాసి ఉన్న టీషర్టులను వేస్నుకుని వచ్చారు. ముందుగా పార్లమెంట్ బయటే పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. ఆపై లోపలికి వెళ్లి కూడా ఇదే విధంగా తమ మనసులోని భావాలను వెల్లడించారు. అయితే దీనిపై స్పందించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిబంధనలు, విధానాలతో సభలు నిర్వహిస్తారని చెప్పారు.సభ్యులు హుందాగా గౌరవించి సభ గౌరవాన్ని కాపాడుకోవాలని.. కానీ ప్రతిపక్ష పార్టీలోని కొంత మంది ఎంపీలు ఈ నిబంధనలు పాటించడం లేదని స్పీకర్ ఓం బిర్లా వివరించారు. ఇది సరైన పద్ధతి కాదని.. ఎంత పెద్ద నాయకుడు అయినా సరే సభా గౌరవాన్ని తగ్గించే ఇలాంటి దుస్తులు ధరించడం ఆమోద యోగ్యం కాదన్నారు. ఇకపై ఇలాంటి బట్టలు వేసుకుని పార్లమెంటుకు రాకూడదని వెల్లడించారు. ముఖ్యంగా సభను మధ్యాహ్నానికి వాయిదా వేస్తూ.. సభ్యులు బయటకు వెళ్లి దుస్తు మార్చుకుని రావాలని సూచించారు.

## నాన్న డ్రమ్ములో ఉన్నాడు..: మర్చంట్ నేవీ అధికారి హత్యపై ఆరేళ్ల కూతురి నిజాలు



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:**ఉత్తర ప్రదేశ్‌లో మర్చంట్ నేవీ ఆఫీసర్ హత్య కేసు దుమారం రేపుతోంది. ముఖ్యంగా తాను ప్రాణంగా ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యే.. ప్రియుడి సాయంతో అతడిని హత్య చేసింది. ఆపై మృతదేహాన్ని 15 ముక్కలుగా చేసి వాటిని ఓ డ్రముల్లో దాచి సిమెంట్‌తో సీల్ చేసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో.. వారి ఆరేళ్ల వయసు ఉన్న కూతురు.. పక్కింటి వారితో పదే పదే తన తండ్రి డ్రమ్ములో ఉన్నాడని చెప్పినట్లు తెలుస్తోంది. ఇదంతా చూస్తుంటే బాలిక ముందే వారు హత్యకు పాల్పడ్డారని అర్థం అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.29 ఏళ్ల మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్.. 27 ఏళ్ల ముస్కాన్‌లు 2016లో ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే గతంలో నేవీలో పని చేసిన అతడు పెళ్లయ్యాక భార్యతో ఎక్కువ సమయం గడపాలని ఉద్యగం మానేశాడు. 2019లో వీరికి పాప పుట్టగా.. భార్య ముస్కాన్‌కు 25 ఏళ్ల సాహిల్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. సౌరభ్‌కు విషయం తెలిసినా పాప జీవితం నాశనం అవుతుందని భావించి ఆమెతోనే కలిసి ఉన్నాడు. అయితే కుమార్తె భవిష్యత్తు కోసం బాగా డబ్బులు సంపాదించాలని భావించిన అతడు ఇటీవలే లండన్‌కు వెళ్లాడు. గత నెలలో కుమార్తె పుట్టిన రోజు కాగా ఇండియాకు తిరిగొచ్చాడు.

అయితే భర్త లేకపోవడంతో ప్రియుడికి మరింత దగ్గరైన ముస్కాన్.. భర్తను అడ్డు తొలిగించుకోవాలనుకుంది. ఈక్రమలోనే పాలల్లో నిద్ర మాత్రలు కలిపి భర్త స్పృహ తప్పేలా చేసింది. ఆపై ప్రియుడి సాయంతో అతడిని 15 ముక్కలుగా చేసి ప్లాస్టిక్ డ్రమ్ములో దాచి పైనుంచి సిమెంట్‌తో కప్పి పెట్టింది. ఆపై భర్త బతికే ఉన్నాడని చెప్పేందుకు అతడి ఫోన్ తీసుకుని ట్రిప్‌కు వెళ్లింది. కానీ అనుకోకుండా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది.ముఖ్యంగా ఈ ఘటనపై స్పందించిన సౌరభ్ తల్లి రేణు దేవీ.. తన కుమారుడిని అతడి భార్య ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు మార్చి 4వ తేదీన హత్య చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత వారిద్దరూ ట్రిప్‌కు వెళ్లొచ్చారని.. అయితే వారుంటున్న ఇళు మరమ్మతుల కోసం యజమాని కూలీలతో ఇంటికి చేరుకున్నట్లు వివరించారు. అయితే అప్పుడే అక్కడ ఓ డ్రమ్ము ఉండగా.. దాన్ని పక్కన పెట్టాలని లేపబోయారట. కానీ అది చాలా బరువుగా ఉండడంతో.. లోపల ఏముందని ముస్కాన్‌ను అడగ్గా చెత్తాచెదారం ఉందని చెప్పిందట.దీంతో డ్రమ్ము మూతను అతికష్టం మీద తెరవగా విపరీతమైన దుర్వాసన రావడంతో.. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కానీ వాళ్లు వచ్చేలోపే ముస్కాన్ అక్కడి నుంచి తప్పించుకుందని సౌరభ్ తల్లి వెల్లడించారు. అయితే తమ 6 ఏళ్ల మనవరాలు తన తండ్రి డ్రమ్ములో ఉన్నాడని.. పదే పేద పక్కింటి వారికి చెప్పినట్లు తెలిపారు. దీంతో ముస్కాన్ చిన్నారిని వేరే చోటుకు పంపించివేసిందని చెప్పుకొచ్చారు. తమ కుమారుడిని ఇంత దారుణంగా హత్య చేసిన కోడలు, ఆమె ప్రియుడిని కఠినంగా శిక్షించాలని కోరారు.మరోవైపు ముస్కాన్ తండ్రి దీని గురించి మాట్లాడుతూ.. డ్రమ్ము తెరిచిన రోజే కుమార్తె పుట్టింటికి పారిపోయి వచ్చిందన్నారు. రాగానే భర్తను చంపిన వియం చెప్పగా.. వాళ్లే తీసుకెళ్లి పోలీసులకు అప్పగించినట్లు వెల్లడించారు. తమ అల్లుడిని ఇంత దారుణంగా హత్య చేసిన తమ కుమార్తెను ఉరి తీయాలని కోరుతున్నారు.

# హమాస్‌తో సంబంధాలు.. అమెరికాలో భారతీయ విద్యార్థి అరెస్ట్



**:న్యూఢిల్లీ-నవభూమి:**ోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అతడికి హమాస్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు రాగా.. అతడిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. అంతే కాకుండా యూనివర్సిటీలో హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నాడని ఆరోపణలు రావడంతో.. అతడి వీసాను కూడా రద్దు చేశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. భారత దేశానికి చెందిన ఓ విద్యార్థిని అమెరికా పోలీసులు అరెస్ట్ చేశారు. ముఖ్యంగా హమాస్ ఉగ్రవాదులతో అతడికి సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో అరెస్ట్ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా అతడు తాను చదువుకుంటున్న యూనివర్సిటీలో హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తుండగా.. అతడి వీసాను కూడా రద్దు చేశారు. దీనిపై సదరు విద్యార్థి ఇమిగ్రేషన్ కోర్టులో సవాల్ కూడా చేశాడు. తనకు ఏ ఉగ్రవాదులతో సంబంధం లేదని, గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని చెప్పారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం.భారత దేశానికి చెందిన బదర్ ఖాన్ సూరి స్టూడెంట్ వీసాపై అమెరికాకు వెళ్లాడు. ముఖ్యంగా ఉన్నత చదువులు చదివేందుకు అక్కడకు వెళ్లిన సూరి.. వాషింగ్టన్ డీసీలోని జార్జ్ టౌన్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్‌గా ఉన్నారు. అయితే గత కొంత కాలంగా సూరి హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరి టీలోని అసిస్టెంట్ సెక్యూరిటీ ట్రిసియా మెక్ లాఫ్లిన్ ఆరోపించారు.%అంతేకాకుండా ఉగ్రవాద సంస్థలోని పలువురితో సూరికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. దీంతో అతడి వీసాను కూడా రద్దు చేసినట్లు వివరించారు. ఈక్రమంలోనే ఫెడరల్ ఏజెంట్లు సోమవారం వర్జీనియాలోని అతడి ఇంటి వెలుపల అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అయితే దీనిపై బదర్ ఖాన్ సూరి ఇమిగ్రేషన్ కోర్టులో సవాల్ చేసినట్లు తెలుస్తోంది. తనకు ఎలాంటి నేర చరిత్ర లేదని.. తన భార్యకు పాలస్తీనా మూలాలు ఉన్న కారణంగానే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన చెబుతున్నారు. ముఖ్యంగా ఈ ఘటనపై జార్జ్ టౌన్ యూనివర్సిటీ స్పందించింది. బదర్ ఖాన్ సూరి డాక్టోరల్ పరిశోధకుడిగా ఉన్నారని.. ఆయన ఎలాంటి చట్టవిరుద్ధమైన చర్యల్లో పాల్గొంటున్నారు, ఈ అరెస్టుకు అసలు కారణం ఏంటనేది కూడా తమకు తెలియదని చెప్పింది. ఈ కేసుకు సంబంధించి బహిరంగ విచారణకు తాము పూర్తిగా మద్దతిస్తామని పేర్కొంది. కోర్టు న్యాయబద్ధమైన తీర్పును ఇస్తుందని ఆశిస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య.. బైక్‌పై మృతదేహాన్ని తరలింపు



**జైపూర్-నవభూమి:** మహిళకు ఒక వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నది. ఈ విషయం ఆమె భర్తకు తెలిసింది. ఈ నేపథ్యంలో ప్రియుడితో కలిసి భర్తను ఆమె హత్య చేసింది. మృతదేహాన్ని బైక్‌పై తరలించి ఒక చోట తగులబెట్టారు. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ జంటను అరెస్ట్ చేశారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. ధన్నాలాల్ సైనీ కూరగాయల వ్యాపారి. అతడి భార్య గోపాలీ దేవికి బట్టల షాపులో పని చేసే దీన్‌దయాళ్‌తో గత ఐదేళ్లుగా వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయం ఇటీవల ఆమె భర్తకు తెలిసింది.కాగా, మార్చి 15న ఇంట్లో భార్య గోపాలీ దేవి కనిపించకపోవడంతో భర్త ఆగ్రహించాడు. దీన్‌దయాళ్ పని చేసే బట్టల షాపు వద్దకు అతడు వెళ్లాడు. అక్కడ అతడితో కలిసి భార్య ఉండటం చూసి మండిపడ్డాడు. ఈ సందర్భంగా భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో తమ మధ్య ఉన్న సంబంధం గురించి తెలిసిన అతడ్ని హత్య చేయాలని వారిద్దరూ నిర్ణయించారు.మరోవైపు మాయమాటలు చెప్పి షాపు పైఅంతస్తులో ఉన్న మరో షాపులోకి ధన్నాలాల్‌ను వారు తీసుకెళ్లారు. అక్కడ ఐరన్ రాడ్‌తో అతడి తలపై కొట్టారు. తాడుతో గొంతు బిగించి హత్య చేశారు. పెద్ద సంచిలో మృతదేహాన్ని ఉంచారు. బైక్‌పై నిర్మాణుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ తగులబెట్టి ఆధారం లేకుండా చేసేందుకు ప్రయత్నించారు.ధన్నాలాల్ హత్య తర్వాత జైపూర్ నుంచి పారిపోవాలని దీన్‌దయాళ్, గోపాలీ దేవి ప్లాన్ వేశారు. అయితే ఈ హత్య విషయం తెలిసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. భర్తను హత్య చేసిన భార్య గోపాలీ దేవి, ఆమె ప్రియుడు దీన్‌దయాళ్‌ను అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ జంట బైక్‌పై ధన్నాలాల్ మృతదేహాన్ని తరలిస్తున్న సీసీటీవీ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## సునీతా విలియమ్స్‌కు భారత రత్న ఇవ్వాలి : మమతా బెనర్జీ



**:న్యూఢిల్లీ-నవభూమి:** ఎనిమిది రోజుల మిషన్ కోసం అని వెళ్లి దాదాపు తొమ్మిది నెలల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతి నాసా వ్యోమ గామి సునీతా విలియమ్స్‌బచ్ విల్మోర్ సురక్షితంగా భూమికి చేరుకున్న విషయం తెలిసిందే. భారత కాలమానం ప్రకారం బుధవారం వేకువజామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సముద్రజలాల్లో దిగారు. సుదీర్ఘ విరామం తర్వాత వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా వ్యోమగాములను అభినందిస్తున్నారు.ఈ క్రమంలో సునీత రాకపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమికి చేరడంపై హర్షం వ్యక్తం చేశారు. అంతేకాదు, సునీతా విలియమ్స్‌కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రదానం చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో దీదీ మాట్లాడుతూ.. 'సునీతా విలియమ్స్‌కు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. వారు చాలా బాధలను భరించారు. వ్యోమగాములను సురక్షితంగా భూమికి చేర్చేందుకు కృషి చేసిన రెస్క్యూ బృందానికి కూడా ధన్యవాదాలు. గతంలో కల్పనా చావ్లా కూడా అంతరిక్ష కేంద్రానికి వెళ్లింది. కానీ తిరిగి రాలేకపోయింది. సునీతా విలియమ్స్ వెళ్లిన అంతరిక్ష నౌకలో కూడా ఏదో లోపం ఉందని నేను విన్నాను. కల్పనా చావ్లా కూడా అదే సమస్యను ఎదుర్కొన్నారు. అందుకే సునీతా విలియమ్స్, మరో ముగ్గురు వ్యోమగాములు చాలా నెలలుగా అక్కడే చిక్కుకుపోవాల్సి వచ్చింది. సునీతా విలియమ్స్ భారత్ చెందిన వ్యక్తి. ఆమెకు భారతరత్న ఇవ్వాలని నేను కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నాను' అని దీదీ అన్నారు.

## మహిళను హత్య చేసి.. మృతదేహానికి రాయి కట్టి కాలువలో పడేసిన వ్యక్తి

**:న్యూఢిల్లీ-నవభూమి:**పాత పరిచయం ఉన్న మహిళను ఒక వ్యక్తి హత్య చేశాడు. ఆమె మృతదేహానికి రాయి కట్టి కాలువలో పడేశాడు. (%మీఘఅ ఐబఎజూం ఔశీఘ్మఅ దీశీఎఎ ×అ ఝఝఝశ్రీ%) ఐదు రోజుల తర్వాత ఉబ్బిన మహిళ మృతదేహం కాలువలో తేలింది. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. సీమాపురి సుందరి నగర్ ప్రాంతానికి చెందిన కోమల్‌కు ట్యాక్సీ డ్రైవర్ అయిన ఆసిఫ్‌తో గతంలో పరిచయం ఉంది. ఈ నేపథ్యంలో మార్చి 12న ఆమెను ట్యాక్సీలో అతడు ఎక్కించుకున్నాడు.%కాగా, ఈ సందర్భంగా కోమల్, ఆసిఫ్ మధ్య గొడవ జరిగింది. దీంతో కారులో ఉన్న ఆమె గొంతునొక్కి హత్య చేశాడు. ఆ తర్వాత కోమల్ మృతదేహానికి రాయి కట్టి కాలువలో పడేశాడు. ఆమె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కిడ్నాప్ కేసు నమోదు చేశారు.

నవచిత్ర



## జాన్వీ కపూర్‌కి స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన ఉపాసన

ప్రముఖ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెల, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు ఓ ప్రత్యేక బహుమతిని అందజేసింది. రామ్ చరణ్ తల్లి సురేఖ కొణిదెల ఫుడ్ బిజినెస్‌లోకి ఎంటర్ అయిన విషయం తెలిసిందే. గతేడాది 'అత్తమ్మాస్ కిచెన్' పేరుతో ఆన్‌లైన్ ఫుడ్ బిజినెస్‌లోకి సురేఖ ఎంట్రీ ఇచ్చింది. సురేఖకు తెలిసిన సంప్రదాయ వంటకాలతో పాటు పచ్చళ్లను 'అత్తమ్మాస్ కిచెన్' అందిస్తుంది. అయితే 'అత్తమ్మాస్ కిచెన్'కు చెందిన గిఫ్ట్ హ్యాంపర్‌ను జాన్వీకి అందించింది ఉపాసన. ఈ సందర్భంగా ఇద్దరు కలిసి దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరోవైపు ఈ సంఘటన జూబ్లీ హిల్స్‌లోని రామ్ చరణ్ నివాసంలో జరిగింది. జాన్వీ కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి 'RC16' అనే ప్రాజెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్‌తో 'దేవర'తో సూపర్ హిట్ అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్ సినిమాతో బిజీగా గడుపుతుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ విరామం దొరికిన సమయంలో జాన్వీ, రామ్ చరణ్ ఇంటికి వెళ్లగా, అక్కడ ఉపాసనతో కలిసి కొంత సమయం గడిపింది. ఈ క్రమంలోనే జాన్వీకి ఉపాసన 'అత్తమ్మాస్ కిచెన్' గిఫ్ట్ హ్యాంపర్‌ను ఇచ్చినట్లు తెలుస్తుంది.



## రష్మికను అందుకోవడం మిగిలిన వారికి కష్టమే



టాలీవుడ్ లోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన రష్మిక నేషనల్ క్రష్ గా మారి దేశమంతా తన గురించి మాట్లాడుకునేలా చేసింది. కిరిక్ పార్టీ సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టిన రష్మిక అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. టాలీవుడ్ లోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన రష్మిక నేషనల్ క్రష్ గా మారి దేశమంతా తన గురించి మాట్లాడుకునేలా చేసింది. తన అందం, నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న రష్మిక అశేషమైన క్రేజ్ ను సొంతం చేసుకుంది. నేషనల్ వైడ్ లో ప్రస్తుతం రష్మికకు ఉన్న క్రేజ్ మరే హీరోయిన్ కు లేదు. అమ్మడు ఈ మధ్య పట్టిందల్లా బంగారమే అవుతుంది. తాను నటించిన ప్రతీ సినిమా ఎంతో క్రేజ్ తెచ్చుకోవడంతో పాటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్నాయి. అందుకే ఇప్పుడు రష్మిక అందరికీ లక్కీ హీరోయిన్ గా మారిపోయింది. ప్రస్తుతం రష్మిక ఇండియన్ సినిమా క్వీన్ గా ఓ వెలుగు వెలుగుతోంది. రష్మిక ఏ ముహూర్తాన పుష్ప సినిమా చేసిందో కానీ ఆ సినిమా తర్వాత నుంచి తన కెరీర్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. పుష్ప నేషనల్ వైడ్ సక్సెస్ అయింది. ఆ తర్వాత బాలీవుడ్ లో చేసిన యానిమల్ మూవీ కూడా బాక్సాఫీస్ వద్ద వండర్స్ సృష్టించింది. ఇక పుష్ప2 గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దూసుకెళ్తున్న రష్మిక రీసెంట్ గా బాలీవుడ్ లో చేసిన ఛావా సినిమా కూడా భారీ బ్లాక్ బస్టర్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రష్మిక నుంచి తర్వాత రాబోయే సినిమాలపై బజ్ అమాంతం పెరిగిపోయింది. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దూసుకెళ్తున్న రష్మిక నుంచి త్వరలోనే సికిందర్ మూవీ వస్తోంది. సల్మాన్ ఖాన్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు రష్మిక సెంటిమెంట్ కలిసొస్తుందని సల్మాన్ ఫ్యాన్స్ భావిస్తున్నారు. సికిందర్ తో పాటూ రష్మిక చేతిలో పలు ప్రాజెక్టులున్నాయి. వాటిలో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున కీలక పాత్రల్లో తెరకెక్కుతున్న కుబేర ఒకటి. అది కాకుండా రష్మిక ప్రధాన పాత్రలో నటించిన గర్ల్‌ఫ్రెండ్ మూవీ రిలీజ్ కు రెడీ అవుతోంది. దాంతో పాటూ రెయిన్ బో అనే సినిమాలో కూడా రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రష్మిక ఫేమ్, కెరీర్, క్రేజ్ ను చూసి మిగతా హీరోయిన్లు అసూయ పడే స్థాయిలో ఇప్పుడామె ఉంది. చూస్తుంటే ఇప్పట్లో రష్మిక స్థాయిని అందుకోవడం

## 'స్పిరిట్'.. ప్రభాస్‌కి జోడిగా దీపికా.?





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న చిత్రం 'స్పిరిట్'. దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీలో హీరోయిన్ పాత్రకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరు అనే దానిపై చాలా అనుమానాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రభాస్ జోడీగా మృణల్ థాకుర్‌తో పాటు కియార అద్వానీ, త్రిష అనే పేర్లు వినిపించాయి. అయితే ఇవి కాకుండా తాజాగా మరో పేరు వినిపిస్తుంది. తాజాగా వస్తున్న వార్తల ప్రకారం దీపికా పదుకొణె ఈ సినిమాలో ప్రభాస్ జోడీగా నటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దీపికా ఒక గృహిణి() పాత్రలో కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. మరోవైపు ఈ సినిమాలో ప్రభాస్ మూడు కొత్త లుక్స్‌లో కనిపించనున్నట్లు తెలుస్తుంది. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమా తరహాలో 'స్పిరిట్'లో కూడా ప్రభాస్‌ను డిఫరెంట్‌గా చూపించబోతున్నట్లు తెలుస్తుంది.

## చిరంజీవి తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉంది : పవన్ కళ్యాణ్




అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి అరుదైన ఘనత సాధించాడు. సినీరంగంలో ఆయన అందించిన సేవలకు గాను యూకే పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్ ఆయనను ఘనంగా సన్మానించిన విషయం తెలిసిందే. అనంతరం ఆయనకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందజేసింది. గత నాలుగున్నర దశాబ్దాలుగా సినిమా రంగం ద్వారా కళలకు, సమాజానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఆయనకు లభించింది. అయితే తన అన్నయ్యను యూకే పార్లమెంట్ సన్మానించడంపై తాజాగా ప్రత్యేక పోస్ట్ పెట్టాడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. యూకే పార్లమెంట్ అందించిన లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో అన్నయ్య చిరంజీవి కీర్తి మరింత పెరిగింది. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ కానిస్టేబుల్ కొడుకుగా జీవితం మొదలుపెట్టి, స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో, చిత్ర రంగంలో మెగాస్టార్‌గా ఎదిగి, నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తూ, తన నటనతో ఉత్తమ నటుడిగా 9 ఫిలింఫేర్ అవార్డులు, 3 నంది అవార్డులు అందుకుని, నటనకు పర్యాయపదంగా నిలిచిన వ్యక్తి. ఆయన తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్విస్తూనే ఉంటాను. నేను చిరంజీవి గారిని ఒక అన్నయ్య గా కంటే ఒక తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయంలో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి ఆయన. నా జీవితానికి హీరో అన్నయ్య చిరంజీవి గారు. తన సేవా భావంతో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించడం ద్వారా ఆపదలో ఉన్నవారికి రక్తదానం, నేత్రదానం అందిస్తూ, నన్నే కాకుండా కోట్లాదిమంది అభిమానులను సమాజ సేవకులుగా మార్చిన స్ఫూర్తి ప్రదాత మా అన్నయ్య శ్రీ కొణిదల చిరంజీవి గారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటుగా, ఎంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహాయ సహకారాలు అందిస్తూ, టాలెంట్ ఉన్న ఎవరైనా సరే ఏ రంగంలో అయినా సరే రాణించవచ్చు అనేందుకు ఉదాహరణగా నిలిచారు. ఆయన సమాజానికి అందించిన సేవలకు గాను ఇటీవలే భారత ప్రభుత్వం రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ పురస్కారాన్ని గౌ౹౹ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్మూ చేతుల మీదుగా అందుకున్నారు. యూకే పార్లమెంట్ పద్మవిభూషణ్ డా. మెగాస్టార్ చిరంజీవి గారికి, ఈనెల 19న జీవిత సాఫల్య పురస్కా రాన్ని అందించిన వార్త నాకెంతో ఆనందాన్ని కలిగించింది.

## మీ కూతురు బతకాలంటే ఇండియా వదిలి వెళ్లమనండి : సింగర్ చిన్మయి

ప్రముఖ గాయని, డబ్బింగ్ ఆర్టిస్ట్ చిన్మయి శ్రీపాద గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోపాటలు పాడటంతో పాటు సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు సంబంధించి తనవంతుగా గొంతు వినిపిస్తూ వస్తుంది. సినిమా పరిశ్రమలో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఇప్పటికే చాలాసార్లు తన మద్దతును తెలిపింది. గతంలో లిరిక్ రైటర్ వైరముత్తుపై కూడా లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు చేసింది. ఇదిలావుంటే తాజాగా అలహాబాద్ హైకోర్ట్ ఇచ్చిన ఒక వివాదాస్పద తీర్పుకు సంబంధించి ఆగ్రహం వ్యక్తం చేసింది చిన్మయి. ఒక రేప్ కేసుకు సంబంధించి అలహాబాద్ హైకోర్ట్ తీర్పును ఇస్తూ.. ఒక స్త్రీ యొక్క స్తనాలనుపట్టుకోవడం లేదా ఆమె పైజామా స్ట్రింగ్‌ను లాగడం రేప్ (బలాత్కారం) ప్రయత్నంగా పరిగణించబడదని పేర్కొన్నది. ఈ కేసు 2021లో జరిగిన సంఘటనకు సంబంధించినది కాగా.. పవన్, ఆకాశ్ అనే వ్యక్తులు ఒక 11 ఏళ్ల చిన్నారిని లైంగికంగా దాడి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. ప్రాసిక్యూషన్ ప్రకారం, నిందితులు బాధిత చిన్నారి స్తనాలను పట్టుకుని, ఆమె పైజామా స్ట్రింగ్‌ను విరిచిపెట్టే ప్రయత్నం చేసి, ఆమెను ఒక కల్వర్ట్ క్రింద లాగే ప్రయత్నం చేశారు. కానీ చుట్టుపక్కన ఉన్న ప్రజలు చూసి ఆ బాలికను కాపాడరు. అయితే ఈ విషయంపై పవన్, ఆకాశ్‌పై రేపు కేస్ నమోదు అవ్వగా.. హైకోర్ట్ స్పందిస్తూ.. ఈ చర్యలు రేప్‌గా పరిగణించలేమని తెలిపింది. దీనిని పోక్సో చట్టం కింద లైంగికదాడిగా పరిగణించవచ్చని వెల్లడించింది. ఇక అలహాబాద్ హైకోర్ట్ ఇచ్చిన తీర్పు పెద్ద వివాదానికి దారి తీసింది. పలు సంఘాలు సామజిక కార్యకర్తలు ఈ తీర్పును తప్పుబడుతున్నారు. మరోవైపు ఈ తీర్పుపై చిన్మయి శ్రీపాద స్పందిస్తూ.. ఇండియా రేప్ క్యాపిటల్ అవ్వడానికి ఇది ఒక కారణం. మీకు సామర్థ్యం ఉంటే లేదా మీకు అవకాశం ఉంటే.. మీ కూతురితో కలిసి ఇండియా వదిలి వెళ్లిపోండి. లేదా మీ కూతురుని అయిన ఇండియాను వదిలి వెళ్లమనండి. మీ కూతుర్లను రక్షించుకోవడానికి అదొక్కటే మార్గం ఉంది. అంటూ చిన్మయి రాసుకోచ్చింది.






## బెట్టింగ్ యాప్ కేసు.. విష్ణుప్రియ ఫోన్‌ని సీజ్ చేసిన పంజాగుట్ట పోలీసులు

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం చేసిన 25 మందికి పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక ఈ నోటిసులకు సంబంధించి ఇప్పటికే కొందరు విచారణకు కూడా హాజరు అవ్వగా.. మరికొందరు విచారణకు కొంత సమయం కావాలని కోరారు. అయితే బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న యాంకర్ విష్ణుప్రియ నేడు పోలీసుల ముందు విచారణకు హాజరయ్యింది. గురువారం ఉదయం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఆమె.. విచారణకు హాజరయ్యారు. దాదాపు 3 గంటల పాటు విష్ణుప్రియను విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్‌ని రికార్డు చేసి ఫోన్‌ని సీజ్ చేసినట్లు సమాచారం. మరోవైపు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న ప్రముఖ నటులతో పాటు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లతో సహా దాదాపు 25 మందిపై సైబారాబాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు నేడు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపూర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. అయితే ఈ ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు. ఇక సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్లలలో నీతూ అగర్వాల్, విష్ణు ప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత వంటి పేర్లు ఉన్నాయి.



## మళ్లీ మైదానంలోకి బంగ్లా మాజీ కెప్టెన్.. షకీబ్ అల్ హసన్‌కు క్లీన్‌చిట్..!



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ హసన్ మళ్లీ మైదానంలో అడుగుపెట్టనున్నాడు. షకీబ్ బౌలింగ్ యాక్షన్ విషయంలో క్లీన్‌చిట్ లభించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా వన్డే మ్యాచ్‌లు, లీగ్‌ల మ్యాచులు ఆడే అవకాశం దక్కింది. బంగ్లా ఆటగాడు టెస్టు, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ సందర్భంగా షకీబ్ అల్ హసన్ మాట్లాడుతూ తాను మళ్లీ బౌలింగ్ చేయగలనని పేర్కొన్నాడు. అయితే, రెండుసార్లు బౌలింగ్ యాక్షన్ రివ్యూలో పాల్గొననగా.. నిబంధనలకు విరుద్ధంగా గుర్తించారు. మూడోసారి రివ్యూకు వెళ్లగా యాక్షన్‌లో ఎలాంటి లోపం లేదని గుర్తించారు. అయితే, బౌలింగ్ యాక్షన్‌పై మూడోసారి ఎక్కడ రివ్యూకు వెళ్లాడో షకీబ్ వెల్లడించలేదు. చివరిసారిగా గతేడాది కాన్పూర్‌లో భారత్‌తో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ ఆడాడు. 37 ఏళ్ల ఆల్‌రౌండర్ గతేడాది సెప్టెంబర్‌లో కౌంటీ చాంపియన్‌షిప్‌లో సర్రే జట్టు తరపున మ్యాచ్ ఆడాడు. ఈ సమయంలో ఆన్ ఫీల్డ్ అంపైర్ బౌలింగ్ యాక్షన్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని గుర్తించారు. అదే నెలలో లౌబరో విశ్వవిద్యాలయం లో నిర్వహించిన పరీక్షల్లో షకీబ్ బౌలింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని గుర్తించారు. జనవరిలో మళ్లీ చెన్నైలో పరీక్ష జరగ్గా.. విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించలేదు. ఐసీసీ విధించిన బ్యాన్ కారణంగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. ప్రస్తుతం శ్రీలంకతో జరిగే వన్డే సిరీస్‌కు ఆడే అవకాశం ఉన్నది. ఐపీఎల్, పీఎస్ఎల్‌లో ఆడడం లేదు. గత సీజన్ వరకు ఐపీఎల్‌లో ఆడిన బంగ్లా మాజీ కెప్టెన్ వేలంలో కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ముందుకు రాలేదు. షకీబ్‌పై నిషేధం ఉన్నా.. బ్యాట్స్‌మెన్‌గా మాత్రం ఆడేందుకు అవకాశం ఉంది. షకీబ్ ప్రస్తుతం గతేడాది టీ20 ఇంటర్నేషనల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత కెరీర్ గందరగోళంలో పడింది. షకీబ్ 71 టెస్టుల్లో 4609 పరుగులు చేసి.. 246 వికెట్లు పడగొట్టాడు. 247 వన్డేలు ఆడి.. 7,570 పరుగులు చేసి.. 317 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. 129 టీ20ల్లో 2551 పరుగులు, 149 వికెట్లు తీశాడు.

## చాహల్ - ధనశ్రీకి విడాకులు మంజూరు



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ వివాహ బంధానికి తెరపడింది. వీరికి ముంబైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఈ మేరకు ఇవాళ తుది తీర్పు వెలువరించింది. వీరిద్దరూ విడాకులు తీసుకోబోతు న్నారంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. 2022 నుంచే ఈ ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో 2025 ఫిబ్రవరి 5న ముంబైలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం ఇద్దరూ దరఖాస్తు చేసుకున్నారు. ఇక పరస్పర అంగీకారంతో ఈ జంట విడాకులు తీసుకోవాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఆరు నెలల కూలింగ్ పీరియడ్‌ను మినహాయించాలని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా అందుకు న్యాయస్థానం ఒప్పుకోలేదు. దీనిని సవాల్ చేస్తూ చాహల్ తరఫు న్యాయవాది హైకోర్టును (%దీశీఎఝఎ ఎఅస్త్రష్ట్ర జశీబతీ%) ఆశ్రయించగా అందుకు న్యాయస్థానం పిటీషన్‌దారుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. 2022 నుంచే విడివిడిగా ఉంటున్నందున మళ్లీ ఆరు నెలల కూలింగ్ పీరియడ్ అవసరం లేదని స్పష్టం చేసింది. అంతేకాదు మార్చి 20 లోపు విడాకుల అంశంపై తుది తీర్పు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో చాహల్ %-% ధనశ్రీ జంటకు విడాకులు మంజూరు చేస్తూ ఫ్యామిలీ కోర్టు గురువారం తుది తీర్పు వెలువరించింది. ధనశ్రీకి భరణం కింద రూ. 4.75 కోట్లు ఇచ్చేందుకు చాహల్ ఇప్పటికే అంగీకరించారు. ఈ మొత్తంలో ఇందులో రూ. 2.37 కోట్లు చెల్లించాడు కూడా. కాగా, దంత వైద్యురాలైన ధనశ్రీ వర్మను 2020 డిసెంబర్ 22న చాహల్ పెండ్లి చేసుకున్నారు.

నవక్రీడ

## కోర్టుకు హాజరైన చాహల్ దంపతులు..



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ , ధనశ్రీ వర్మ విడాకులు తీసుకోబోతున్న విషయం తెలిసిందే. ఈ అంశంలో ఫ్యామిలీ కోర్టు ఇవాళ తుది తీర్పు వెలువరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇవాళ చాహల్, ధనశ్రీ వర్మ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధనశ్రీని చూసిన మీడియా సిబ్బంది ఆమెను చుట్టుముట్టారు. ఆమెపై ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ బిహేవియర్..? అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ధనశ్రీకి రూ. 4.75 కోట్లు భరణం చెల్లించేందుకు అంగీకరించిన చాహల్..! చాహల్, ధనశ్రీ వర్మ దంపతులు విడిపోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరి విడాకుల అంశానికి సంబంధించి కీలక విషయం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ అంశంలో నేడు తుది తీర్పు వెలువడనున్నట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. 2025 ఫిబ్రవరి 5న ముంబైలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం ఇద్దరూ దరఖాస్తు చేసుకున్నారు. ఇక 2022 నుంచే ఈ ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారట. పరస్పర అంగీకారంతో ఈ జంట విడాకులు తీసుకోవాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఆరు నెలల కూలింగ్ పీరియడ్‌ను మినహాయించాలని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా అందుకు న్యాయస్థానం ఒప్పుకోలేదు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**